

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 9-2-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 295 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: ద్వాదశి రా. 7.25 తదుపరి త్రయోదశి; నక్షత్రం: ఆర్ద్ర సా. 5.53 తదుపరి పునర్వసు; వర్జ్యం: తె. 5.57 మొదలు; దుర్ముహూర్తం: సా. 4.39 నుంచి 5.25 వరకు; అమృతఘడియలు: ఉ. 7.58 నుంచి 9.33 వరకు; రాహుకాలం: సా. 4.30 నుంచి 6.00 వరకు; సూర్యోదయం: 6.48, సూర్యాస్తమయం: 6.10 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

చీపురునే ఊడ్చేసింది

ఢిల్లీలో ఆప్‌ను మట్టి కరిపించిన బీజేపీ

- 26 ఏళ్ల తర్వాత మళ్లీ అధికార పీఠంపైకి
- 8 సీట్ల నుంచి ఏకంగా 48 స్థానాల్లో విజయం
- 22 సీట్లకే పరిమితమైన ఆమ్ ఆద్మీ పార్టీ
- కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సైతం ఓటమి
- 'సున్నా'తో హ్యాట్రిక్ సాధించిన కాంగ్రెస్ పార్టీ
- కమలాన్ని గెలిపించిన పీఆర్సీ, ఐటీ, జాట్లు, హామీలు
- కమల వికాసంలో కాంగ్రెస్ కీలక పాత్ర
- ఆ పార్టీ చీల్చిన ఓట్లతో 14 స్థానాల్లో విజయం
- సీఎంగా పర్వేశ్ వర్మ?.. రేసులో బిధూరీ, మనోజ్, స్మృతి





ఇది చరిత్రాత్మక విజయం. ఆప్ నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది. దశాబ్దం పాటు తమను అహంకారంతో పాలించిన ఆ పార్టీని ఢిల్లీ రాజకీయాల నుంచి ప్రజలు తరిమికొట్టారు. వారు పాలనను మాత్రమే కోరుకుంటున్నారు, నాటకాలను కాదు. ప్రజలు మాపై చూపించిన ప్రేమకు అనేక రెట్లు అభివృద్ధి రూపంలో తిరిగి అందిస్తాం. విధానసభ తొలి సమావేశాల్లో కాగ్ నివేదికను ప్రవేశపెడతాం.

\- ప్రధాని నరేంద్ర మోదీ



ప్రజాతీర్పును అంగీకరిస్తున్నాం. మా పార్టీ ఎల్లప్పుడూ ఢిల్లీ సంక్షేమం కోసమే పనిచేసింది. ఇకపై ప్రతిపక్షంగా కీలక పాత్ర పోషిస్తాం. ఢిల్లీ ప్రజలకు అందుబాటులో ఉంటాం. మేం అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. సేవచేసేందుకే వచ్చాం. ఢిల్లీ ప్రజలు బీజేపీపై పెట్టుకున్న నమ్మకం నెరవేరాలని కోరుకుంటున్నా.

\- అరవింద్ కేజ్రీవాల్

వాడిన కమలం వికసించింది! ఓడిన చీపురు మూలకెళ్లింది! హస్తం ఎప్పట్లా రిక్తహస్తమైంది! దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అపూర్వ విజయం సాధించింది! ఆమ్ ఆద్మీ పార్టీని మట్టి కరిపించి దాదాపు 26 ఏళ్ల తర్వాత అధికార పీఠాన్ని మరోసారి దక్కించుకుంది! ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లే ఢిల్లీలోనూ డబుల్ ఇంజన్ సర్కారును ఏర్పాటు చేయనుంది! మోదీ దెబ్బకు ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సైతం ఓటమి పాలుకావడం ఈ ఎన్నికల విశేషం! గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 8 సీట్లకే పరిమితమైన బీజేపీ ఈసారి ఏకంగా 48 సీట్లను సాధిస్తే.. 62 స్థానాలతో అధికార పార్టీగా కొనసాగుతున్న ఆప్.. 22 సీట్లకే పరిమితమైంది! అంటే.. ఆప్ అధికారంలో ఉన్న 40 సీట్లలో ఈసారి బీజేపీ పాగా వేసింది! గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బోణీ కొట్టని కాంగ్రెస్ వరుసగా మూడోసారీ జీరోగా మిగిలింది! 70 సీట్ల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల ఐదో తేదీన

మిగతా 13వ పేజీలో...

హరియాణాలో అధికార బీజేపీపై ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉంది! ఈసారి కాంగ్రెస్ గెలుస్తుందన్న అంచనాలూ బలంగానే వచ్చాయి! ఇక్కడ ఆప్ ఉనికి నామమాత్రమే! పొత్తుకు కాంగ్రెస్, ఆప్ ముందుకొచ్చాయి! చర్చలు జరిగాయి! సీట్ల పేచీతో పొత్తును కాంగ్రెస్ వద్దనుకుంది! ఫలితం.. ఓడిపోతుందనుకున్న బీజేపీ మళ్లీ గెలిచింది! అదీ.. ఆప్ ఓట్ల చీలిక కారణంగా!!

తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా ఢిల్లీలో హ్యాట్రిక్ ఖాయమని ఆప్ ధీమాగా ఉంది! ఇక్కడ కాంగ్రెస్ ఉనికి నామమాత్రమే! దాంతో, ఆప్‌తో పొత్తుకు హస్తం ముందుకొచ్చింది! కాంగ్రెస్‌తో పొత్తును ఆప్ వద్దనుకుంది! ఫలితం.. దేశ రాజధానిలో కమల వికాసం! అదీ.. కాంగ్రెస్ ఓట్ల చీలిక కారణంగా!!




మభ్యపెట్టే నేతలకు వాతలు!

- నాడు ఏపీ, నేడు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం
- ప్యాలెస్‌లు కట్టుకుని.. ఓడిపోయారు..
- మద్యంలో అవినీతికి పాల్పడితే బాగుపడరు
- ఢిల్లీ, పంజాబ్‌లలోనూ విధ్వంసమే
- ఏపీలో ఐదేళ్లలోనే అదే స్థాయి వైపరీత్యం
- ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను నేనెలా ఇస్తాను?:చంద్రబాబు

2







టీటీడీ జలాశయాల భద్రతపై దృష్టి

లీకేజీలు, పగుళ్లు, తుప్పుపట్టిన గేట్లు


డ్యామ్‌ల మరమ్మతులకు అధికారుల చర్యలు

కేంద్ర జలసంఘం సహకారం కోరిన టీటీడీ

తిరుమల, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చే టీటీడీ జలాశయాల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. గత పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా లీకేజీలు, పగుళ్లు, తుప్పుపట్టిన గేట్లతో డ్యాముల పరిస్థితి ఆందోళన రేపుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వచ్చిన అధికారులు డ్యాముల భద్రతపై ప్రత్యేక దృష్టిసారించారు. డ్యాముల నిర్వహణలో పూర్తి పరిజ్ఞానం ఉన్న అధికారులు టీటీడీలో లేకపోవడంతో వాటి మరమ్మతుల కోసం కేంద్ర జల సంఘాన్ని టీటీడీ సంప్రదించింది. భక్తులకు నీటి అవసరాలను తీర్చేందుకు తిరుమలలో మొత్తం ఐదు డ్యాములున్నాయి. 1960 వరకు చిన్నపాటి చెరువులు, గుంతలపై ఆధారపడే టీటీడీ తొలిసారిగా 1963లో గోగర్భం డ్యామును, 1983లో పాపవినాశనం డ్యామును నిర్మించింది. ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ.. నీటి కొరత ఏర్పడుతున్న క్రమంలో 2002లో ఆకాశగంగ, 2011లో జంట ప్రాజెక్టులుగా పిలిచే కుమారధార, పసుపుధార డ్యాములను నిర్మించారు. వీటి మొత్తం నిల్వ సామర్థ్యం 0.05407 టీఎంసీ (14,303 లక్షల గ్యాలన్లు)లు అయితే గోగర్భం డ్యాము నిర్మించి 62 ఏళ్లు, పాపవినాశనం నిర్మించి 42 ఏళ్లు, ఆకాశగంగ డ్యాం నిర్మించి దాదాపు 23 ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో చాలా వరకు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వాటిని సమర్థంగా నిర్వహించేందుకు అనుభవం కలిగిన నీటి పారుదల శాఖ సహకారం తీసుకోవాలని టీటీడీ నిర్ణయించింది. టీటీడీ కోరిన మేరకు కేంద్ర జలసంఘం డ్యాం భద్రత విభాగం డైరెక్టర్‌తో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తిరుమలలోని జలాశయాలను కొద్ది నెలల క్రితం గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశనం డ్యాముల్లో లీకేజీలతో పాటు పాడైన గేట్లను పరిశీలించారు. వాటి స్థానంలో నూతన గేట్లు, పటిష్ఠమైన ఆనకట్ట ఏర్పాటు చేయాలని ఈ బృందం టీటీడీకి ఇప్పటికే నివేదిక సమర్పించింది. ఇక.. కుమారధార, పసుపుధార డ్యాముల్లోనూ టెక్నాలజీకి సంబంధించి పలు యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది.


తిరుమలలో కార్యాలయం

డ్యాముల మరమ్మతుల కోసం టీటీడీనే నిధులు కేటాయించనుంది. ఈ క్రమంలో కేంద్ర జలసంఘం సూచనలతో రాష్ట్ర జలవనరుల శాఖ నుంచి మెకానికల్ విభాగానికి చెందిన ఓ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు ఏఈలు, సివిల్ విభాగానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మరో ముగ్గురు ఏఈలు చొప్పున మొత్తం 8 మంది అధికారులు తిరుమలకు రానున్నారు. వీరి కోసం ఇప్పటికే తిరుమలలోని సీఆర్వో భవనంలో రెండు కార్యాలయాలు కేటాయించారు. త్వరలో వీరు డ్యాములపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి మరమ్మతులు, నూతన యంత్రాల ఏర్పాటు పనులు ప్రారంభించనున్నారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు పూర్తయ్యేవరకు ఈ అధికారుల బృందం తిరుమలలోనే ఉంటుంది.



పాపవినాశనం డ్యామ్

లోకం తీరు



మభ్యపెట్టే నేతలకు జనం వాతలు!

నాడు ఏపీ, నేడు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం


అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అవినీతిపరులైన నాయకులు ఎల్లకాలం ప్రజలను మభ్యపెట్టలేరని... మొన్న ఏపీ, నేడు ఢిల్లీ ఓటర్లు ఈ విషయాన్ని రుజువు చేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏపీ, ఢిల్లీ మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయన్నారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడారు. 'సంక్షేమం పేరిట బటన్ నొక్కి ప్రజలను మోసం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే సామాజిక మాధ్యమాల ద్వారా దుమ్మెత్తి పోయడం, వ్యక్తిగత దూషణలు చేయడం, అరెస్టులు చేయడం, గర్వంతో నోటికొచ్చినట్లు మాట్లాడటం చేశారు. ఇలాంటి రాజకీయ కాలుష్యాన్ని ప్రజలు ఎక్కువ కాలం భరించలేక ఓటుతో బుద్ధి చెప్పారు. ఢిల్లీలోనూ అద్భుతమైన విద్యా వ్యవస్థను తీసుకొచ్చామని చెబుతూ ఉన్నత విద్యను నాశనం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఊసే మరిచిపోయారు. ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారు. వాయు కాలుష్యానికి చిరునామాగా చేశారు. అందుకే ఢిల్లీ మోడల్ పూర్తిగా విఫల నమూనా అని చెబుతా. పంజాబ్‌లోనూ ఢిల్లీలాంటి పరిస్థితే ఏర్పడింది. ఒకప్పుడు దేశానికి కావాల్సిన సైన్యాన్ని, ఆహారాన్ని సమకూర్చే పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ కేంద్రంగా మారిపోయింది. పంజాబ్ నుంచి రోజూ ఓ రైలు నిండా ప్రజలు క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కోసం ఢిల్లీకి వచ్చే పరిస్థితిని అక్కడి పాలకులు తీసుకొచ్చారు. ఢిల్లీ, పంజాబ్‌ల్లో విధ్వంసానికి సమయం పడితే, ఏపీలో ఐదేళ్లలోనే విధ్వంసాన్ని సృష్టించారు. ఏపీలో నాయకులు గర్వంతో నోటికి వచ్చింది మాట్లాడేవారు. అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏమైందో చూస్తున్నాం' అని పేర్కొన్నారు.

ప్యాలెస్‌ల్లోకి వెళ్లకుండానే...

'మద్యం ద్వారా అవినీతి చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చూసిన కుటుంబాలేవీ బాగుపడిన దాఖలాల్లేవు. అది పాపిష్టి సొమ్ము. టీడీపీ హయాంలో ప్రజల ఆరోగ్యం దెబ్బతినకూడదని ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్ ఇచ్చే వాళ్లం. కానీ వైసీపీ హయాంలో డబ్బుల కోసం రా లిక్కర్ అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. ఢిల్లీలోనూ లిక్కర్ స్కాం చేసిన వాళ్లు ఓటమి పాలయ్యారు. విశాఖ రుషికొండను పవిత్ర ప్రదేశంగా చూస్తారు. దేవతలు ధ్యానం చేసిన అలాంటి ప్రదేశంలో ప్యాలెస్ కట్టుకోవాలన్న ఆలోచన చేసిన నాయకులు, ఢిల్లీలో శీష్‌మహల్ అనే విలాసవంతమైన ప్యాలెస్ కట్టిన నాయకులు ఇప్పుడు ఓటమి పాలయ్యారు. రెండుచోట్లా ఇద్దరు నాయకులు ప్యాలెస్‌ల్లోకి పోకుండానే అధికారాన్ని కోల్పోయారు. రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి.. మేం సంక్షేమం ఇచ్చాం, మీరు ఇవ్వలేదని అంటున్నారు. ఓటేసిన పాపానికి కాటేసినవారు, ఇప్పుడు సంక్షేమం పేరుతో గగ్గోలు పెట్టడం దారుణం. అసమర్థులకు ఓటేస్తే విలువైన కాలాన్ని పోగొట్టుకోవడం తప్ప సాధించేది ఏమీ ఉండదు. సంపద సృష్టించలేని వారు, ఆదాయం పెంచలేని వ్యక్తులు బటన్ నొక్కుడు పేరుతో డబ్బులు పంచడానికి అనర్హులు. ఆదాయం పెంచాలి. ప్రజల జీవన ప్రమాణాలను, తలసరి ఆదాయాన్ని పెంచాలి. అప్పుడు సంక్షేమం ఇవ్వాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

జగన్ వ్యాఖ్యలకు కౌంటర్

జగన్ 2.0తో వస్తానన్న వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ.. గర్వంతో మాట్లాడే వ్యక్తులతో రాజకీయాలు చేయాలంటే బాధవేస్తుందన్నారు. సభలో సీఎంకు ఇచ్చే సమయం తనకు ఇస్తే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు స్పందించారు. 'ప్రజలు ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. నేనెలా ఇస్తాను? అలాంటి వితండ వాదనకు ఎవరూ సమాధానం చెప్పలేరు. మనం విలువలు పాటించకుండా విలువల గురించి చెప్పడం హాస్యాస్పదం' అని అన్నారు.



సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి

గుజరాత్ దీనికి స్పష్టమైన ఉదాహరణ: చంద్రబాబు

ఒకే పార్టీ, ఒకే నేత ఎక్కువ కాలం అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయని చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లో ఐదుసార్లు బీజేపీ గెలిచిందని, స్థిరమైన పాలన వల్ల అక్కడ 15రెట్లు జీఎస్‌డీపీ పెరిగిందని, ప్రస్తుత తలసరి ఆదాయం 4,500 డాలర్లని వివరించారు. ఏపీలో 2019లో తాను గెలిచి ఉంటే గుజరాత్‌తో సమానంగా రాష్ట్ర జీఎస్‌డీపీ ఉండేదన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ అని, కొంతమందికి ఇష్టమున్నా లేకున్నా వాస్తవం ఇదేనన్నారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి బాగుంటుందనే మోడల్‌ను మోదీ తయారు చేశారని, దాన్ని ఢిల్లీ ప్రజలు నవ్యు ఓటేశారన్నారు. దేశంలో గడిచిన 35ఏళ్ల పాటు జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలన్నారు. 'ఏ రాష్ట్రం.. ఏ సమయంలో, ఎవరి పాలనలో ఉంది. అప్పుడు జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలి. నీతి ఆయోగ్ ఈ బాధ్యతను తీసుకోవాలి' అని కోరారు. 'దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34ఏళ్లు అయింది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. వాటిని అందిపుచ్చుకుని మంచి పాలసీలు అమలు చేసిన రాష్ట్రాలు అభివృద్ధి బాట పట్టాయి. సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నచోట మరింత అభివృద్ధి జరిగింది' అని తెలిపారు. 1995 నుంచి 2024 వరకు ఏ రాష్ట్రంలో జీఎస్‌డీపీ ఎన్ని రెట్లు పెరిగిందో ఆయన వివరించారు.

డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి

'చరిత్రలో ఒకప్పుడు తీసుకున్న నిర్ణయాల ప్రభావంతో ఇప్పుడు ఎలాంటి ఫలితాలు వచ్చాయి, ఈ రోజు తీసుకున్న నిర్ణయాల ప్రభావం భవిష్యత్తు ఎలా ఉంటుంది అన్న ఆలోచన చేసినవాడే సరైన నాయకుడు. ఏపీలో 2047కి 42వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15% వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5% ఉండేది. వైసీపీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. దీనివల్ల రాష్ట్రం వెనుకబడిపోయింది. మోదీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఏపీని నం.1 చేయాలన్నది నా ఆలోచన. రాష్ట్రంలో, దేశంలో ఒకే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతంగా ఉంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

1995 నుంచి 2024 వరకు రాష్ట్రాల జీఎస్‌డీపీ

(బిలియన్ యూఎస్ డాలర్లలో, తలసరి ఆదాయం డాలర్లలో)

రాష్ట్రం	1995	2024	ఎన్నిరెట్లు పెరుగుదల	ప్రస్తుత తలసరి
మహారాష్ట్ర	55	490	9	3,500
గుజరాత్	24	370	15	4,500
పశ్చిమ బెంగాల్	51	241	4.7	1,925
తమిళనాడు	45	355	8	3,950
ఉమ్మడి ఏపీ	22	390(ఏపీ190, తెలంగాణ 200)	12	3,000
కర్నాటక	43	290	7	4,150
ఉత్తర్‌ప్రదేశ్	38	356	9	1,160
రాజస్థాన్	33	175	5	2,100
బిహార్	7.55	120	16	750
కేరళ	12.5	160	12	3,500
భారతదేశం	330	3,570	11	2,300

ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	37.0	21.0
నంద్యాల	37.0	20.0
కర్నూలు	36.8	20.0
అనంతపురం	35.0	19.0
శ్రీకాకుళం	34.5	19.0
కడప	34.3	17.8
బాపట్ల	33.2	21.2
ఒంగోలు	33.1	22.4

పెరిగిన ఎండ

సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు

దేశంలోనే అత్యధికంగా నందిగామలో 37.6 డిగ్రీలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వేడి వాతావరణం నెలకొంది. శనివారం పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. నందిగామలో వరుసగా ఐదో రోజు దేశంలోనే అత్యధికంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజులు పొడి వాతావరణం కొనసాగుతుందని, పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది.



విద్యుత్ సమస్య పరిష్కారానికి అడుగులు

స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వ్యయ అంచనా పూర్తి.. త్వరలో పనులు

శ్రీసత్యసాయి జిల్లాలో ఫలితమిస్తున్న 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా'

కొత్తచెరువు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు బీసీ కాలనీలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' కార్యక్రమం ఫలితాలు ప్రజలకు ఒక్కొక్కటిగా అందుతున్నాయి. జనవరి 28న నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలు అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా.. వాటిల్లో డ్రైనేజీ సమస్య ఇప్పటికే పరిష్కారమైంది. తాజాగా విద్యుత్ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. బీసీ కాలనీ, ఎన్టీఆర్ నగర్, వేణుగోపాల్ నగర్‌లోని ఎల్-1 ,2 ,3 ,4 ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వ్యయ అంచనాలు రూపొందించారు. కాలనీల్లో రెండ్రోజులు పర్యటించి ఎన్ని స్తంభాలు అవసరమో, ఎంత ఖర్చు అవుతుందో గుర్తించారు. నివేదికను ఎమ్మెల్యేకు అందజేస్తామని, డీడీలు చెల్లించగానే పని పూర్తి చేస్తామని ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్ నాయక్ తెలిపారు.



విద్యుత్ లైన్లను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఏఈ, సిబ్బంది

ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలకు సిద్ధంకండి

విరసం సభలో వక్తల పిలుపు

కర్నూలులో ఘనంగా ఆరంభమైన విరసం పాఠశాల

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): హిందూత్వ ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలకు సాహిత్యకారులు, బుద్ధి జీవులు సిద్ధంగా ఉండాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు జరిగే విరసం (విప్లవ రచయితల సంఘం) 24వ సాహిత్య పాఠశాల వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇటీవల దివంగతులైన ప్రొఫెసర్ సాయిబాబా స్మృతిపథంలో సాహిత్య పాఠశాల ప్రాంగణానికి కామ్రేడ్ సాయిబాబా ప్రాంగణంగా నామకరణం చేశారు. 'సంక్షోభకాలంలో సాహిత్యకారుల పాత్ర' అనే ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో భాగంగా తొలుత విరసం నాయకులు పతాక ఆవిష్కరణ చేశారు. విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తూ విప్లవ మేధావి జీఎన్ సాయిబాబా తన జీవితంలో రగిలించిన ఉత్తేజమూ, సమాజంపై సంధించిన చురుకైన ప్రశ్నలు ఒక కొత్త సందర్భాన్ని మన ముందుకు తీసుకువచ్చాయని చెప్పారు. ప్రొఫెసర్ సాయిబాబా సహచరి వసంత కుమారి మాట్లాడుతూ సాయిబాబా గొప్ప అధ్యయనశీలి అని, ఆయన ప్రతిపనినీ ప్రణాళికతో చేసేవారని చెప్పారు. రెండో సెషన్‌లో శివరాత్రి సుధాకర్ అధ్యక్షత వహించగా, 'మేథో సృజన రంగాలపై ఫాసిస్టుల దాడి-కార్పొరేట్ ప్రయోజనాలు' అనే అంశంపై అల్లం రాజయ్య ప్రసంగించారు. ఫాసిస్ట్ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన 'సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రచయితల దృక్పథాలు, వైఖరులు' అనే అంశంపై జరిగిన సభను ఉజ్వల్, సీఎస్ఆర్ ప్రసాద్ నిర్వహించగా, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్, కవులు సైి.బాబా, మెర్సీ తదితరులు మాట్లాడుతూ సంఘ్ పరివార్ ఏడు రకాల ఎత్తుగడల్ని అవలంబిస్తోందని, ప్రాచీన దేశ చరిత్ర ఘనమైనదని చెప్పడం, హిందువులుగా గుర్తించిన వారిని ఒక గొడుగు కిందకి చేర్చడం చేస్తోందన్నారు. ఈ సభలో వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్, విరసం కార్యదర్శి రివేరా, విరసం నేతలు పాణి, అరుణ్, వరలక్ష్మి, శశికళ, నాగేశ్వరాచారి, అరుణోదయ అధ్యక్షురాలు విమల, అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.



అరసవిల్లి కృష్ణ

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

పార్టీ మారాలంటూ ఎస్సై జులుం... లక్ష వసూలు

మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయండి

టీడీపీ గ్రీవెన్స్‌లో బాధితుల విజ్ఞప్తి

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ విధానాలతో, వైసీపీ కబ్జాదారుల దందాలతో భూ సమస్యలు ఎదుర్కొంటున్న అనేక మంది బాధితులు న్యాయం కోసం టీడీపీ నేతలకు మొరపెట్టుకున్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 'వంగా శ్రీహరి గతంలో వెల్దుర్తి ఎస్సైగా ఉన్నప్పుడు పార్టీ మారాలంటూ మమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టాడు. రూ.లక్ష తీసుకున్నాడు. అతనిపై విచారణ జరిపించాలి. మా సొమ్ము మాకు ఇప్పించాలి' అని పల్నాడు జిల్లా గుండ్లపాడుకు చెందిన తోట అంజనేయులు కోరారు. తమ ప్రాంతంలో మహిళా జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని చిత్తూరు జిల్లా రాయలపేటకు చెందిన కే చంద్రయ్య విజ్ఞప్తి చేశారు.



టీడీపీ ప్రధాన కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ

పాడేరు, అరకులోయ ప్రాంతాల్లో పర్యటన

పాడేరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆకాంక్ష జిల్లా (అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్)లో ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా మెరుగుపడాలని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ అన్నారు. శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించారు. పాడేరులోని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఆకాంక్ష మండలాల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య సేవలు, పోషకాహారం, వ్యవసాయం, నీటిపారుదల సదుపాయాలు, ఆర్థిక ఆసరా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. జిల్లాలో మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్ధిదారులతో వర్చువల్‌గా మాట్లాడారు. రానున్న ఐదేళ్లలో గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణానికి కృషిచేస్తామని కలెక్టర్ దినేశ్‌కుమార్ చెప్పారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ బృందం సభ్యులు పార్థసారథిరెడ్డి, ఏఎం కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్‌గౌడ్. రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్లు శౌర్యమన్ పటేల్, కల్పశ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు. తర్వాత సుమన్ బేరీ సతీసమేతంగా అరకులోయ సమీపాన గల గిరి గ్రామదర్శినిని సందర్శించారు. గిరిజనుల సంప్రదాయాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు గిరిజన సంప్రదాయ వస్త్రాలను ధరించారు.



గిరి గ్రామదర్శినిలో గిరిజన సంప్రదాయ వస్త్రాలతో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ దంపతులు

సాగు.. భళా

వ్యవసాయ, అనుబంధ రంగాల్లో పుంజుకున్న వృద్ధి రేటు

2023-24లో 3.49%.. 2024-25లో 15.86%

గతేడాది కన్నా గణనీయంగా పెరిగిన సాగు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)



రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వృద్ధి రేటు పరుగులు పెడుతోంది. గతేడాది కన్నా వ్యవసాయం గణనీయంగా పెరిగింది. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వంలో సాధించిన వృద్ధి రేటు గత వైసీపీ పాలనలో రివర్స్ అయ్యింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ గాడిన పడుతోంది. గత ప్రభుత్వం రైతులకు అరకొరగా పెట్టుబడి సాయం చేయడం మినహా అవసరమైన ప్రోత్సాహకం అందించలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించకుండా, రైతులకు ఇతర రాయితీలు అందించకుండా చేతులెత్తేసింది. సూక్ష్మసేద్య పరికరాలు, యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మపోషకాలు, ఎరువులు, పురుగు మందుల వంటివి అందించలేకపోయింది. పైగా అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోయారు. దీంతో గత ఐదేళ్లలో సాగు రంగంలో వృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయితీ పథకాలతో పాటు సాంకేతికతను అందుబాటులోకి తెస్తోంది. వర్షాలు ఆశాజనకంగా కురవడంతో పంటలు బాగానే పండుతున్నాయి. తుఫాన్లు, అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు విపత్తు సాయం అందించింది. ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగానే సాగింది. రబీలో సాధారణ సాగు విస్తీర్ణం కొద్దిగా తగ్గే అవకాశం ఉన్నా.. పంట ఉత్పత్తి తగ్గే పరిస్థితులు లేవంటున్నారు. సీఎం చంద్రబాబు సూచనలతో మంత్రి అచ్చెన్నాయుడు తరచూ సమీక్షలు నిర్వహించి, అధికారుల వెంట పడుతుండటంతో సాగు రంగంలో కొంత మెరుగుదల కనిపిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం వ్యవసాయం, ఉద్యానం, పశుసంవర్థకం, మత్స్య, ఆక్వా, అటవీ రంగాల్లో ప్రస్తుత ధరల ప్రకారం స్థూల విలువ జోడింపు(జీవీఏ) 2023-24లో రూ.4,48,382 కోట్లు ఉండగా, 2024-25లో ఇప్పటికే రూ.5,19,485 కోట్లు నమోదైంది. వృద్ధి రేటు 2023-24లో 3.49% ఉండగా, 2024-25లో 15.86% నమోదైంది. గత పదేళ్లలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వృద్ధి నమోదైనా.. గత ఐదేళ్లలో తగ్గింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటోంది. 2014-15లో 14.92% ఉండగా, 2015-16లో 16.85%, 2016-17లో 21.77% 2017-18లో 22.80%, 2018-19లో 6.72%, 2019-20లో 12.36%, 2020-21లో 10.33%, 2021-22లో 13.92%, 2022-23లో 11.01, 2023-24లో 3.49%, 2024-25లో 15.86% వృద్ధిరేటు నమోదైంది. ఈ ఏడాది వృద్ధి రేటు మరింత పుంజుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 30 శాతం వృద్ధిరేటు సాధించాలని సంబంధిత అధికారులకు సీఎం నిర్దేశించారు.

సాగు రంగంలో వృద్ధి రేటు (%)

శాఖ	2023-24	2024-25
వ్యవసాయం	-5.27	22.86
ఉద్యానం	5.78	21.29
పశుసంవర్థకం	5.62	10.01
మత్స్య, ఆక్వా	2.02	16.00
ఫారెస్ట్	4.29	2.49

కృష్ణాలో గోదావరి జలాలను కలపొద్దు

బనకచర్లలో నేరుగా గోదావరి జలాలు ఎత్తిపోయండి

అంతర్ రాష్ట్ర జల వివాదాలకు తావివ్వొద్దు

మూడు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టండి

సీఎం చంద్రబాబుకు విశ్రాంత ఇంజనీర్ల సంఘం లేఖ

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): 'అంతర్ రాష్ట్ర జలవివాదానికి తావివ్వకండి. కృష్ణానదిలో గోదావరి జలాలను కలపకండి' అంటూ నవ్యాంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఓ లేఖను సీఎం చంద్రబాబుకు సంఘం అధ్యక్షుడు ఎం విశ్వేశ్వర రావు రాశారు. 'బనకచర్లలో నేరుగా గోదావరి జలాలను ఎత్తిపోయాలి. దీంతో గోదావరి-బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ప్రాజెక్టు కృష్ణా నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యుడీటీ) పరిధిలోకి వెళ్లదు. కృష్ణా నదిలో గోదావరి జలాలను కలిపితే.. ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 80 టీఎంసీలను మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచుకోవాల్సి ఉంటుంది' అని ఇంజనీర్ల సంఘం లేఖలో గుర్తు చేసింది. సంఘం ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి...

వివాదాలకు తావివ్వకుండా మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలంటూ ఆ సంఘం కొన్ని ప్రతిపాదనలు సీఎంకు పంపించింది. 'పోలవరం నుంచి కృష్ణా నదీ జలాలను తాకకుండా తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి ప్రస్తుతం ఉన్న కాల్వలను 24,000 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి విస్తరించాలి. ఈ కాలువను సాగర్ కుడి ప్రధాన కాలువ 80వ కిలోమీటరు వరకూ తీసుకువెళ్లాలి. అక్కడ గోదావరి జలాలు కలవకుండా ఆఫ్‌టేక్ రెగ్యులేటర్‌ను నిర్మించి సోమశిల రిజర్వాయరుకు తరలించాలి. అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయరుకు ఎత్తిపోయాలి. బొల్లాపల్లి వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయరును నిర్మించి అక్కడ నుంచి వరద కాలువకు అనుసంధానం చేస్తూ కిందకు పంపించాలి. బొల్లాపల్లి నుంచి నల్లమల సాగర్‌కు, అక్కడ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు తరలించాలి. నల్లమల రిజర్వాయరు నుంచి క్రాసింగ్ ఫీడర్ ద్వారా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు టన్నెల్ ద్వారా గోదావరి జలాలు తరలించాలి' అని ప్రతిపాదించారు.

పెనుగొండ వాసవీ ధామ్ పీఠాధిపతిగా

బాలస్వామికి పట్టాభిషేకం



బాలస్వామికి పట్టాభిషేకం చేస్తున్న దృశ్యం

పెనుగొండ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్టు ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని వాసవి శాంతి ధామ్‌లో వాసవి కన్యకా పరమేశ్వరి 90 అడుగుల పంచ లోహ విగ్రహ ఆరో వార్షికోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా పెనుగొండ క్షేత్ర పీఠాధిపతిగా తెనాలికి చెందిన ప్రజ్ఞానంద సరస్వతి స్వామి (బాల స్వామిని) నియమించి పట్టాభిషేకం జరిపించారు. 16 ఏళ్ల పాటు క్షేత్ర పీఠాధిపతిగా ఉన్న కృష్ణానంద పురి స్వామీజీ గత ఏడాది శివైక్యం చెందడంతో నూతన పీఠాధిపతిని నియమించారు. బాల స్వామీజీ పర్యవేక్షణలో ఈ ఏడాదిలోనే వేద పాఠశాల ప్రారంభిస్తామని ట్రస్ట్ తెలిపింది.

శోభాయమానం.. నారసింహుడి రథోత్సవం



అంతర్వేదిలో శ్రీలక్ష్మీనరసింహస్వామివారి రథోత్సవం, రథంలో కొలువుదీరిన ఉత్సవమూర్తులు

అంతర్వేది, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అంతర్వేది పురవీధుల్లో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం నిర్వహించారు. తొలుత ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్, చైర్మన్ మొగల్తూరు రాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహదూర్ తొలిపూజ చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయం నుంచి స్వామి-అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చి ఊరేగింపుగా స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక (గుర్రాలక్కమ్మ) గుడికి తీసుకువచ్చారు. గోవింద, నరసింహ నామస్మరణలతో రథాన్ని భక్తులు లాగారు. భీష్మఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి అధికసంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.

25 నుంచి 'వందేభారత్'కు ఏలూరులో హాల్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 25వ తేదీ నుంచి ఏలూరులో హాల్ట్ కల్పించినట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వందేభారత్(20707) ఉదయం 9.49 గంటలకు ఏలూరు చేరుకుంటుంది. ఈ నెల 26 నుంచి విశాఖపట్నం-సికింద్రాబాద్ వందేభారత్(20708) రైలు సాయంత్రం 5.44 గంటలకు ఏలూరులో ఆగుతుంది.

గూగుల్‌ను కాదు..

గురువులను అనుసరించండి

- మదనపల్లెలో అదనపు కోర్టు భవనాల ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్
- గతేడాది హైకోర్టులో 2,300 పైగా కేసుల పరిష్కారం
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్



అన్నమయ్య జిల్లా మదనపల్లెలో నూతన కోర్టు భవనాలను ప్రారంభిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్



నూతన కోర్టు భవనాల ప్రారంభోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

మదనపల్లె, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): గతంలో సౌకర్యాలు లేని సమయంలో న్యాయవాదులు గురువులను ఆదర్శంగా తీసుకుని కోర్టులో వాదనలు వినిపించేవారని, న్యాయాధికారులు ఇరుపక్షాల వాదనలు విని తీర్పు ఇచ్చేవారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకటనారాయణ భట్ తెలిపారు. ప్రస్తుతం ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా కొందరు న్యాయవాదులు గూగుల్‌ను అనుసరిస్తున్నారే కానీ కోర్టులో ఉన్న గురువులను గుర్తించడం లేదన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె కోర్టు సముదాయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను జస్టిస్ సరస వెంకటనారాయణ భట్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కోర్టు సముదాయానికి చేరుకున్న న్యాయమూర్తులు జస్టిస్ ఎస్‌వీఎన్ భట్, జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ టీసీడీ శేఖర్‌కు ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు గౌరవవందనం సమర్పించారు. ఆ తర్వాత స్థానిక కోర్టులో వెలసిన గంగమ్మ ఆలయంలో న్యాయమూర్తులు ప్రత్యేక పూజలు చేశారు. నూతన భవన సముదాయాలను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో జస్టిస్ ఎస్‌వీఎన్ భట్ మాట్లాడుతూ.. స్వస్థలమైన మదనపల్లెలో విద్యాబోధనలు అందించిన జీఆర్‌టీ హైస్కూల్, బీటీ కళాశాలను కీర్తించారు. బెంగళూరులో ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన తర్వాత తన తండ్రి.. న్యాయవాది సరస రామకృష్ణప్ప, సోదరుడు న్యాయవాది సరస సుబ్రహ్మణ్యం సూచనలతో మూడేళ్లు ఇక్కడి కోర్టులో పనిచేశానని గుర్తు చేసుకున్నారు. కేసులు తీసుకోకుండా కేవలం న్యాయవాదుల వాదనలు, క్రాస్ ఎగ్జామిన్లు, న్యాయమూర్తుల తీర్పులను వింటూ నోట్సు రాసుకున్నట్టు జస్టిస్ భట్ వివరించారు. జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ హైకోర్టులో 2024లో 2,300 పైగా కేసులు పరిష్కారం అయ్యాయని, అదే విధంగా కింది కోర్టులు కూడా కృషి చేయాలని సూచించారు.

న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి: జస్టిస్ భట్

పలమనేరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ తద్వారా న్యాయవ్యవస్థపై అందరిలో నమ్మకాన్ని పెంచాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకటనారాయణ భట్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో రూ.15.18 కోట్లతో నిర్మించిన నాలుగు కోర్టు భవనాల సముదాయాన్ని, నలుగురు జడ్జీల నివాస భవనాల సముదాయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. సమస్యలతో వచ్చే ప్రజలకు న్యాయం అందించి న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ భట్ పేర్కొన్నారు.

హైకోర్టు పోర్టుపోలియో జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ టీసీడీ శేఖర్, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకనాథరెడ్డి, చిత్తూరు జిల్లా జడ్జి భీమరావు ప్రసంగించారు. అనంతరం బార్ అసోసియేషన్ తరపున న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మదనపల్లె సెకండ్ ఏడీజీ అబ్రహాం, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, ఏఎస్పీ వెంకటాద్రి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఏసీ బోగీల్లో విలువైన వస్తువుల చోరీలు

- అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం

నరసాపురం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఏసీ బోగీలో బెడ్ రోలర్‌గా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తూ ప్రయాణికులు నిద్రలో ఉన్న సమయంలో విలువైన వస్తువులను దొంగిలిస్తున్న వ్యక్తిని గుంటూరు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన నాగూర్ వలి తన భార్య షహనాజ్ బేగం, ఇద్దరు పిల్లలతో కలిసి శుక్రవారం రాత్రి లింగంపల్లి నుంచి నరసాపురం ఎక్స్‌ప్రెస్‌లో సెకండ్ క్లాస్ బోగీలో ప్రయాణిస్తున్నారు. బేగం కింది బెర్త్‌లో ఫోన్ ఛార్జింగ్ పెట్టి నిద్రపోయారు. ఈ క్రమంలో వివేక్ ఆమె ఫోన్ దొంగిలించాడు. బేగం మేల్కొని కేకలు వేయడంతో నిందితుడు పరుగుతీశాడు. బాధితురాలు, ఆమె భర్త అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. నాగూర్ వలి మిగిలిన సిబ్బందిని నిలదీయడంతో వారు దొంగను పట్టుకున్నారు. బాధితులు గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేసిన పోలీసులకు 15కు పైగా సెల్‌ఫోన్లు లభించాయి.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
టెండర్ ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు

ఇ-టెండరు ప్రకటన నం.B-E29-TRD-TNDR-19-24-25 తేది.07.02.2025

దిగువ సంతకందారు దిగువ పనులకు IREPS లో టెండర్లు కోరడమైనది.

టెండరు నం.: B/E29-TRD-TNDR-19-2024-25 పని పేరు: విజయవాడ డివిజన్-BZA డివిజన్ యొక్క GDR-BZA & BZA-DVD సెక్షన్లపై ట్రాక్ పునరుద్ధరణ పనులకు సంబంధించి ట్రాక్షన్ మాస్ట్/స్ట్రక్చర్ల కొరకు మఫ్ పెంచుట. సుమారు విలువ: రూ.62,15,300.00/-, బిడ్ సెక్యూరిటీ (EMD): రూ.1,24,300/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది: 03.03.2025న 15.00 గం.లకు.

క్ర.సం 1-టెండరు ఫారం ధర (రూ.): లేదు

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ /TRD/విజయవాడ

A0173

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

అవసరం మేరకే సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి

- నియంత్రణ లేకుంటే ఇబ్బందులు: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కొత్తవలస, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకే వినియోగించుకోవాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళపాలెంలో గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానం అనేది మానవ మేధస్సుతో వచ్చినదేనని, దాన్ని తయారు చేసుకున్న మనం అవసరం మేరకే వినియోగించుకుంటే ఇబ్బంది ఉండదన్నారు. అంతకంటే ఎక్కువగా వినియోగిస్తే మానవాళికే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. క్రీస్తుపూర్వమే మన దేశంలో నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, అప్పట్లోనే ఎంతో మంది తమ మేధా సంపత్తితో అభివృద్ధిలో పాలుపంచుకున్నారని తెలిపారు. ప్రపంచంలోనే మొట్టమొదటి ఆర్థిక శాస్త్రవేత్తగా కౌటిల్యుడు ఖ్యాతి పొందారన్నారు. ఎలాంటి సాంకేతిక పరికరాలు లేని సమయంలోనే మన దేశ మేధావులు ఎన్నో ఆవిష్కరణలు చేశారన్నారు. ప్రపంచంలోనే భారతదేశం ఇప్పటికే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచం ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు, పక్కన ఎమ్మెల్యే లలితకుమారి

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ వైశ్య / విడో / Govt. 2nd మ్యారేజ్ / కుల, అస్తి పట్టింపు లేదు / వయస్సు : 45, కలర్: తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676896226 AJH-003024

★ 60y / రెండవ పెళ్ళి / విడో / Govt. ఫ్యామిలీ పెన్షనర్ / సొంత ఇల్లు రెంట్స్ / పిల్లలు లేరు / ఎలాంటి బాధరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003027

★ 61y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt. ఫ్యామిలీ పెన్షనర్ / సొంత ఇల్లు రెంట్స్ / సొంత ల్యాండ్స్ / సొంత ప్రాపర్టీ / ఎలాంటి బాధరబందీలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003028

★ విశ్వబ్రాహ్మణ / 26y / 5'3" / MSc / ఫెయిర్ / వధువుకి ప్రైవేట్ / గవర్నమెంట్ / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరుడు కావలెను. నో మీడియేటర్స్. ఫోన్ : 9848677948 / 9652787068, ఖమ్మం AJH-003028

★ ఆర్యవైశ్య /21y & 23y & 26y & 28y & 30y & 31y & 33y & 34y & 36y & 37y & 38y & 39y & 41y & 42y & 44y & 45y & 48y & 50y & 51y & 53y & 55y & 57y & 58y & 59y / జి.సుధాకర్‌గుప్తా "మా సేవ" (Since 1998) PH/WA:9291503949 AJH-003028

★ కమ్మ (చౌదరి) / 1st మ్యారేజ్ / 27 సం. డిగ్రీ / ఫాదర్-బిజినెస్, సొంత ఇల్లు స్థిరాస్తి ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-002909

★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / 33y / 5'5" / లేట్ మ్యారేజ్ / ఫెయిర్ / Govt. స్కూల్ టీచర్ / 5 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ / ఓన్ విల్లా ఉన్న వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. (అర్జెంట్) వాట్సాప్: 7036754709 AJH-002789

★ పద్మశాలి / 26 సం. 5.4 సొంత ఇల్లు డిగ్రీ - ఫాదర్ కుల వృత్తి - సిస్టర్ మ్యారీడ్ ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-002909

★ విశ్వబ్రాహ్మిన్స్ (ఆచార్యులు) - ఇంటర్ - 5'3" - సొంత ఇల్లు పొలం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-002909

★ మున్నూరుకాపు / 26 సం. డిగ్రీ / 5'3" / సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / బ్రదర్ మ్యారీడ్. అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్ : 9100579008 AJH-002909

★ కుల పట్టింపు లేదు /50y / Widow / ఆంధ్ర / Govt Job / సొంత అపార్ట్‌మెంట్స్ / ల్యాండ్స్ / ఒంగోలు, గుంటూరు, విజయవాడ ప్రాధాన్యత. ఫోన్: 9989350417 AJH-003025

★ కుల పట్టింపు లేదు /Widow/45y / West Godavari / Govt Employee / Good Salary / Own House / Rents / Agriculture Lands పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003025

★ కుల, ఆస్తి ప్రసక్తి లేదు / Widow/ 58y / ఆంధ్ర / Central Govt. Retired Employee / Pensioner / 1 Girl Settled / Own House / Lands / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003025

★ కుల పట్టింపులేదు / 45y / Widow / ఆంధ్ర / గైనకాలజిస్ట్ / ఫ్యామిలీ పెన్షనర్ / పిల్లలు లేరు / ఆస్తి ప్రసక్తి లేదు / అందమైన వధువుకు వరుడు కావలెను. HYD OK ఫోన్: 7075948409 AJH-003025

★ బ్రాహ్మణ / 26y / 1st మ్యారేజ్ / Qua: 10th, Music Teacher / పౌరోహిత్యం also OK / 2nd మ్యారేజ్ also OK / బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003026

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి / 42y / 5'6" / డైవర్సీ / MD. రేడియాలజిస్ట్ / వెల్‌సెటిల్ ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002789

★ కుల అస్తి పట్టింపు లేదు / చౌదరి / లేట్ మ్యారేజ్ /43y / 5'6" / కార్డియాలజిస్ట్ / వెల్ సెటిల్ ఫ్యామిలీ ఫెయిర్ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7036453550 AJH-002789

★ SC మాదిగ / M.tech/ Govt. Asst. Exq. ఇంజనీర్ / పంచాయతి రాజ్ Dept / Good Salary / 5'3" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15444

★ ముదిరాజ్ / B.tech/ C.Govt. Jr. ఇంజనీర్ / రైల్వే / మంచి జీతము / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15444

★ 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు / 37y / B.Sc, B.Ed., / Govt. టీచర్ / పిల్లలు లేని మంచి ప్రాపర్టీ గల తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8341454870 AJH-002910

★ SC మాల / ఏకైక కుమారుడు / B.Tech / C.Govt / Asst. మేనేజర్ / SBI / మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9505667050 AJH-15444

★ పద్మశాలి /B.Tech / CA / చార్టెడ్ అకౌంటెంట్ / మంచి జీతము / 5'5" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 8790689274 AJH-15444

★ గౌడ /B.Tech / Govt. జాబ్ / RBI / మంచి జీతము / 5'5" ఎత్తు / 28 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 8790689274 AJH-15444

★ 2వ పెళ్ళి / కమ్మ / కుల ప్రసక్తి లేదు / B.Tech, NIT / Govt. AE / T.S. జెన్కో /మంచి జీతము / 5'3" ఎత్తు / 32 సం.ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15444

★ క్రిస్టియన్ మాల / M.Sc Agri / Govt. గెజిటెడ్ ఆఫీసర్ / అగ్రికల్చర్ Dept. /మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9908222406 AJH-15436

★ గౌడ / M.Com / Govt. Asst. స్టాటిస్టికల్ ఆఫీసర్ / MRO ఆఫీస్ / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9618008271 AJH-15436

★ విశ్వబ్రాహ్మణ/ M.Sc / C.Govt. టీచర్ / కేంద్రీయ విద్యాలయ / మంచి జీతము / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15436

★ బెస్త, గంగపుత్ర/ ఏకైక కుమార్తె / B.Tech / C.Govt. బ్యాంక్ P.O/ కెనరా బ్యాంక్ / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618007652 AJH-15436

★ రెడ్డి /విడో/ 50y / Fair / Nellore / Govt. Job / Own House (Rents) / వెల్ సెటిల్ ఏ బాధర బందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. పిల్లలు ఉన్నా OK. ఫోన్: 7997175138 AJH-15448

★ కుల, ఆస్తి పట్టింపు లేదు / విడో / 47y / టూరిజం డిపార్ట్‌మెంట్ / మంచి జీతం / సొంత ఇల్లు / ల్యాండ్ ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9701174357 AJH-15448

★ రెడ్డి 2nd మ్యారేజ్ (కుల/ఆస్తి) పట్టింపు లేదు / 33y /B.Com / Own Business & Lands, వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1st, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9100147176 AJH-15447

★ కాపు / 49y / 2వ పెళ్ళి, Govt. ఎంప్లాయి, మంచి జీతం / రెంట్స్ ఆదాయం గల వధువుకి Govt. రిటైర్డ్, సెటిల్డ్ వరుడు కావలెను. Any FC / BC Only. ఫోన్: 9848023736 AJH-15447

★ బ్రాహ్మణ / 30y / 5'3"/ MBA / ప్రైవేట్ జాబ్ / అందమైన వధువుకి తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్: 9701743336 AJH-15447

★ రెడ్డి 2nd విడో / కుల, ఆస్తి ప్రసక్తి లేదు / డిగ్రీ, 32y / సొంత బిజినెస్, అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st, 2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్:9032596676 AJH-15447

★ రెడ్డి / విడో / 35y / 5'3"/ డిగ్రీ సొంత ఇల్లు / ఎకరాల పొలం కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. (కుల ఆస్తి పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సప్‌లో పంపించండి. ఫోన్: 9885463158 AJH-15447

★ రెడ్డి / విడో /కుల, ఆస్తి ప్రసక్తి లేదు / AGE:35 / QLY: B.Com / Pvt. Job గల అందమయిన వధువుకి వరుడు కావలెను. All Caste Marriages Available. ఫోన్: 8121347478 AJH-15447

★ యాదవ / కురమ / 30 / 5.7/ B.Tech, Govt. Job, Hyd / 28/ MBBS / PG / 5.4 / 29 / B.Tech / 5.7 / S.W / 26 / 5.3/ BDS / Hyd. సంప్ర:9849306274 AJG-210352

★ కుల పట్టింపు లేదు / విడో / 58 Y / Govt. Doctor / ఓన్ హాస్పిటల్ / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 83099 14671 AJB-837

వధువు కావలెను



★ CNB / కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ బిల్డింగ్స్, బిజినెస్ / 38y / 5'11"/ Fair / ఏ బాదరబందీలేని వధువు కావలెను. ఇంట్రస్ట్ ఉన్న వారు కాల్ చేయండి. (నో బ్రోకర్స్) సంప్ర: 6281399794 AJH-002790

★ బ్రాహ్మణ / వైదీకి / Divorcee / Senior Citizen / Fair / 5ft 7 Inch / Educated వరునికి బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 9398156204 AJH-003028

★ గౌడ / 42y / 5'8" / లేట్ మ్యారేజ్ / B.A., LLB / బ్యాంక్ ఉద్యోగి / మంచి జీతం / వరునికి గౌడ, శెట్టి బలిజ, ఇడిగ CNB, వరునికి తగిన వధువు కావలెను. సంప్ర.:8500485554 AJH-003024

★ కుల పట్టింపు లేదు / 58y / సొంత వ్యాపారం చేయుచున్న వరుడుకి, ఒకటవ రెండవ ఏ బాదర బందీలేని 45-55 సంవత్సరాల వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ ఫోన్: 9542934693 AJH-003024

★ కుల/ ఆస్తి పరువు పట్టింపు లేదు, Govt. Job. Age: 40 yrs / మంచి జీతం / ఏ బాదర బందీలేని వరునికి వధువు కావలెను. ప్రభుత్వ ఉద్యోగానికి ప్రాధాన్యం. తిరుపతి / నెల్లూరు / చిత్తూరు / అన్నమయ్య జిల్లాల ప్రాధాన్యత. ఫోన్: 8500891131 డైరెక్ట్ నో బ్రోకర్స్ AJH-003024

★ రెడ్డి / 30y / 5'7"/ B.Tec Civil / కాంట్రాక్ట్ బిజినెస్ / 20 ఎకరాల పొలం / ఏకైక అందమైన వరునకు / బిటెక్ / బిజినెస్ ఉద్యోగం చేసే వధువు కావలెను. హైదరాబాద్ వారికి ప్రాధాన్యత. అర్జెంట్. నో బ్రోకర్స్. ఫోన్: 9493678897 AJH-002789

★ కాపు / 52y / 5'10"/ Fair / ఎప్పుడు నవ్వుతూ నవ్విస్తూ మంచి కుటుంబంలోని వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర: 8985800554 AJH-002790

★ 37 సం. గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు. నో దౌరి. ఫోన్: 9652012478, 6301943220 AJH-608

★ యాదవ / M.Tech / Govt. Asst. ఇంజనీర్ / ట్రాన్స్ కో / మంచి జీతం / 5'8" ఎత్తు / 30 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15444

★ రజక / ఏకైక కుమారుడు / CA / చార్టెడ్ అకౌంటెంట్ / మంచి ఆదాయం / 5'9" ఎత్తు / 31 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15444

★ ముదిరాజ్ / కుల ప్రసక్తి లేదు / M.Tech / C.Govt. అకౌంటెంట్ ఆఫీసర్ / ఇన్‌కమ్‌టాక్స్ Dept / మంచి జీతం / 5'11" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15436

★ SC హిందూమాల / B.Tech / Govt. Asst ఇంజనీర్ / ట్రాన్స్‌కో / మంచి జీతం / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9908222406 AJH-15436

★ కుమ్మరి / కట్నప్రసక్తి లేదు / CA / C. Govt. Asst. మేనేజర్ / విధాని / మంచి జీతం / 6' ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15436

★ రజక / B.Tech / C. Govt. / ఎలక్ట్రికల్ ఇంజనీర్ / BHEL / మంచి జీతం / 5'10" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6305007091 AJH-15436

★ 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు / 50y / BE / Govt. ఆఫీసర్ (EE) / ఏ బాదరబందీలేని మంచి ఆస్తి గల వరుడికి వధువు కావలెను. ఫోన్: 8341454870 AJH-002910

★ మున్నూరుకాపు 32yrs, H:5.8, హోటల్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ, Hyd, 70k pm, 2cr, ఆస్తి వరునికి, Any BC / జాబ్ ఉన్న 1st / 2nd వధువు కావలెను. నో బ్రోకర్స్. ఫోన్: 9440122661 AJH-15447

★ USA / CNB / కమ్మ / 32y / 5'4" / Fair / MS (CS), H1B, 90k P/A / 2 Cr. India or USA వధువు కావలెను. ఫోన్: 8019658575 AJH-002910

★ గౌడ్స్ /35y / 5'9" / Fair / M.Tech / Software / Well Settled / Hyd వరునికి గౌడ్స్ / Other క్యాస్ట్ 1st & 2nd వధువు కావలెను. ఫోన్: 9848065087 డైరెక్ట్ AJH-003026

★ ముదిరాజ్ /30y / 5'10" / మెకానికల్ ఇంజనీర్ / బిజినెస్ / వెల్‌సెటిల్ ఫ్యామిలీ / హై ప్రొఫైల్ వరుడికి వినిమం డిగ్రీ ఆపైన చదివిన వెల్ సెటిల్డ్ వధువు కావలెను. MIG-NLG DT. ఫోన్: 9848677948 / 9652787068 ఖమ్మం AJH-003026

★ మున్నూరుకాపు / కట్న ప్రసక్తి లేదు/ B.Tech సివిల్, (IIIT)/ Govt. AEE / పంచాయతీరాజ్ / Dept. / మంచి జీతం / 5'9" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9912250929 AJH-15448

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో
(కమ్మాస్ & చౌదరీస్)
ఎ. ప్రభాకర్: 9100404026/9866619191
ప్రొఫైల్స్: డాక్టర్స్ / సాఫ్ట్‌వేర్స్ / బిజినెస్ / గవర్నమెంట్ / సివిల్స్ / B.Tech / M.Tech/ MBA / MCA / MS / ఇండియా & అబ్రాడ్ 1వ, 2వ సంబంధాలు కలవు.

వధువు కావలెను

★ కమ్మ డాక్టర్ : 1996 / 5'11" / MD Radiology / 20 Cr. Share Property గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ CA : 1994 / 5'9" / CA 50 Lakhs Package / Chennai Job / 10 Cr Share Property గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1993 / 5'6" / MS ENGG / HIB Visa/ 1-140 / Maryland State లో ఉన్న వరుడికి USA వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1994 / 5'10" / MS General Surgery / Well settled family/ Own Hospital/ 100 Cr share property గల వరుడికి good looking డాక్టర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1995 / 5'10" / MS Engg / 50 Cr share property గల వరుడికి ఇండియా (or) USA లో ఉన్న వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1994 / 6'0" / Mch gastroentrology / 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 6'1" / MS Engg/ 1000 Crs ప్రాపర్టీ గల వరుడికి ఏదైనా Well Settled వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1994 / 5'10" / MS Engg / USA / 200 Crs ప్రాపర్టీ గల వరుడికి వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 6'1" /MBA/ Industrialist / 500 Crs. ప్రాపర్టీ గల వరుడికి వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1996 / 5'10" /M.Tech / Business 200 Crs ప్రాపర్టీ గల వరుడికి వధువు కావలెను. సంప్ర: 9100404026

వరుడు కావలెను

★ కమ్మ డాక్టర్ : 1996 / 5'7" / MD / General Medicine / 20Cr share property గల వధువుకి డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1997 / 5'6" / BTech MBA/ Software / 80 Cr Share Property గల వధువుకి సాఫ్ట్‌వేర్ (or) బిజినెస్ Well Settled Family వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA డైవర్సీ : 1991 / 5'4" / MS Engg / H1B I-140 / 10 Cr. Property గల వధువుకి USA లో ఉన్న డైవర్సీ (or) విడో వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1993 / 5'4" / MD Pulmonology / 2 Cr. Share Property గల వధువుకి డాక్టర్ (or) సాఫ్ట్‌వేర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1998 / 5'6" / B.Com CA / Bangalore / 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి CA (or) సాఫ్ట్‌వేర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1995 / 5'5" / MD General Medicine / 150 Cr. ప్రాపర్టీ గల వధువుకి DM or Mch డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'7" / LLB / 150 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Business వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1993 / 5'7" / MTech / 100 Crs ప్రాపర్టీ గల వధువుకి Business or Doctors వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1998 / 5'5" / MS Engg / USA / USA Citizen గల వధువుకి USA or India వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1999 / 5'6" / BTech / India / 500 Crs Business గల వధువుకి Well Settled Business వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ మున్నూరుకాపు / B.Tech(EEE)/M.Tech, NIT / Govt. AE / ట్రాన్స్‌కో / మంచి జీతం / 5'9" ఎత్తు / 28 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 6304407230 AJH-15448

★ కమ్మ డాక్టర్ MD (DERM) 56Y/5'11" ఎత్తు సొంత Pharma Company, మంచి ఆస్తి గల కమ్మ డాక్టర్‌కి FC Caste వారు ఒక వివాహమునకు కావలెను. Free Direct: 9492099220కి Contact చేయగలరు. AJS-174968

కళ్యాణ వేదిక

★ మాదిగ వివాహ పరిచయ వేదిక, ఆదివారం తేది:9/2/2025, స్థలం: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 2pm to 6pm ఫీజు 1000/-. సం. స్వప్న వివాహ వేదిక, సికింద్రాబాద్ స్టేషన్ ఫోన్: 9347046175 AJH-002790

★ గంగపుత్రుల (అగ్నికుల క్షత్రియ, బెస్త, గూండ్ల, వాడబలిజ, జాలరి, వడ్డీలు, నెయ్యాల, పల్లెకార్లు, వన్నెరెడ్డి) పెళ్లి సంబంధాలకై సంప్రదించండి. వాట్సాప్ నెంబర్: 9000541008 AJH-002790

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-003027

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025వ / Kamalanagar Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103 / 9533608887 Whatsapp No. AJH-003027

★ సెకండ్ మ్యారేజ్ లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-003027

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002910

★ రజక / డాక్టర్స్ / ఇంజనీర్స్ / Govt. Jobs / Abroads / పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి. కోట్ల శ్రీనివాస్. ఫోన్ : 8106303155 / 9391265304 AJH-003026

★ కేవలం 999/- ఫీజు, 1st, 2nd లేట్, విడో, సాఫ్ట్‌వేర్, Govt. NRI, డాక్టర్స్, బిజినెస్, ప్రైవేట్, 50+ఏజ్ అన్ని కులాలకు సంబంధాలు కలవు. ఆంధ్ర & తెలంగాణ ఫోన్ : 6300432915 AJH-15447

శారద వివాహ వేదిక
Mail: saradamatrimony1@gmail.com, website: www.saradaram.com
EXCLUSIVE CHOWDARY COMMUNITY
Hyderabad. Phone: 9849413031

కమ్మ ప్రత్యేకం

వధువు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : (USAకెండో పెళ్ళి): USA Doctor 37 / 15 Cr USA Green Card 40 / B.Tech MS 40 Cr / 15 Cr Doctor Canada / 35 B.Tech MS / 45 B.Tech MS USA / 48 B.Tech MS / 38 B.Tech MS / 32 B.Tech MS వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 1 Cr to 500 Cr 24 to 45 B.Tech / M.Tech / MS / CA / PG Doctors India / USA /ఆస్ట్రేలియా U.K. వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 70 Cr MBA 29 Business / 50 Cr B.Tech 30 Business / 100 Cr B.Tech MS 29 Business / 50 Cr B.Tech 27 / 20 Cr B.Tech Business వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA Citizen 100 Cr Residence Doctor 29 / 75 Cr BTech MS 30 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 20 Cr BTech MS 32/ 50 Cr BTech MS 28 / 50 Cr BTech MS 26/ 10 Cr BTech MS 40 / 20 Cr BTech MS 35 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 100 Cr BTech MS UK return 26/10 Cr UK Citizen / 50 Cr BTech MS Sweeden 30 / 9 Cr BTech Irland 26 / 10 Cr BTech MS AIML Canada PR వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం :రెండో పెళ్ళి: 15 Cr BTech MBA 3L PA 40/20 Cr BTech IIT 3L PA 33 / 10 Cr Australia Doctor 42 15 Cr BTech 3L PA 42 India వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 7 Cr BTech 13.5L PA 28 / 5 Cr BTech 16L PA 31 / 25 Cr BTech Bits 69L PA / 30 / 10 Cr BTech Bits / 1.4Cr Annum 32 / వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA 10 Cr BTech MS 40 / 20 Cr BTech MS 35 / 10Cr BTech MS 42 / 25 Cr BTech MS 37 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA రెండో పెళ్ళి / 15 Cr BTech MS G.Card 42 / 20 Cr MDS USA Citizen 47 / 20 Cr BTech MS 48 USA Citizen వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

వరుడు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : USA డాక్టర్స్ 33 Cardiologist / 29 Neurology / 28 Internal Medicine వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : డాక్టర్స్ India 20Cr MS General 31/15Cr Dermatology 35 / 10Cr Radiology & Gynic & Skin Doctor and ENT Dental డాక్టర్స్ వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 15Cr B.Tech 26 / 70Cr Architecture 30 / 50Cr B.Tech MS 25 / 20 Cr B.Tech 25 వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 B.Tech IIT MBA IAM / 26 B.Tech 30LPA / 28 B.Tech MBA / 32 B.Tech MS 10Cr వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 B.Tech MS / 27 B.Tech MS / 29 B.Tech MS / 31 B.Tech MS / 33 B.Tech MS / 35 B.Tech MS వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : రెండో పెళ్ళి 29 B.Tech MS USA / 42 B.Tech MS / 35 B.Tech MS India / 32 B.Tech MS USA వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30Cr B.Tech 28 / 20Cr B.Tech MBA 32 / 20Cr B.Tech 25 / 50Cr MBBS PG Doctor Hyderabad వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 35Cr BDS MBA UK 29 / 8 Cr B.Tech MS 30 India / 10Cr B.Tech 28 / 50Cr BTech MS USA వధువులకు వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25Cr BTech MS 30L PA HYD / 10 Cr. BE MBA 69L PA 30 / 50 Cr B.Tech 25 వధువులకు వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం(రెండోపెళ్ళి) : 37Cr BTech MS India / MBBS PG Doctor 36 and 32 / UK BTech MS 32 / 10 Cr BTech 28 రెండో పెళ్ళి వరులు సంప్ర: శారద 9849413031

★ కమ్మ, కాపు, క్షత్రియ ఆంధ్ర పద్మశాలీలకు, గౌడలకు, సాఫ్ట్‌వేర్, పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారులకు తగిన సంబంధములు కలవు. అత్యంత సంపన్నులకు కూడా సంబంధములు కలవు. USA, UK, ఆస్ట్రేలియా, దుబాయ్ సంబంధములు కలవు. డైవర్సీలకు మా ప్రత్యేకత రాజేష్ పల్లిగూడెం 99127 11669. AJN:228201

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380,
9985921386,
9703618806.

గమనిక
ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

జల సంరక్షణతోనే భద్ర భవిష్యత్తు

వేసవి సమీపిస్తున్నప్పుడే మనకు నీటిచుక్క విలువ గుర్తుకు వస్తుంది. భానుడి భగభగలకు ఉన్న ఆ కాస్తనీరూ ఆవిరైపోతూంటే దాని సంరక్షణ విలువ తెలిసొస్తుంది. ప్రస్తుతం దేశంలో మూడింట ఒక వంతు జనాభా నీటి కొరతను ఎదుర్కొంటున్నది. 2050 నాటికి నీటికొరత పెచ్చరిల్లి దేశంలోని సగం జిల్లాలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కోనున్నాయి. గత నలభై ఏళ్లుగా సగటు వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. అయితే వర్షపాతంలో క్షీణత లేదు. దేశంలో సగటున 1170 మి.మీల వర్షపాతం నమోదవుతోంది. కానీ వార్షిక వర్షపాతంలో ఆరు శాతం అంటే 253 బీసీఎం (బిలియన్ క్యూబిక్ మీటర్లు) మాత్రమే నిల్వ చేయగలుగుతున్నాం. అదే అభివృద్ధి చెందిన దేశాలు 25 శాతం వ్యూహాత్మకంగా శుష్క నదీపరీవాహక ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నాయి. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి దేశంలో తాగునీటి సరఫరా అవసరం రెండింతలు అవుతుంది. నీటి కొరత కారణంగా స్థూల దేశీయోత్పత్తిలో ఆరు శాతం తగ్గుదల నమోదు కావచ్చని అంచనా.

భారతదేశంలో భూగర్భ జలాల వెలికితీత దశాబ్దాలుగా పెరుగుతోంది. వేగవంతమైన గ్రామీణ విద్యుదీకరణ, ఆధునిక సాంకేతికతల లభ్యతతో 1960 దశకం నుంచి ఆహార భద్రతను కల్పించడానికి ప్రభుత్వం వ్యవసాయానికి మద్దతుగా భూగర్భ జలాలను భారీగా తోడటాన్ని ప్రోత్సహించింది. దీని వల్ల బోర్‌వెల్స్ సంఖ్య గత ఐదు దశాబ్దాలలో ఒక మిలియన్ నుంచి 30 మిలియన్లకు పెరిగి భారతదేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద భూగర్భజల వినియోగదారును చేసింది. సంవత్సరానికి 230 క్యూబిక్ కిలోమీటర్ల భూగర్భ జలాలను... అంటే ప్రపంచ భూగర్భజలాలలో నాలుగింట ఒక వంతు పైనే భారత్ వినియోగిస్తోంది. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం సుమారు 17శాతం భూగర్భ జలాల బ్లాక్‌లు భర్తీ అవుతున్నదానికంటే వేగంగా ఖాళీ అవుతున్నాయి.




విస్తృతమైన నదీ వ్యవస్థ కలిగి చైనా, అమెరికా తరువాత పెద్ద సంఖ్యలో (5334) ఆనకట్టలు, బ్యారేజీలు, రిజర్వాయర్లు ఉన్నా, దేశంలో సురక్షితమైన తాగునీరు, సుస్థిర వ్యవసాయ నీటిపారుదల సౌకర్యాల కొరత ఉంది. ఆనకట్టలలో 234 ప్రధాన డ్యాంలు నిర్మించి వందేళ్లు పైబడగా, 50 నుంచి 100 సంవత్సరాల మధ్యలో 1034 డ్యాంల నిర్మాణం జరిగింది. దేశంలోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు ఒక్కసారి నిండితే రెండేళ్లపాటు నీటి భద్రత లభిస్తుంది. అయితే నిర్వహణలోపం వల్ల వీటి స్థూల నీటి నిల్వ సామర్థ్యం 325.45 బీసీఎంల (11,484.50 టీఎంసీ) నుంచి ప్రత్యక్ష నీటి నిల్వ సామర్థ్యం 8,796.64 బీసీఎం (సుమారు 8,797 టీఎంసీ)లకు తగ్గిపోయింది.

ప్రతి ఏడాది సుమారు 1200 బీసీఎంల (దాదాపు 42,378 టీఎంసీలు) వర్షపు నీరు సముద్రంలో కలుస్తోంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నీటి సంవత్సరం తొలి అర్థభాగంలోనే 11,082 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తే వినియోగించుకున్నది 972.83 టీఎంసీలు మాత్రమే. వృథాగా సముద్రంలో కలుస్తున్న విలువైన నీటిని నదుల అనుసంధానం ద్వారా దారి మళ్లించి వినియోగించుకోగలిగితే దేశంలో సాగునీరు, తాగునీరు ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లో పదకొండు నదుల అనుసంధానం కోసం రూ.40 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన డీపీఆర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం రాష్ట్రానికి శుభ సంకేతంగా, నదుల అనుసంధాన ప్రక్రియలో కీలక పరిణామంగా భావించాలి. పట్టిసీమ నీటిని కృష్ణా ఆయకట్టుకు తరలించి సత్ఫలితాలు సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.70 వేల కోట్లతో వంశధార–గోదావరి–కృష్ణా–పెన్నా నదుల అనుసంధాన ప్రణాళిక కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని ఆశిస్తున్నారు.

ప్రస్తుత పోకడలు కొనసాగితే, 20 ఏళ్లలో భారతదేశంలోని మొత్తం 60 శాతం జలాశయాలు ప్రమాదకర స్థితిలో ఉంటాయి. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు నిర్మాణం ద్వారా స్థానికంగా భూగర్భ జల మట్టాలను పెంచుకోవాలి. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల స్థానే రసాయన ఎరువులు వాడని సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎక్కడికక్కడ చిన్న నీటిపారుదల వ్యవస్థలను, స్థానిక నీటి వనరులను బలోపేతం చేయాలి. అడవులను సంరక్షించుకోవడంతో పాటు బీడు, బంజరు భూములను కాపాడాలి. దేశంలో సాంప్రదాయ సాగునీటి వనరులైన కాలువలు, చెరువులు, బావులు వంటి మూడు ముఖ్యమైన సాగునీటి వనరులు వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు, ఊట జలాలను నింపుకునే సామర్థ్యం కూడా కలిగి ఉంటాయి. నిర్వహణ కొరవడి, పూడికతీత లేక, కబ్జాలకు గురై ఈ సాంప్రదాయ సాగునీటి వనరులు క్రమేపీ ఉనికి కోల్పోతున్నాయి. సాంప్రదాయ నీటి వనరులను కాపాడటంతో పాటు కొత్త చెరువులు నిర్మించి వర్షాకాలం వరదలతో వాటిని నింపుకోవాలి. మేజర్, మైనర్ కాలువ కట్టలను పటిష్ఠపరచుకుని నీటిని నిల్వ చేయాలి. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టి, నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. జలాశయాలలో నీటి సంరక్షణ, నదుల అనుసంధానం, నీటి పొదుపు వంటి బహుముఖ చర్యలతో నీటి భద్రతను సాకారం చేయవచ్చు.

• లింగమనేని శివరామ ప్రసాద్

ఆప్ ఓటమి ఏ భవితకు విఘాతం?



“ ప్రత్యామ్నాయ రాజకీయాలతో వచ్చే ఏ పార్టీనైనా పాపపంకిలంలోకి లాగే స్థాయికి మన ప్రజాస్వామ్యం వెళ్లిపోయింది! ధనబలం ముందు ఏ పార్టీ అయినా మోకరిల్లాల్సిన పరిస్థితి వచ్చేసింది. ఆప్ తొక్కిన అడ్డదారులూ అందులో భాగమే. అందుకే భవిష్యత్తు దృష్టి నుంచి చూస్తే ఆప్ ఓటమిని ప్రత్యామ్నాయ రాజకీయాలకు జరిగిన నష్టంగానే భావించాలి. ”

Saidesh

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ (ఆప్) పార్టీ ఓడిపోవటం ఊహించనిది ఏమీ కాదు. ఇతర రాజకీయ పార్టీల సంస్కృతికి భిన్నంగా రంగంపైకి వచ్చి ఎన్నో ఆశలురేపిన పార్టీ క్రమేపీ అదే సంస్కృతిని పూర్తిగా ఒంటబట్టించుకున్న తర్వాత ఏ జరుగుతుందో అదే జరిగింది. కానీ, ఆప్ ఓటమిని ఈ కోణం నుంచి చూడటంలో కొత్తేమి ఉండదు. పుట్టుక. ఉన్నతి, క్షీణత అనేవి ప్రతి రాజకీయ పార్టీకీ తప్పవనుకుంటే ఆప్‌కి ఈ పరిణామసూత్రమూ వర్తిస్తుందని తేలికగానే సరిపెట్టుకోవచ్చు. కానీ కొన్ని పతనాలనూ క్షీణతలనూ సాధారణ దృష్టితో చూడలేం. కొన్నిటిని భవిష్యత్తు కోణం నుంచే చూడగలం. అప్పుడే దాని ప్రాధాన్యత సరిగా అర్థమవుతుంది.

దేశంలో ప్రజాస్వామ్యం బాగా వేళ్లూనుకున్నదనీ ఈ కారణం రీత్యానే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్‌కు సరితూగగల దేశమేదీ లేదని మనం అందరమూ నమ్ముతాం. ప్రపంచంలో పేరెన్నికగల విశ్వవిద్యాలయాల్లో రాజనీతి శాస్త్రంపై ఉద్దండులని పేరు తెచ్చుకున్న మహామహులందరూ భారత ప్రజాస్వామ్యంతో పోల్చగల నమూనా ప్రపంచంలో ఎక్కడా లేదని గొప్పగానూ చెప్పారు. ఒక వెనుకబడిన దేశంలో, అధిక సంఖ్యాకులు నిరక్షరాసులైన చోట, సంప్రదాయాలే ఆలోచనలను శాసిస్తున్న చోట, ఆధునిక భావాల వ్యాప్తికోసం పెద్దఎత్తున మేధోరంగంలో సంఘర్షణలు జరగని చోట– కిందా మీదాపడి ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవటం వారికి వింతగానూ విశిష్టతగానూ అనిపించింది. మనతో పాటు స్వాతంత్ర్యం పొందిన దేశాలు ప్రజాస్వామ్యంగా పతనమైపోయిన నేపథ్యంలో వారికి అలా కనపడటంలో అసహజం ఏమీలేదు. ఇతర దేశాల్లోని పరిస్థితులతో పోల్చిచూసుకుంటే మనకూ ఇదే అభిప్రాయం కలగకమానదు. లోపాలెన్ని ఉన్నప్పటికీ ఏడు పదులు నిండిన మన ప్రజాస్వామ్యంపై ఆ అభిప్రాయాన్ని ఏర్పరచుకోకుండా ఉండలేం.

మతం, ప్రాంతం, భాష, కులం లాంటి వాటిమీద విపరీత ప్రేమతో, హద్దులు దాటిన తాదాత్మ్యంతో వ్యవహరించితే ఇక్కడైనా ఎక్కడైనా ప్రజాస్వామ్యం పలచబడిపోతుంది. ఈ వైపరీత్యం మన దేశంలో 1990ల నుంచి బాగా పెరుగుతోంది. జాతీయ, ప్రాంతీయ పార్టీలు విజయావకాశాల కోసం సందర్భాన్ని బట్టి మతం, ప్రాంతం, కులం, భాషలను ఉపయోగించుకుని ప్రజాస్వామిక స్ఫూర్తిని అడుగడుగునా గండికొడుతున్న నేపథ్యంలో ఆప్ రాజకీయరంగంలోకి రావటం ఒక కొత్త ఆశను కల్పించింది. 21వ శతాబ్దంలో మతం, ప్రాంతం, కులం, భాషల పేరెత్తకుండా ప్రభుత్వాల్లో పాతుకుపోయిన అవినీతిపై పోరాటాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని ఢిల్లీలో ఆప్ అధికారాన్ని చేజిక్కించుకోవటం రాజకీయరంగంలో సంచలనమనే చెప్పాలి. దేశంలో గణనీయ సంఖ్యలో ఉన్న మధ్యతరగతి ఆప్‌కూ, కేజ్రీవాల్‌కూ జేజేలు కొట్టింది. మన మధ్యతరగతికి అవినీతిలో భాగం లేదని చెప్పలేం. అనేక ప్రలోభాలకు అది దూరంగా ఉందనీ చెప్పలేం. కానీ విధిలేని పరిస్థితిలో వాటిల్లో చిక్కుకుపోయామనే భావన అంతర్లీనంగా ఎంతో కొంత బలంగానూ ఉంది. వాటి నుంచి బయటపడేసే రాజకీయాలొస్తే భవిత ఇంకా బాగుంటుందనే ఆశ కూడా వారిలో గట్టిగానే ఉంది. ఆ ఆశతోనే ఆప్‌కు వెన్నుదన్నుగా నిలబడ్డారు. ఢిల్లీలో అధికారం రావటానికి తోడ్పడిన అజెండాతో దేశవ్యాప్తంగా ఆప్ విస్తరిస్తుందనే భరోసా చాలా మందికి కలిగింది. ముఖ్యంగా మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతికి చెందిన బుద్ధిజీవులు కొత్త రాజకీయ ప్రయోగంలో పాలుపంచుకోటానికి ముందుకు వచ్చారు. ఎటువంటి రాజకీయ అనుభవం లేని వారూ, జీవితంలో ఇతరత్రా స్థిరపడి మంచి జీవితాన్ని అనుభవించగలిగే సామర్థ్యం ఉన్న వారూ ఆప్ వైపు ఆకర్షితులయ్యారు. ఒక మోస్తరు రాజకీయ నేపథ్యంలేని వాళ్లు ఎమ్మెల్యేలు అయ్యారు. మంత్రులయ్యారు.

ఢిల్లీ కేంద్రంగా ఊపిరిపోసుకున్న కొత్త రాజకీయ సంస్కృతి క్రమేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తుందనే ఆశ కొన్నాళ్లు బలంగానే ఉండేది. అందుకే కేజ్రీవాల్ పేరు దేశవ్యాప్తంగా మధ్యతరగతిలో బాగా ప్రాచుర్యం పొందింది. కీలక అధికారాలన్నీ కేంద్రం చేతుల్లో ఉన్న ఢిల్లీలో ముఖ్యమంత్రికే కాదు మొత్తం అక్కడి ప్రభుత్వానికీ అనేక పరిమితులు ఉన్నాయి. అయినప్పటికీ ఒక కొత్త రాజకీయ సంస్కృతికీ, పరివర్తనకూ ప్రతీకగా కేజ్రీవాల్‌ను పరిగణించటంతోనే ఆ ప్రాచుర్యం లభించింది. అందుకే ఆప్ ఎన్నికల్లో ఎక్కడ నిలబడితే అక్కడ దాని ప్రభావం మీద ఎన్నో అంచనాలూ విశ్లేషణలూ వెల్లువెత్తాయి.



■ రాహుల్ కుమార్

1989 నుంచి దేశంలో కొనసాగుతున్న సంకీర్ణ రాజకీయాలను నిలువరించి 2014 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో బీజేపీ సంపూర్ణ మెజారిటీని సంపాదించిన నేపథ్యంలో ఆయనకు ప్రత్యామ్నాయం అసాధ్యం అనుకున్న పరిస్థితి నెలకొంది. సర్వం మోదీమయం అనుకున్న వాతావరణంలో 2015 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 70కు 67 స్థానాలు సంపాదించి చరిత్రను సృష్టించింది. ఆర్థిక, పాలన పరమైన సమస్యల అజెండాను ప్రధానంగా చేసుకుని మధ్య, దిగువతరగతి ప్రజల మద్దతుతో రాజకీయాలను నడపవచ్చనే ధీమాను కల్పించింది. నిజానికి ఈ రెండు వర్గాలను కలుపుకొని మత, ప్రాంత, కుల, భాషా దురభిమానాలు లేని కొత్త రాజకీయ సంస్కృతినీ, ఆర్థిక విధానాలనూ దేశమంతా విస్తరించే అవకాశం అప్పట్లో కొంత స్పష్టంగా కనపడింది. కానీ, ఆ విస్తరించే క్రమంలో పాత రాజకీయ సంస్కృతితో సంఘర్షించటం కంటే సర్దుకుపోవటం ఆప్ ప్రారంభించింది. అన్ని విషయాల్లోనూ అది మొదలైంది. దాంతో పాటూ క్షీణతా మొదలైంది.

రాజకీయ విస్తరణకు ప్రజాబలాన్ని మాత్రమే నమ్ముకోకుండా ఇతర రాజకీయ పార్టీల్లాగా ధనబలం కోసం అడ్డదారులు తొక్కటం, మతపరంగా అపరిమిత హిందూ అభిమానాన్ని ప్రదర్శించటం మొదలుపెట్టటంతోనే ఆప్‌కూ ఇతర పార్టీలకూ పెద్ద తేడా లేకుండా పోయింది. స్థిర అభివృద్ధి కంటే తాయిలాలతోనే ఓటర్లను ఆకర్షించగలమనే నిర్ణయానికి వచ్చేసింది. ఒకరకంగా తనకీ ఇతర పార్టీలకూ మధ్యనున్న విభజన రేఖలను ఆప్ తనంతటతానే చెరిపివేసుకుంది. మద్యం కుంభకోణంలో ఇరుక్కోవటం దీనికొక ఉదాహరణ మాత్రమే. ఇతర రాజకీయపార్టీలకు భిన్నమైన అస్తిత్వాన్ని కోల్పోయిన తర్వాత ఆప్ విస్తరణా ఆగిపోయింది. పంజాబ్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోచోట ఎక్కడా గట్టిపోటీని ఇచ్చే పరిస్థితిని తెచ్చుకోలేక పోయింది.

ప్రాంతీయ, జాతీయ పార్టీలు నాయకుడి చుట్టూ కేంద్రీకృతమై అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఎలా నామమాత్రం చేశాయో కేజ్రీవాల్ కూడా ఆప్ విషయంలో చాలా మేరకు అలాగే చేశారు. వ్యక్తిపూజ హద్దులు మీరినచోట జనాకర్షణ భారమంతా అధినాయకుడి మీదే పడుతుంది. క్రమేపీ ఇతర నాయకులు జీరోలు అవుతారు. మహా అయితే నియోజకవర్గాలకే పరిమితం అవుతారు. ఏకవ్యక్తిదే సర్వాధికారమైన పార్టీలో రాజకీయ వ్యూహాలు కూడా గాడితప్పుతాయి. అనేక స్థాయిల్లో చర్చల్లేకుండా తీసుకునే నిర్ణయాలు అనర్థాలే ఎక్కువ తెస్తాయి. ఇతర పార్టీలతో పొత్తులపై అరమరికల్లేని చర్చలు ఆప్‌లో జరిగాయని విశ్వసించలేం. పొత్తులే లేకుండా ఒంటరిగా వెళ్లాలన్న కేజ్రీవాల్ నిర్ణయాలు సొంతపార్టీకే గాక మిత్రపార్టీలకూ పలు సందర్భాల్లో నష్టాలను తెచ్చాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని కొత్త రాజకీయ సంస్కృతి కోసం నిజాయితీగానే ఒకప్పుడు ప్రయత్నించిన చరిత్ర మరీ పాతది కాకపోవటం వల్ల ఆప్ నాయకుల్లో కొందరైనా ఇంకా కొట్లాడే స్థితిలో ఉన్నారు. భవిష్యత్తులో కేజ్రీవాల్ వేసే అడుగులను బట్టి వీళ్లల్లో ఎంతమందిని నిలుపుకుంటారన్నది ఆధారపడి ఉంటుంది.

ఆప్ ప్రస్థానాన్ని నిశితంగా పరిశీలిస్తే ఒక విషయం స్పష్టం అవుతుంది. బలమైన సంస్థాగత నిర్మాణాన్ని, సిద్ధాంతబలాన్ని కలిగి ఉన్న బీజేపీ లాంటి పార్టీని ఎదిరించి నిలబడటం చాలా కష్టమని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న అసాధారణ బలాన్ని ఉపయోగించిన బీజేపీ.. ఆప్‌ని అన్నిరకాలుగా ఉక్కిరిబిక్కిరి చేసిన విషయాన్నీ తోసిపుచ్చలేం. అన్ని నిర్ణయాలను లెఫ్టినెంట్ గవర్నర్ వీటో చేసే అధికారాలు ఉన్న నేపథ్యంలో ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి అధికారాలేమిటో స్పష్టంచేయాలని సుప్రీంకోర్టు గడపను తొక్కాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆ విషయంలో కొంత వెసులుబాటు కల్పించినా ఇతర మార్గాల్లో ఆప్‌ను చాలవరకూ బీజేపీ కట్టడి చేయగలిగింది. బీజేపీ ప్రచారయుద్ధ దాటిని కూడా ఆప్ తట్టుకోలేకపోయింది. రాజకీయాల్లో బయటి ప్రత్యర్థులు ఎప్పుడూ ఉంటారు. వాటిని దీటుగా ఎదుర్కొనటం ప్రజాస్వామ్యంలో అత్యవసరం. ఆప్ దాన్ని సమర్థంగా ఎదుర్కోలేక పోయింది. అది ఈ ఎన్నికలకే పరిమితమైతే పర్వాలేదు. ప్రతిపక్ష పాత్రనే పోషించలేని స్థాయికి అది వెళితే ప్రత్యామ్నాయ రాజకీయ ప్రయోగాలపైనే నమ్మకం పోతుంది. ప్రధాని మోదీతో పాటు బీజేపీ కేంద్ర నాయకత్వం మొత్తం ఢిల్లీ ఎన్నికల్లో గెలుపుకోసం సర్వశక్తులూ కేంద్రీకరించిన నేపథ్యంలో ఒక పార్టీగా నిలబడటమే ఆప్ ముందున్న పెనుసవాల్. ప్రత్యామ్నాయ రాజకీయాలతో వచ్చే ఏ పార్టీనైనా పాపపంకిలంలోకి లాగే స్థాయికి మన ప్రజాస్వామ్యం వెళ్లిపోయింది! ధనబలం ముందు ఏ పార్టీ అయినా మోకరిల్లాల్సిన పరిస్థితి వచ్చేసింది. ఆప్ తొక్కిన అడ్డదారులూ అందులో భాగమే. అందుకే భవిష్యత్తు దృష్టి నుంచి చూస్తే ఆప్ ఓటమిని ప్రత్యామ్నాయ రాజకీయాలకు జరిగిన నష్టంగానే భావించాలి. దాని నుంచి గుణపాఠం నేర్చగలిగితేనే ప్రజాస్వామ్యానికి ఎంతో కొంత రక్ష!

(ఆంధ్రజ్యోతి ఎడిటర్)

ఆలయ పరిరక్షణే ధర్మానికి బలం

దేశంలోని అన్ని వ్యవస్థల్లో జోక్యం చేసుకున్న బ్రిటిష్ వారు కూడా మన దేశంలోని దేవాలయాల పాలనలో జోక్యం చేసుకోలేదు. కారణం– కోట్లాది హిందూ ప్రజల మనోభావాలను గౌరవించటం వల్ల. నిజం చెప్పాలంటే ఆ కాలంలోనే దేశంలోని అన్ని దేవాలయాలు కళకళలాడాయి. పరమతావలంబీకులైనా కొందరు బ్రిటిష్ అధికారులు తిరుమల, కాంచీపురం, తిరువనంతపురం, మంత్రాలయం తదితర ఆలయాలకు కైంకర్యాలు సమర్పించుకున్నారని ఆయా దేవాలయాల చరిత్రలో చదువుకున్నాం. ఆ కాలంలో కూడా శ్రీవారికి ఇబ్బడిముబ్బడిగా సంపద వచ్చేది, దాన్ని శ్రీవారి సొమ్ము అని ఎంతో పవిత్రంగా చూస్తూ, ప్రతి పైసానీ సద్వినియోగం చేశారు. అంతేకాదు, ఎంతో పకడ్బందీగా జమాఖర్చుల పద్దునూ నిర్వహించేవారు. స్వాతంత్ర్యానంతరం కూడా ఎందరో రాజవంశీయులు, జమీందార్లు దేవాలయాల కోసం ఎన్నో విరాళాలు ఇచ్చారు, ఆభరణాలు చేయించారు. ఆలయాల అభివృద్ధి కోసం ఎంతో చేశారు కాబట్టే, ఈ రోజుకీ వారు నిర్మించిన ఆలయాల్లో వారి పేరున నిత్యం అర్చనలు జరుగుతున్నాయి.

స్వాతంత్ర్యానంతరం పరిస్థితులు మారాయి. దేవాదాయ ధర్మదాయ శాఖను ఏర్పాటు చేసి సొమ్ము బాగా వచ్చే ఆలయాలు, భూములున్న ఆలయాలను ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని అజమాయిషీ చేయటం ప్రారంభించింది. ఆలయాలు ప్రభుత్వం చేతిలోకి వెడితే బాగుంటాయని కొందరు ఆలయాలతో పాటు వాటి ఆస్తులను కూడా ప్రభుత్వానికి అప్పగించారు. నాటి నుంచి అనేక ఆలయాల అజమాయిషీ రాజకీయ నాయకులు, భూకామందుల చేతుల్లోకి వెళ్లింది. తొలుత బాగున్నప్పటికీ, ప్రస్తుతం దాని గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.

నేను కృష్ణా జిల్లా వాసిని. జిల్లాలో ఒకప్పుడు వైభవంగా వెలిగిన కొన్ని ఆలయాలు ఇప్పుడెలా ఉన్నాయో చూస్తే మనసంతా వికలమయింది. నూజివీడు జమీందారుల హయంలో వారి సంస్థానంలో అనేక దేవాలయాలకు ఎన్నో భూములను దానం చేశారు. అవన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్ళటం వల్ల, స్థానిక రాజకీయ నాయకుల పెత్తనం వల్ల ప్రస్తుతం ఆ దేవాలయాల పరిస్థితి సంతృప్తికరంగా లేదు. నాకు తెలిసి ఒకప్పుడు వైభవంగా అనేక ఉత్సవాలు జరిగిన అతి పురాతన కానుమోలు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి, శ్రీరామనవమి కళ్యాణం మాత్రమే జరుగుతున్నాయి, అధ్యయన ఉత్సవాలు జరిగి అర్థ శతాబ్దం అయింది. దేవునికి ఆదాయం వచ్చే పొలాలు ఉన్నా అదీ పరిస్థితి. ఆ స్వామికి మా తాతగారు తులసి వనానికి ఇచ్చిన స్థలం ఎవరి ఆధీనంలో ఉందో తెలియదు. అలాగే అదే గ్రామంలో సోమేశ్వరస్వామివారి పరిస్థితి కూడా అంతే. శివరాత్రి కళ్యాణం జరిగి చాలాకాలమయింది. ఒకప్పుడు జిల్లాలోనే సంపన్న ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన గొల్లపల్లి శ్రీ రఘునాథస్వామి కోవెల పరిస్థితి, రెండవ భద్రాద్రిగా ఖ్యాతి గాంచిన మోటూరు శ్రీ రామాలయం పరిస్థితి అంతంత మాత్రమే. మోటూరు అయ్యవార్లంగారుగా ఖ్యాతి గాంచిన శ్రీమత్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వారి సంరక్షణలో వైభవంగా వెలిగిన ఆ ఆలయంలో కూడా పరిస్థితులు సరిగా లేవు. ఇలా రాష్ట్రంలో వందలాది దేవాలయాలు ఉన్నాయి. దీనికి కారణం ఆయా దేవాలయాల పాలకమండలికి ఆలయాల ఆస్తులపై, వారికొచ్చే లాభంపై దృష్టే గానీ, భగవంతుని సేవపై కాదు. అందరూ కాదు గానీ ఎక్కువ మంది ఈ కోవకు చెందిన వారే.



గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిన విషయమే. ఆ దోషులు దొరలుగా తిరుగుతున్నారు. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే తరతరాలుగా ఎంతో వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు కూడా నిధులు తగ్గించటం. భగవంతునికి వేయటానికి పనికిరాని బంతిపూలల మాలలను కొన్ని ఆలయాల్లో వాడారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హిందూ దేవాలయాలపై వచ్చిన ధనమంతా ఏమవుతోంది? వందలాది గ్రామాల్లో ఆలయాల పరిస్థితులు ఇవి. “గ్రామాల్లో దేవాలయాలు బాగుంటే, గ్రామాలు బాగుంటాయి” అని శాస్త్రం అంటున్నది. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆలయాల పరిస్థితులను చక్కదిద్దాలి.

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల విషయంలో క్షమించరాని తప్పులను చేసిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీకి కారకులైన వారికి శిక్ష పడితే ఆస్తిక లోకం హర్షిస్తుంది. సనాతనధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తామని చెప్పుకొనేముందు దైవదర్శనానికి ఉన్న రుసుముల్ని రద్దు చేయాలి లేదా తగ్గించాలి. దీంతో ఆలయాలకు భక్తుల రాక పెరుగుతుంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మ ప్రచార పరిషత్‌లో రాజకీయ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు కాకుండా, తరతరాలుగా అనేక దేవాలయాలలో స్థానాచార్యులుగా ఉండి, ఆలయ సాంప్రదాయాన్ని కాపాడుతున్న వారికి, ప్రచార–ప్రసార మాధ్యమాల్లో పని చేసి పదవీవిరమణ పొందిన సంప్రదాయవాదులకు చోటు కల్పిస్తే అద్భుతమైన ఫలితాలను చూడవచ్చు.

రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు పాలకమండలి ఏర్పాటు చేసేటప్పుడు ఆలయ చరిత్ర, ఆరాధన విధానం, అలాగే భగవంతునికి సంబంధించిన స్తోత్రాలు కనీసం చూసి తప్పులు లేకుండా చదివే వారిని నియమిస్తే బాగుంటుంది. సంప్రదాయ పరిరక్షణ విషయంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, మన రాష్ట్రంలో ఆలయాలకు పూర్వ వైభవం వస్తుంది. అలాగే ప్రజల్లో కూడా మంచి మార్పు రావటమే కాకుండా, మతమార్పిడులు ఆగిపోతాయి.

○ అద్దంకి శ్రీరామకుమార్

ఆకాశవాణి విశ్రాంత వార్తా విభాగ ప్రతినిధి

కాలం కడలిలో ఒప్పంద కార్మిక స్త్రీలు

‘ఎక్కడికి పోవాలో తెలియక ఫిజీకి వెళ్లారు. ఎన్నో మూగజీవాల మాదిరిగా వారిని తోటలకు కేటాయించారు. ఇచ్చిన పని సంతృప్తికరంగా చేయకపోతే, వారిని తిట్టడం, కొట్టడం, జరిమానా వేయడం, జైలుకు పంపడం జరుగుతోంది. తోటల జీవితం వారి ప్రవర్తనను వారి ఆకారాల్ని సైతం మారుస్తోంది. కొందరు నలిగిపోయి, పగిలిన హృదయంతో, మరికొందరు నీరసంగా, మరికొందరు కఠినంగా చెడుగా తయారవుతున్నారు. ఒప్పంద స్త్రీలు వారి పని ముగించుకొని తిరిగి వెళ్తున్నప్పుడు, మొదటిసారి నేను చూసిన దృశ్యాన్ని ఎన్నటికీ మరచిపోలేను. ఆ స్త్రీల ముఖాలు నన్ను వెంటాడుతున్నాయి’ అని మెథడిస్ట్ మిషనరీ హన్నా డడ్లీ బాధపడ్డారు.

బ్రిటిష్ సామ్రాజ్య చరిత్రలో బానిసత్వం ఏదో ఒక రూపంలో ఎక్కువ భాగం ఆఫ్రికా, కరేబియన్ దేశాలలోనే కొనసాగింది. అది ఒక సంస్థగా 1572–1834ల మధ్య, దాదాపు రెండున్నర శతాబ్దాలు నడిచింది. బానిసత్వం రద్దయాక దాదాపు 80 సంవత్సరాలు 1838–1917ల మధ్య, బ్రిటిష్ ప్రభుత్వ సమయంలో, ప్రపంచంలో 20 దేశాలకు, 13 లక్షల మంది ఒప్పంద కార్మికులుగా మనదేశం నుంచే పంపించబడ్డారు. ఒప్పంద కార్మికులుగా వెళ్లిన వారిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అందరూ ఉన్నారు. వారందరూ కనీసం అయిదేళ్లు అక్కడ చెరకు తోటల్లో పని చేసేందుకు ఒప్పందం మీద వెళ్లినవారు. సాధారణంగా తమ ఒప్పందాలను పూర్తి చేసి తిరిగి వెళ్లే ఒంటరి పురుషులనే తోటల యజమానులు, వ్యవసాయ కార్మికులుగా ఇష్టపడ్డారు. మొత్తం కుటుంబాల నియామకాలను కూడా వారు వ్యతిరేకించారు. మహిళా ఒప్పంద కార్మికులకు వ్యతిరేకంగా ఉండేవారు. ప్రధానంగా శారీరకంగా బలమైన స్త్రీ కార్మికుల కోసమే వెతికేవారు. తొలి రోజుల్లో కారణాలు ఏమైనప్పటికీ, కార్మికులుగా మహిళలు ఎంత ఉపయోగకరంగా ఉంటారనే దాని గురించి యజమానులు ఆందోళన చెందారు. వారి పనుల దృష్ట్యా స్త్రీని ఒక ప్రమాదకారిగా కూడా భావించారు. ఎందుకంటే గర్భం, పిల్లలను కనడం మూలాన, తక్కువ ఉత్పాదకతకు వారు కారణం అవుతారని. అయినా కార్మిక శక్తిని ‘స్థిరపరచడానికి’ వారికి స్త్రీ అవసరం అయింది. ఏది ఏమైనా స్త్రీలు ఎవరైనా, ఏ పరిస్థితుల్లో ఉన్నా వారికి కావలసింది ఉత్పాదక కార్మికులు మాత్రమే.

ఒప్పంద కార్మికులందరిలోనూ స్త్రీల పాత్ర, ఎక్కువైనది ముఖ్యమైనది కూడానూ. ఉద్యోగిగా, భార్యగా, తల్లిగా, లేదా ఒంటరి మహిళగా, తోటలలో పని చేయడంతో పాటు ఇంటి పని కూడా చేసుకోవాలి. రోజంతా, అలా వారికి రెట్టింపు పని. అంతే కాకుండా తెలియని ప్రదేశంలో, కొత్త వాతావరణంలో, ఇంతకు ముందెన్నడూ తెలియని ఇతర ఒత్తిడులనూ అనుభవించాలి. ఒప్పంద కార్మికులలో చాలా మంది ఒంటరి మహిళలు, యువ వితంతువులు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు, ఇతర నిరాశ్రయులైన మహిళలు వారి కుటుంబాల చేత విడిచిపెట్టబడ్డ వారు, లేదా వివిధ కారణాలతో వారే కుటుంబాల నుండి దూరమైనవారు. సాధారణంగా సామాజికంగా పితృస్వామ్య కట్టుబాట్ల మూలాన విడదీయబడ్డవారే అందులో ఎక్కువ. వారు ఒప్పంద మార్గాన్ని ఎంచుకున్నందుకు వివిధ కారణాలు ఉన్నాయి. కొంతమంది స్త్రీలకు, అది కొత్త జన్మ, కొత్త గుర్తింపును కోరుకునే ప్రయత్నం. ఇక్కడి వింత మనుషుల ప్రపంచం నుండి తప్పించుకునే మార్గం. వితంతువులు సతి నుండి తప్పించుకున్నారు, మరి కొందరు బలవంతపు వివాహాల నుండి తప్పించుకున్నారు. సాంస్కృతిక అణచివేత, పితృస్వామ్యం, కుల ఆధారిత సమాజపు కట్టుబాట్ల నుండి తప్పించుకోవడానికి, భారతీయ స్త్రీలు మెరుగైన జీవితపు ఆశతో ఒప్పందాన్ని ఎన్నుకున్నారు. అయితే అది ఎవరికీ తెలియకుండా జరిగిన వ్యవహారం.

> సాంస్కృతిక అణచివేత, పితృస్వామ్యం, కుల ఆధారిత సమాజపు కట్టుబాట్ల నుండి తప్పించుకోవడానికి, అభాగ్య భారతీయ స్త్రీలు మెరుగైన జీవితపు ఆశతో ఒప్పందాన్ని ఎన్నుకున్నారు. బతుకు చీకటిలో బాధల నావలో ఏ దరికో , ఏ దెసకో సాగిపోయారు. చరిత్ర వారిని నిర్దాక్షిణ్యంగా విస్మరించింది. వారి విషాద గాథలూ విస్మృతమయ్యాయి.



దేశాంతర గమన డిపోలకు చేరిన దగ్గరనుంచి, ఇరుకైన చెక్క ఓడలలో ప్రయాణం మొదలుకొని, చేరినచోటవరకూ మహిళలు ఊహించలేని కష్టాలు, వేధింపులు సవాళ్లను ఎదుర్కొన్నారు భరించారు. చాలా మందికి, కాలా పానీగా పిలుచుకున్న పిచ్చి సముద్రమే వారు చూసిన మొదటి దృశ్యం. ఓడ కెప్టెన్, ఓడలో వైద్యుడు లేదా సిబ్బంది భారతీయులను దుర్భాషలాడడం అవమానించడం లాంటి అనేక ఉదంతాలు వెలుగుచూసాయి. మహిళలు, ముఖ్యంగా ఒంటరి మహిళలు, ఎలాంటి అవకాశం వారు తీసుకుంటారోనన్న భయంతో పయనించేవారు. ఓడ అధికారులు కోరిన ఒక నిర్దిష్ట పనిని నిర్వహించడానికి నిరాకరించినందుకు గొలుసులతో బంధించబడిన ఒక మహిళ గొలుసుల నుంచి బయటపడ్డాక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంది. చాలా మంది యువతులు ఓడలో అలా అమానవీయమైన ప్రవర్తన, చిత్రహింసలు భరించలేక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మంచి భవిష్యత్తు కోసం వెతుకుతున్న ఆ యువతుల జీవితాలు క్రూరంగా ఆగిపోవడమే కాదు, అది ఒక దారుణమైన విషయంగా వారు చరిత్ర పుస్తకాల నుండి కూడా అదృశ్యమయ్యారు. వలస అధికారుల మనస్సులో, ఒప్పంద కార్మికులు ప్రత్యేకించి స్త్రీలు, కేవలం సరకులు లేదా వస్తువులు, సంఖ్యలుగా పరిగణించబడ్డారు తప్ప మానవులుగా కాదు. వారి దుర్బలత్వం తీవ్రంగా దుర్వినియోగమయింది. అలాంటి దాడులకు వ్యతిరేకంగా ఎలాంటి రక్షణా వారికి లేకుండా పోయింది.

ఒప్పంద కార్మికులుగా చేరిన ప్రదేశంలో, జాత్యహంకారంతో పాటు స్త్రీవివక్షను కూడా స్త్రీలు భరించారు. స్త్రీల కొరత మూలంగా అనధికారిక బహుభార్యత్వ వ్యవస్థ, సాంప్రదాయ విలువలను సవాలు చేసి, మహిళలకు తప్పించుకోలేని పోటీని, తోటల పనులలో చాలా బలంగా అక్కడ ఉండింది. కానీ భార్య వైవాహిక విశ్వసనీయత ఆమె భర్తకు తప్పనిసరి కావడం, ఒక భార్య వ్యభిచారం చేసినట్లు అనుమానించినట్లయితే, అది క్రూరమైన పరిణామాలకు దారి తీసేది. తోటలలో పని చేసే పురుషుల అనాగరిక, రక్త దాహంతో కూడిన స్వభావానికి రుజువుగా ‘భార్య’ హత్యలతో, మహిళలు ‘బహుళ అణచివేతలకు’ గురయ్యారు. ‘లైంగిక దోపిడీకి, అతి దోపిడీకి, స్వేచ్ఛ నిరాకరణ’కు, ఒప్పంద వ్యవస్థలో మహిళలు, విస్తృత స్థాయిలో బాధితులయారు. తోటల్లో పరిస్థితులు, స్త్రీలను పురుషుల మీద ఆధారపడేలా చేసాయి.

మహిళా కార్మికులు తోట యజమానుల దోపిడీకీ సైతం గురయ్యారు. నివసించడానికి వారికి సరైన స్థలాలు లేవు. గర్భధారణ సమయంలో ఎటువంటి సెలవులూ లేవు. వారు పురుషుల గుడిసెలలో ఉండాలి లేదా వారి జీవన భాగస్వాములను మార్చుకోవాలి. అనేక సందర్భాల్లో వారు పునరుత్పత్తి రూపాలుగా భావించబడ్డారు. ఫిజీ, సురినామ్ మొదలైన దేశాల్లో కార్మికులు లైంగిక అసూయతో హత్యలు, భార్యను నరకడం, ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి కారణాలను చూపించిన సందర్భాలు అనేకం. చాలా అత్యాచారాలు, ఇతర రకాల లైంగిక బలవంతాలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని, తోటల యజమానులు ఎన్నడూ అంగీకరించలేదు.

మహిళలు చెరకు పొలాల్లో లేదా యూరోపియన్లకు గృహ కార్మికులుగా ఎక్కువ గంటలు పనిచేసేవారు. రోజుకు తొమ్మిది గంటలు ఉండాల్సిన వారి పని, రోజుకు పదమూడు గంటలకు పొడిగించారు. ముఖ్యంగా మహిళల పట్ల వారు కఠినంగా వ్యవహరించేవారు. చాలా మంది క్రైస్తవ మిషనరీలు, పగటి నుండి చీకటి పడే వరకు ఎక్కువ గంటలు చెరకు పొలాల్లో మహిళలు పని చేయడాన్ని తరచుగా ఖండిస్తూనే ఉండేవారు. పాలిచ్చే పిల్లలతో ఉన్నవారు 11 గంటల పాటు పొలాల్లో ఉంటున్నారని ఆధారాలు సమర్పించారు. స్త్రీలు ఎక్కువగా పని చేయలేరు అని వాదించినా, చెరకు పొలాల్లో ఎక్కువ గంటలు పని చేయడం, కలుపు తీయడం వల్ల వారి మీద హానికరమైన ప్రభావాన్ని కొందరు తప్పించుకోలేకపోయారు. అయినా అవేవీ యజమానుల మీద పనిచేసేవి కావు.

గర్భిణీ స్త్రీలు ఏడు నెలల పాటు పని చేయడం కొనసాగించారు. ఆ తర్వాత మళ్లీ పనిని ప్రారంభించే వరకూ వారి రేషన్ నిలిపివేసేవారు. పని చేయలేని లేదా అనారోగ్యంతో ఉన్న వారికి కూడా రేషన్ నిరాకరించారు. సామాజిక–ఆర్థిక పరిస్థితులు కుటుంబ జీవితాన్ని అనిశ్చితంగా మార్చేవి. మహిళలు తరచుగా అన్నింటికీ బాధ్యులయేవారు. తమ పిల్లలకు ఆహారం అందించడంలో నిరంతరం కష్టాలను వారు ఎదుర్కొనేవారు. రక్షణ కోసమో, జీవనాన్ని సాగించుకునేందుకో స్త్రీలు, కొన్నిసార్లు పురుషులకు దగ్గర కావల్సి వచ్చేది. బతకడానికి తీరని లోటుతో ప్రవర్తించిన అలాంటి స్త్రీలను పురుషులు ‘రైస్–కుక్కర్లు’ అని పేరు పెట్టారు. చెరకు తోటలలో పనిచేయడానికి, స్త్రీలకు అవకాశాలు ఉన్నప్పటికీ, చెరకు పరిశ్రమ బయట, మగవారికి ఉన్నన్ని అవకాశాలు స్త్రీలకు లేవు. 1880లలో స్త్రీలు నానీలుగా, టాయిలెట్లను శుభ్రం చేసే వారిగా, ఇంటి పనుల కోసం నియమించబడ్డారు. దారుణమైన పరిస్థితుల్లో భారతీయ స్త్రీలు జీవించారు. వారి వేతనాలు తక్కువగా ఉండేవి, కొన్నిసార్లు చెల్లించబడేవే కావు. ఆ ఇంటి యజమానులు వారిని బానిసలుగా చూసేవారు.


ఒప్పందానికి సంబంధించిన రెండు అత్యంత మొండి సమస్యలకు మహిళలు బాధ్యత వహించారు. ఒకటి హృదయాన్ని కదిలించే అధిక శిశుమరణాలు, ముఖ్యంగా 1890లలో, దాదాపు నాలుగింట ఒక వంతు మంది పిల్లలు, పుట్టిన మొదటి సంవత్సరంలోనే మరణించారు. అధికారులు దానికి భారతీయ తల్లుల మీదే నిందలు వేశారు. వారి చెడు నడవడిక, ప్రబలమైన వ్యభిచారం, పేలవమైన పరిశుభ్రత కారణంగా ‘మాతృ ప్రవృత్తి’ లోపించిందని వారు ఆరోపించారు. కఠినమైన తోటల పెంపకంలోని దినచర్యే ఈ విపత్తుకు కారణమని మరి కొందరు అన్నారు. అనేక సందర్భాల్లో సౌకర్యమైన వసతే కాదు, స్నాన సదుపాయాలు కూడా ఉండేవి కాదు. ఒప్పంద కార్మికులు బహిరంగ స్నానం చేయవలసి వచ్చేది. కనీస వసతిలేని సౌకర్యాలులేని మురికివాడల్లో గుడిసెల్లాంటి ఇళ్లల్లో పిల్లల పెంపకం, స్త్రీలు ప్రసవించిన వెంటనే తిరిగి పొలాల్లోకి పనికి వెళ్లాలని ఒత్తిడి చేయడం, కొంకి పురుగు విరేచనాలు, రక్తహీనత వంటి బలహీనపరిచే అంటు వ్యాధుల ప్రాబల్యం మూలంగా చాలా మంది తల్లులు, పిల్లలతో సహా భారీ సంఖ్యలో మరణించేవారు. తోటల మీద మానవ జీవితాలను అత్యధికంగా ఈ వ్యాధులు బలి తీసుకునేవి. భారతీయ స్త్రీలు స్వదేశానికి తిరిగి వచ్చి ఉంటే, వారు వెళ్ళే ముందు అనుభవించిన కళంకం, అణచివేత, కష్టాలూ మరింత ఎక్కువ అయి ఉండేవి. ‘అనాగరిక పర్యాటకుల్లా లేదా యాత్రికుల్లా’ ఒప్పంద వలస స్త్రీ కార్మికుల కథలూ వారూ మరుగున పడిపోయారు.

◆ ముకుంద రామారావు





ఆంధ్రజ్యోతి





ఉయ్యూరు పురవీధుల్లో భక్తుల ఎదురుగండ దీపాలు (ఇన్‌సెట్‌లో) పల్లకీలో వీరమ్మతల్లి, వీరమ్మ విగ్రహాన్ని పల్లకీలోకి తీసుకెళ్తున్న మంత్రి పార్థసారథి

అగండ దీపమై



అంగరంగ వైభవంగా వీరమ్మ తిరునాళ్ల ప్రారంభం

పోలీసుల సారె సమర్పణ.. అమ్మను పల్లకీలో కూర్చోబెట్టిన మంత్రి సారథి

ఎదురుగండ, తిరుగుగండ దీపాలతో తరలివచ్చిన భక్తులు

6లో



నిష్కళంక మాతకు నీరాజనం



విద్యుత్ వెలుగుల్లో మెరిసిపోతున్న గుణదల పుణ్యక్షేత్రం

- నేటి నుంచి గుణదల మేరీమాత తిరునాళ్లు
- మూడు రోజుల ఉత్సవాలకు సర్వంసిద్ధం

8లో

నగరంలో నిత్య పెళ్లికొడుకు

డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తూ అమ్మాయిలకు ఎర

- ఒకరికి తెలియకుండా ఒకరితో పెళ్లి
- పోలీసులకు మూడో భార్య ఫిర్యాదు

విజయవాడ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ముందు ఓ వివాహం చేసుకున్నాడు. తర్వాత భార్యకు తెలియకుండా మరోసారి పెళ్లి చేసుకున్నాడు. ఈ రెండు వివాహాలను గోప్యంగా ఉంచి ముచ్చటగా మూడోసారి మరో యువతి మెడలో తాళి కట్టాడు. నగరంలోని నిత్య పెళ్లికొడుకు లీలలు ఇవి. మూడో భార్య పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారాలన్నీ బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే.. సూర్యారావుపేటకు చెందిన జి.రమేశ్.. నక్కల రోడ్డులో ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. ఆయనకు కొన్నాళ్ల క్రితం ఓ మహిళతో వివాహమైంది. కొద్దినెలలకు మరో మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ రెంటినీ గోప్యంగా ఉంచి తనను 2022, ఆగస్టు 20న మూడో వివాహం చేసుకున్నాడని దేవీనగర్‌కు చెందిన కాలే మౌనిక అనే మహిళ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను గర్భం దాల్చానని, దాన్ని తొలగించుకోవాలని రమేశ్ ఒత్తిడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పదేపదే వేధిస్తుండటంతో ఆరా తీయగా, తనకంటే ముందు మరో ఇద్దరితో వివాహమైందని, వారితో సంబంధాలు నడుపుతున్నాడని తెలిసిందని, ప్రశ్నించగా, వారితో ఎలాంటి సంబంధాలు లేవని చెప్పాడని, విడాకులకు

మిగతా 6లో..

● ఏసీలో డాక్టర్లు.. ఓపీల్లో వైద్య విద్యార్థులు

పీజీ.. గజిబిజీ



నేత్ర వైద్య విభాగంలో

ప్రభుత్వాసుపత్రిలో పీజీ విద్యార్థులపై పనిభారం

చర్మవ్యాధుల ఓపీ, పురుషుల విభాగంలో రోగులను పరిశీలిస్తున్న పీజీ విద్యార్థులు





- ఏసీ గదులకే పరిమితమవుతున్న డాక్టర్లు
- ఓపీలకు కూడా రాని హెచ్‌వోడీలు
- జనరల్ మెడిసిన్, చర్మవ్యాధులు, జనరల్ సర్జరీ, ఆర్థో, ఆప్తమాలజీ, గుండె విభాగాలన్నింటికీ పీజీలే దిక్కు
- రోగులకు అందని సరైన వైద్యం
- పదేపదే ఆసుపత్రులకు క్యూ
- అల్లాడిపోతున్న వైద్య విద్యార్థులు

'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వాస్తవాలు

ఆంధ్రజ్యోతి విజిట్

'ఏసీ గదుల్లో డాక్టర్లు.. ఓపీ గదుల్లో పీజీలు' విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో నిత్యం కనిపించే పరిస్థితి ఇది. కీలకమైన విభాగాల్లోని హెచ్‌వోడీలు సైతం విధులు పక్కనపెట్టి కాలక్షేపం చేస్తుండగా, వైద్యవిద్యలో ఓనమాలు దిద్దుతున్న పీజీ విద్యార్థులు రోగులకు సేవలందించాల్సిన దుస్థితి ఏర్పడింది. పూర్తిస్థాయి వైద్యం అందక, రోగాలు నయంకాక రోగులు పదేపదే ఆసుపత్రికి క్యూ కడుతుండగా, పనిభారం పెరిగి, చదువుకునే తీరిక కూడా లేక పీజీ విద్యార్థులు తలలు పట్టుకుంటున్నారు. జీజీహెచ్‌లోని ఈ పరిస్థితులను 'ఆంధ్రజ్యోతి' శనివారం ప్రత్యక్షంగా పరిశీలించగా అనేక అంశాలు బయటపడ్డాయి.

ప్రభుత్వాసుపత్రి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో హెచ్‌వోడీలు ఏసీ గదులకు పరిమితమై రోగుల ఒత్తిడంతా పీజీ వైద్య విద్యార్థులపై పెడుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల నుంచి రోజూ ప్రభుత్వాసుపత్రికి 1,800 నుంచి 2 వేల మంది రోగులు పలు వైద్యసేవల నిమిత్తం వస్తుంటారు. ఓపీకి వచ్చిన రోగులను విభాగాధిపతులు పరీక్షించి, రోగి వ్యాధిని నిర్ధారించి, ఆ లక్షణాలను తమ వద్దే కూర్చున్న పీజీ విద్యార్థులకు వివరించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు జరుగుతున్నాయి. జనరల్ మెడిసిన్, చర్మవ్యాధుల విభాగం, జనరల్ సర్జరీ, ఎముకలు, కళ్లు, గుండె విభాగాలతో పాటు పలు విభాగాల హెచ్‌వోడీలు ఓపీలకు రాకుండా ఏసీ గదులకే అంకితమవుతున్నారు. వారి దగ్గరే ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను కూర్చొబెట్టుకొని కాలయాపన చేస్తున్నారు. దీంతో పనిభారం మొత్తం పీజీ విద్యార్థులపైనే పడుతోంది.

చాలా విభాగాల్లో పీజీలే..

జీజీహెచ్‌లో శనివారం 'ఆంధ్రజ్యోతి' పరిశీలన జరిపింది. జనరల్ మెడిసిన్, చర్మవ్యాధులు, జనరల్ సర్జరీ, ఆర్థో, ఆప్తమాలజీ, గుండె విభాగానికి సంబంధించిన ఓపీల్లో డాక్టర్లు, విభాగాధిపతులు లేరు. కేవలం పీజీలే ఉన్నారు. కీలకమైన విభాగాల్లో డాక్టర్లు విధులు నిర్వహించకపోవటంతో పీజీలపైనే ఆధారపడాల్సి వస్తోంది. మిగిలిన విభాగాల్లో డాక్టర్లు ఉన్నారు. సాధారణంగా చాలామంది వైద్యులు ఉదయం 9 గంటలకు విధులకు హాజరవుతారు. వెంటనే వార్డులకు వెళ్లి రోగులను పరిశీలిస్తారు. వ్యాధి ఏ మేరకు తగ్గిందో తెలుసుకుని వైద్య సేవలందిస్తుంటారు. అయితే శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఓపీలో కూర్చోవాల్సిన వైద్యులు ఓపీకి రాకుండా ఏసీ గదులకే పరిమితమవుతున్నారు. దీంతో పనిభారం సైతం పీజీ విద్యార్థులపై పడుతోంది. ఫలితంగా పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. ఫలితంగా రోగం నిర్ధారణ కాక.. పీజీల వైద్యంపై ఆధారపడుతున్న పేద రోగుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. రోగాలు సరిగ్గా తగ్గక రోజుల తరబడి రోగులు హాస్పిటల్‌కు రావాల్సి వస్తోంది.

పనిభారంతో సతమతం

పీజీ విద్యార్థులు 32 గంటల పాటు నిర్విరామంగా పనిచేయాల్సి వస్తోంది. కనీసం భోజనం, టీ తాగే సమయం కూడా వారికి ఉండట్లేదు.

మిగతా 6లో..

ఎన్‌హెచ్‌కు షాక్..!

ల్యాంకో లిక్విడేటర్ నుంచి ఎన్‌హెచ్‌కు ఘాటు లేఖ



టవర్ వివాద ప్రాంతం

- ల్యాంకో యజమాని ఎవరన్నదానిపై స్పష్టత
- రాధా వాసవి అసెట్స్‌కు సంబంధం లేదని వెల్లడి
- ఆ సంస్థకు డబ్బు చెల్లిస్తే తమకు సంబంధం లేదని స్పష్టీకరణ
- ఇప్పటికే రూ.14 కోట్ల వరకూ చెల్లించేసిన ఎన్‌హెచ్
- మరోసారి వివాదంలోకి వెస్ట్ బైపాస్ విద్యుత్ టవర్ల మార్పిడి

విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డుకు సంబంధించి ల్యాంకో ట్రాన్స్‌మిషన్ హైటెన్షన్ టవర్ల మార్పిడి విషయంలో కోరి వివాదాన్ని తెచ్చుకున్న జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) చివరికి చిక్కుల్లో పడింది. ల్యాంకో హైటెన్షన్ పవర్ లైన్స్ అసలు యాజమాన్యం ఎవరనేది ధ్రువీకరించాల్సిందిగా ల్యాంకో లిక్విడేటర్‌కు ఎన్‌హెచ్ అధికారులు లేఖ రాసిన నేపథ్యంలో ఆయన మెయిల్ ద్వారా పంపిన సమాధానానికి షాకైంది. సంబంధం లేని ఓ సంస్థకు అప్పనంగా రూ.14 కోట్లు చెల్లించడం తప్పు అని సదరు మెయిల్ ద్వారా తెలుసుకున్న ఎన్‌హెచ్ అధికారులు చివరికి తలలు పట్టుకున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేయబోయే ల్యాంకో ట్రాన్స్‌మిషన్ హైటెన్షన్ టవర్ లైన్స్ యాజమాన్యం ఎవరన్న ప్రశ్నకు చిక్కుముడి వీడింది. ఈ విషయంపై సదరు సంస్థ.. జాతీయ రహదారుల సంస్థకు స్పష్టతనిచ్చింది.

జరిగింది ఇదీ..

కొండపల్లిలోని ల్యాంకో పవర్ ప్రాజెక్టు ఆర్థిక నష్టాలతో దివాలా తీసింది. దీనిపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో ఐపీ పిటిషన్ కూడా వేసింది. స్పందించిన జాతీయ లా ట్రిబ్యునల్.. ల్యాంకో పవర్ ప్రాజెక్టుకు రిజిస్టర్డ్ ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ అయిన పంకజ్ ధనూకా అనే వ్యక్తిని లిక్విడేటర్‌గా నియమించింది. ఇతని బాధ్యత ఏంటంటే.. ల్యాంకో పవర్ ప్రాజెక్టు యాజమాన్యం ఎవరెవరికి అప్పులు ఉందో తెలుసుకుని, కోర్టు ద్వారా వాటి ఆస్తులు అమ్మి, అప్పులు తీర్చడం. తమకు న్యాయం చేయాలని జక్కంపూడి, నైనవరం రైతులు హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో కోర్టు విచారణ సందర్భంగా ల్యాంకోకు లిక్విడేటర్ ఉన్న అంశం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం ఎప్పుడైతే తెరపైకి వచ్చిందో తాము తొందరపడ్డామని ఎన్‌హెచ్‌కు అర్థమైంది.

లిక్విడేటర్ సమాధానంతో స్పష్టత

ఎన్‌హెచ్ లేఖపై లిక్విడేటర్ పంకజ్ ధనూకా ఈ-మెయిల్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆయన రాసిన లేఖలోని అంశాలను పరిశీలిస్తే.. కొండపల్లి పవర్ ప్రాజెక్టు దివాలా తీసిన నేపథ్యంలో ఫేజ్-3లో భాగంగా తాము ల్యాంకో ట్రాన్స్‌మిషన్ టవర్ లైన్లను ఆక్షన్ వేశామని, మయన్మార్‌కు చెందిన ఎంసీఎం అనే కంపెనీ కొనుగోలు చేసిందన్నారు. ఆ కంపెనీ పూర్తి డబ్బులు చెల్లించలేదని, తమ మధ్య నెలకొన్న వివాదం కూడా ఎన్‌సీఎల్‌టీలో

మిగతా 6లో..



సిద్ధేంద్రయోగి నాట్యోత్సవాలు ప్రారంభం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

దుర్గగుడిలో పంచహారతులకు పరిమిత టికెట్లు

- 20 మంది భక్తులు, మరో ఐదుగురు వీవీఐపీలు, ప్రముఖులకే అనుమతి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : సిబ్బందికి ఈవో హెచ్చరిక

6లో

ఆంధ్రజ్యోతి



కార్ అండ్ బైక్ రేస్

ఫిబ్రవరి నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు	:	....
డోర్ నెంబరు	:	....
వీధి పేరు	:	....
గ్రామం / పట్టణం	:	....
మండలం	:	....
జిల్లా	:	....
పోస్టల్ పిన్‌కోడ్	:	....
ఫోన్ నంబర్	:	....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది ఫిబ్రవరి నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.

* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. 70/1-2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411604,
డి.జి.యం : 9885821929, బి.యం : 9985411234



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

- నిరాటంకంగా డయాలసిస్, నెఫ్రాలజిస్టు సేవలు
- సీకేడీ నివారణ, నియంత్రణపై సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ, వివిధ శాఖల సమన్వయంతో జనజాగృతి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధి నివారణ, నియంత్రణకు భవిష్యత్ కార్యాచరణపై కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 18న జీజీహెచ్‌లో క్రానిక్ కిడ్నీ డిసీజ్(సీకేడీ) కేసులపై నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై చర్చించారు.

కాడ్మియం, ఆర్సెనిక్ గుర్తింపునకు పరీక్షలు నిర్వహించాలి

పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సెనిక్ ఆనవాళ్లు ఉన్నాయా? అనేది నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నెఫ్రో టాక్సిక్ మెటల్ నిర్ధారణకు మట్టి పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఇళ్ల ఆవరణల్లో నీటి వనరుల నమూనాలను పరీక్షించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖకు సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే నవోదయం ద్వారా ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. నాటుసారాకు అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వాడకుం డా చూడడం కోసం ప్రచార సామగ్రిని, డిజిటల్ కంటెంట్‌ను రూపొందించాలని, కళాజాత ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాటంకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలని సూచించారు. డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీసీకేనాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సిహెచ్.నాగేశ్వరరావు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డాక్టర్ జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి పాల్గొన్నారు.

విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాది

ఆటోనగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవని, విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు చిన్నారులకు సమగ్ర నైపుణ్యాలను అందించాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. శనివారం మేరీస్ స్టెల్లా కాలేజీలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన లిటరసీ అండ్ న్యూమరసీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుపతమ్మ కల్యాణానికి పటిష్ఠ బందోబస్తు

- సీపీ ఎస్వీ రాజశేఖర్‌బాబు



సీపీ రాజశేఖర్‌బాబు దంపతులకు తిరుపతమ్మ చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ డిప్యూటీ కమిషనర్ కిషోర్‌కుమార్

పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఈనెల 11న జరగనున్న తిరుపతమ్మ అమ్మవారి కల్యాణాన్ని పురస్కరించుకొని 500 మంది పోలీస్ సిబ్బంది, 130 సీసీ కెమెరాలు, 8 డ్రోన్లను వినియోగించి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. సతీసమేతంగా శనివారం రాత్రి తిరుపతమ్మను ఆయన దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు, అర్చకుల ఆశీర్వచనం అనంతరం సీపీ దంపతులకు డిప్యూ టీ కమిషనర్ కిషోర్‌కుమార్ అమ్మ, స్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదా లు, చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆలయ పరిసరాలను, అమ్మవారి కల్యాణం జరిగే ప్రదేశాన్ని సీపీ పరిశీలించారు. కల్యాణం ఏర్పాట్ల ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎల్.రమ, ఈవో కిషోర్‌కుమార్‌లు సీపీకి వివరించారు. ఏసీపీ తిలక్, సీఐలు పి.వెంకటేశ్వర్లు, వై.వి.వి.ఎల్.నాయుడు, ఎస్సై ఎమ్ఎస్‌కే అర్జున పాల్గొన్నారు.

దుర్గగుడిలో పంచహారతులకు పరిమిత టికెట్లు

- 20 మంది సామాన్య భక్తులు, మరో ఐదుగురు వీవీఐపీలు, ప్రముఖులకే అనుమతి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి ఈవో రామచంద్రమోహన్ హెచ్చరిక

వన్‌టౌన్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యం సాయంత్రం వేళ నిర్వహించే పంచహారతుల కార్యక్రమంలో పాల్గొనే భక్తుల సంఖ్యకు ఈవో కె.రామచంద్రమోహన్ పరిమితి విధించారు. పంచహారతుల్లో పాల్గొనడం కోసం గురు, శుక్ర, ఆది, మంగళవారాలు, ఇతర పర్వదినాల్లో టికెట్లకు భారీగా డిమాండ్ ఉంటోంది. దీనికి తోడు వీవీఐపీలు, వీఐపీల తాకిడి కూడా ఎక్కువగా ఉంటోంది. ఒక్కోసారి వీవీఐపీలు పంచహారతులకు వస్తుండటంతో ఆలయం ఎదుట వారికి తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వలేకపోవడం, దీంతో వారంతా ఫిర్యాదులు చేయడం జరుగుతోంది. దేవస్థానం ప్రధాన ఆలయం ఎదుట, లోపల, తగినంత విశాలమైన స్థలం లేకపోవటంతో వచ్చిన భక్తులందరి నీ ఆ తక్కువ స్థలంలోనే సర్దుబాటు చేయాల్సి వస్తోంది. పంచహారతుల సమయంలో హారతులను నేరుగా చూడాలన్న ఉద్దేశ్యంతో కొంత మంది పోటీ పడుతూ ముందుకు జరగడంతో వెనక కూర్చున్న వీఐపీలు, ఇతర ప్రముఖులు, తమకు ప్రాధాన్యం ఇవ్వటం లేదంటూ, తమను ముందు కూర్చోబెట్టడం లేదంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో ఈవో కె.రామచంద్ర మోహన్ పంచహారతుల టికెట్లకు పరిమితి విధించారు. ప్రస్తుతం 30 నుంచి 35 టికెట్లను దేవస్థానం విక్రయిస్తోంది. దీనివల్ల రద్దీ బాగా ఉంటోంది. తాజాగా, సామాన్య భక్తులకు 20 టికెట్లను విక్రయించేలా ఈవో నిర్ణయం తీసుకున్నారు. మరో ఐదు టిక్కెట్లను వీవీఐపీలు, ఇతర ప్రముఖులకు కేటాయించేందుకు బ్లాక్ చేసి ఉంచుతారు. సీటింగ్ ముందు వరుసలో టాప్‌మోస్ట్ వీఐపీలు, తర్వాత వరుసలో ప్రొటోకాల్ ప్రజాప్రతినిధులు, ఆ తర్వాత సామాన్య భక్తులకు ప్రాధా న్యం ఇస్తారు. పంచహారతులకు హాజరయ్యే వారిని ఆలయం వెనుక పక్క ఉన్న క్యూ ద్వారా లోపలకు తీసుకొస్తారు. దక్షిణం వైపు ఉన్న ప్రస్తుత ద్వారం నుంచి ఎవరినీ అనుమతించరు. టాప్‌మోస్ట్ ప్రముఖులను దక్షిణ ద్వారం గుండా అనుమతిస్తారు. ఈ నిర్ణయాలను ఆలయ అధికారులకు, సంబంధిత విధులు నిర్వహించేవారికి ఈవో రామచంద్ర మోహన్ తెలియజేశారు. ఎవరైనా ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేశారు.



పూర్వరంగం అంశంలో కూచిపూడి నాట్య కళామండలి విద్యార్థుల అభినయం

సిద్ధేంద్ర యోగి నాట్యోత్సవాలు ప్రారంభం

కూచిపూడి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత కూచిపూడి నాట్య కళామండలి ఆధ్వర్యంలో సిద్ధేంద్ర యోగి జయంతి నాట్యోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సిద్ధేంద్ర యోగికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. సిద్ధేంద్ర కళావేదికపై కళాకారులు ప్రదర్శించిన నాట్యాంశాలు ఆహుతులను అలరించాయి. అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి విద్యార్థులుకూచిపూడి నాట్యంలో పూర్వరంగం అంశాన్ని ప్రదర్శించి నాట్యాంశాలకు శ్రీకారం చుట్టారు. విశాఖపట్నానికి చెందిన నాట్య సన్నిధాలయ విద్యార్థులు రాజసాగి నేతృత్వంలో ప్రదర్శించిన అంశాలు రంజింపచేశాయి. నిర్వాహకులు పసుమర్తి మృత్యుంజయ శర్మ, హరనాథ శాస్త్రిలు అతిథులు, కళాకారులను సత్కరించారు. ప్రముఖ నాట్యాచార్యుడు డాక్టర్ వేదాంతం రాధే శ్యామ్, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



దీక్షితులు, సృష్టినిధుల యుగళ నర్తనం



సంబరాలు జరుపుకొంటున్న బీజేపీ శ్రేణులు

బీజేపీ విజయోత్సవాలు

డిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో నగరంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నాయి. ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. - విజయవాడ



మిఠాయిలు పంచుకుంటున్న బీజేపీ నాయకులు అడ్డూరి శ్రీరాం, బాజీ తదితరులు

కన్నులపండువగా శ్రీకృష్ణ సహిత మహాగణపతి విగ్రహ వాయు ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన శ్రీకృష్ణ విగ్రహం

నందిగామ రూరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కొణతమాత్మకూరులో వేజెండ్ల కోటయ్య సహిత భక్తాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని నూతన ధ్యాన మందిరంలో శ్రీకృష్ణ సహిత మహాగణపతి విగ్రహ వాయు ప్రతిష్ఠా మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. ఉత్సవ కమి టీ ఆధ్వర్యంలో అర్చకుడు దాములూరి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణ నడుమ ప్రతిష్ఠ, మూల మంత్రహోమాలు, పూర్ణాహుతి పూజలు, లక్ష్మీనారాయణ శాంతి కల్యాణాన్ని నిర్వహించారు. భారీ అన్నసంతర్పణ నిర్వహించారు.

హాజరైన ప్రముఖులు

జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు, తెలంగాణ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ వెంకటరాజేష్, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తాతినేని యోగానందం, రాష్ట్ర సచివాలయం డిప్యూటీ సెక్రటరీ రామసుబ్బయ్య, రఘురాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ఆనందరావు, నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొని పూజలు చేశారు. వీరికి ఉత్సవ కమిటీ సభ్యులు మేడా రాధాకృష్ణ, జవ్వాజి భాస్కరరావు, వేజెండ్ల అర్జునరావు, మన్నేపల్లి వినయ్, మువ్వా రామారావు, సర్పంచ్ మేడా కోటేశ్వరరావులు స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు అందించారు. స్పెషల్ గ్రేడ్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ వేజెండ్ల రవీంద్ర బాబు రామాయణ గ్రంథాలను అందజేశారు.

వీరమ్మ తిరునాళ్లు ప్రారంభం

- సారె సమర్పించిన పట్టణ పోలీసులు
- అమ్మవారిని పల్లకీలో కూర్చుండబెట్టిన మంత్రి కొలుసు పార్థసారథి
- ఎదురుగండ దీపాలు, తిరుగండ దీపాలతో తరలివచ్చిన భక్తజనం



వీరమ్మతల్లికి పసుపుకుంకుమ, సారె సమర్పించేందుకు వెళుతున్న పట్టణ ఎస్సై విశ్వనాథ్ దంపతులు, సీఐ రామారావు

ఉయ్యూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వీరమ్మ తల్లి తిరునాళ్ల అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ఉయ్యూరు పట్టణ పోలీసులు సంప్రదాయ బద్ధంగా పసుపు కుంకుమలతో సారెను సమర్పించారు. ఏటా తిరునాళ్ల మొదటి రోజున అమ్మవారికి పట్టణ పోలీసులు పసుపుకుంకుమ, సారె సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఎస్సై విశ్వనాథ్ దంపతులు స్టేషన్ ఆవరణ లో పూజలు చేసి మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ సీఐ రామారావు, సిబ్బందితో కలిసి వేడుకగా వెళ్లి అమ్మవారికి పసుపుకుంకుమ, సారె సమర్పించారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారా యణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని మంత్రి సారథి తీసుకువచ్చి పల్లకీలో కూర్చుండబెట్టారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ వేలాది మంది ఎదురుగండ దీపాలు అందుకుని, తిరుగండ దీపాల భక్తులు వెంటరాగా, అమ్మవారు ఊరేగింపుగా బయలుదేరారు. అమ్మవారికి గండదీపాలు ఇచ్చేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో పట్టణం జనసంద్రంగా మారింది. రాత్రంతా పట్టణంలో ఊరేగి ఆదివారం ఊయల ఉత్సవం జరుపుని సాయంత్రం ప్రధాన రహదారిపై ఉన్న ప్రధాన ఆలయానికి చేరుకుని తిరునాళ్లలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 15 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పీజీ.. గజిబిజీ

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వాసుపత్రిలో ఉన్న క్యాంటీన్ రాత్రి 9 గంటలకే మూసేస్తున్నారు. అత్యవసర విభాగాల్లో వైద్య సేవలు పొందుతున్న రోగిని వదిలి బయటకు వెళ్తే, ఆ తర్వాత ఏమైనా జరిగితే.. రోగి బంధువులు తమపై దౌర్జన్యానికి దిగే అవకాశం ఉందని భోజనాలు సైతం మానేసి వారు విధులు నిర్వహిస్తున్నారు. పుస్తకాలు తీసే సమయం కానీ, పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం కానీ ఉండట్లేదని పీజీ విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ధైర్యంచేసి బాధను బయటకు చెప్పుకొంటే ఎదురయ్యే సమస్యలను గుర్తు చేసుకుని మౌనంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, పీజీ విద్యార్థులపై పనిభారం తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

నగరంలో నిత్య పెళ్లికొడుకు

(5వ పేజీ తరువాయి)

సంబంధించిన పత్రాలను చూపించమని అడగడంతో మరింతగా వేధించడం మొదలుపెట్టాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జ్యూస్‌లో గర్భం పోయే మాత్రలు కలిపి ఇవ్వడంతో తనకు అబార్షన్ అయినట్టు తెలిపారు. దీనిపై అజిత్ సింగ్‌నగర్ పోలీసులు ఐపీసీ 498(ఎ), 313, 323, 506, 495 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని, ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా, రమేశ్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌ను కొట్టేశారని, బాధితురాలు కొన్ని ఆధారాలను విచారణ కోసం సమర్పించాల్సి ఉందని చెప్పారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- గన్నవరం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలి
- మహాకుంభమేళాలో గంగమ్మకు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పూజలు
- మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి పవిత్ర స్నానం



పవిత్ర గంగా స్నానం ఆచరిస్తున్న ప్రభుత్వ విప్, యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి కొల్లు రవీంద్ర

గన్నవరం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్లాలని మహాకుంభమేళాలో గంగమ్మకు పూజలు చేశానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో ఆయన మంత్రి కొల్లు రవీంద్ర, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, టీడీపీ సీనియర్ నాయకులు చేరుకూరి వసంత కుమార్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బాలకృష్ణ గురూజీలతో కలిసి పవిత్ర గంగా స్నానం ఆచరించారు. ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని మర్యాదకపూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. ఇంద్రసేనారెడ్డిని సన్మానించారు.

సంగీత కళాశాలకు తోడ్పాటు

- మంత్రి దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని



సంగీత కళాశాలను సందర్శిస్తున్న మంత్రి దుర్గేష్, ఏపీ సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ చైర్మన్ తేజస్వి

విజయవాడ కల్చరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని శనివారం సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి రాజమండ్రిలోని విజయ శంకర ప్రభుత్వ సంగీత కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై కళాశాల పరిస్థితుల గురించి తెలుసుకొన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై కళాశాలలో అందుబాటులో వున్న సౌకర్యాలు, తాము ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి ప్రతిభను పెంపొందించేందుకు అవసరమైన మార్గదర్శకంపై చర్చించారు. తేజస్విని కళాశాలలోని వాయిద్య పరికరాల స్థితిని పరిశీలించి, వాటి మెరుగుదల కోసం తగిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. సాంస్కృతిక శాఖ ద్వారా అవసరమైన మద్దతును అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఎన్‌హెచ్‌కు షాక్

(5వ పేజీ తరువాయి)

నడుస్తోందన్నారు. ఎంసీఎం కంపెనీకి, రాధా సంస్థకు సంబంధం లేదని స్పష్టతనిచ్చారు. దీంతో పాటు తాము ఎక్కడా కూడా ల్యాంకో ట్రాన్స్‌మిషన్ టవర్ల లైన్ షిఫ్టింగ్‌కు అనుమతి ఇవ్వలేదని, వారికి డబ్బులు చెల్లిస్తే తమకు బాధ్యత లేదన్నారు. తమ అనుమతితో లేకుండా జరిగిన చర్యలకు చట్టపరమైన చిక్కులను కూడా చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఎన్‌హెచ్ ఏం చేసిందంటే..

విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో పవర్‌లైన్స్ అలైన్‌మెంట్ మార్పునకు ఎప్పుడో మూతపడిన ప్రాజెక్టుకు ఎన్‌హెచ్ అప్పట్లో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు.. సూపర్ వైజేషన్ చార్జీలు రూ.35 లక్షలు, హైటెన్షన్ విద్యుత్ తీగలకు విద్యుత్ అంతరాయం పేరుతో రూ.14 కోట్లు ల్యాంకోను టేకోవర్ చేసుకున్నట్టుగా చెప్పుకొంటున్న రాధా వాసవీ అసెట్స్ అనే సంస్థకు చెల్లించింది. ఈ అంశం వివాదాస్పదమైంది. దీనిపై రైతులు హైకోర్టుతో పాటు జాతీయ స్థాయిలో ఫిర్యాదు చేశారు. వీటిపై కోర్టు విచారణలు, కేంద్ర విజిలెన్స్ బృందం విచారణ నేపథ్యంలో జాతీయ రహదారుల సంస్థ.. ల్యాంకో పవర్‌లైన్స్‌కు యాజమాన్య ధ్రువీకరణ కోసం లిక్విడేటర్‌కు లేఖ రాసింది.

ఏసీ, సోలార్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ

ఉంగుటూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ నైపుణ్య శిక్షణా కేంద్రంలో, నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పించే పలు వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఈ నెల 12నుంచి ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఏసీ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ పొందేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. వివరాలకు 966642 2627(ఎలక్ట్రీషియన్), 9492787399(ఏసీ టెక్నీషియన్), 8309031720(సోలార్ టెక్నీషియన్), నెంబర్లలో సంప్రదించాలని దీపా వెంకట్ పేర్కొన్నారు.

రోబో దివ్యాన్ష హల్‌చల్

- ఏఐ హ్యాకథాన్-2025లో అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం..విశాఖ 'అవంతి' విద్యార్థుల ప్రతిభ



ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్న రోబో దివ్యాన్ష్

పెనమలూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వ హించిన ఏఐ హ్యాకథాన్-2025 శుక్రవారం ముగిసింది. కార్యక్రమంలో దివ్యాన్ష్ అనే రోబో హల్‌చల్ చేసింది. విశాఖ అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గణేష్, సురేష్ నెల రోజులు కష్టపడి దీనిని తయారు చేశారు. ఎవరు ఏప్రశ్న అడిగినా తొట్రుపడకుండా సమాధానాలిచ్చింది.

ఎన్టీఆర్, కలాం దిగివచ్చిన వేళ..



ఏఐ మేధస్సుతో సృష్టించిన దివగంత ఎన్టీఆర్, అబ్దుల్ కలాం

ఏఐ హ్యాకథాన్-2025లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో దివంగత ఎన్టీఆర్, డాక్టర్ అబ్దుల్ కలాంలను కృత్రిమ మేధ భూమిమీద సాక్షాత్కరింపజేసింది. వీఆర్ సిద్ధార్థ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి వారిద్దరూ మాట్లాడారు. సీఎస్ఈ నాలుగో ఏడాది చదువుతున్న వివేక్, శ్రీహర్ష, అనిరుథ్, చాణక్య, ఇండియన్ సర్వర్స్ సంస్థ నెల రోజులు కష్టపడి తయారు చేశారు. ఈ ఆర్టికల్ అందరినీ ఆకర్షించింది. ఎన్టీఆర్, అబ్దుల్ కలాంల వందలాది చిత్రాలను విద్యార్థులు సేకరించి ఏఐ మోడల్‌లో తయారు చేశారు. మాటలను మిమిక్రీ చేసి ఆగ్యుమెంటెడ్ రియాలిటీ, ఏఐ సాయంతో ఎన్టీఆర్, అబ్దుల్ కలాంలు మాట్లాడినట్లుగా సృష్టించారు.

వైసీపీ.. ఓ 420 పార్టీ

- జగన్ డిస్ట్రక్టర్.. చంద్రబాబు కనస్ట్రక్టర్: ఉండవల్లి శ్రీదేవి



మాట్లాడుతున్న మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వైసీపీ..ఓ 420 పార్టీ అని ఆ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిస్ట్రక్టర్ అని సీఎం చంద్రబాబు కనస్ట్రక్టర్ అని మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్(రాజా) గెలుపును కాంక్షిస్తూ కొండపల్లి మున్సిపల్ టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.

అమరావతి రోడ్లపై కంకర కొట్టేసిన పార్టీ

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వేదిక కూల్చి ఆరు నెలల్లో మూడు రాజధానుల ఆట మొదలు పెట్టిన జగన్ వల్ల ఎమ్మెల్యేగా బయటకు రాలేకపోయానని శ్రీదేవి తెలిపారు. రోడ్లపై పోసిన కంకర కూడా కొట్టేసిన పార్టీ వైసీపీ అని దుయ్యబటారు. నందిగం సురేష్ అనే 420ని పెంచిపోషించి ప్రజా రాజధాని అమరావతిలో ఒక్క సీసీ రోడ్డు వేయకుండా లైటు వేయకుండా అనేక ఇబ్బందులకు జగన్ గురి చేశాడన్నారు. దళిత నేతగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నానన్నారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజాకు తొలి ప్రాధాన్య ఓటు వేసి, అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. దారునాయక్, చెన్నుబోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, చనమోలు నారాయణ, చుట్టుకుదురు వాసు, మైలా సైదులు, అఫ్సర్ పాల్గొన్నారు.



వధూవరులకు శుభాకాంక్షలు చెబుతున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

కాంగ్రెస్ నేత మొవ్వ మోహనరావు కుమారుడి వివాహానికి షర్మిల

ఉయ్యూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆకునూరు సమీపాన అక్కినేని కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొవ్వ మోహనరావు కుమారుడు వివాహానికి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ధనేకుల మురళీమోహన్‌రావు, నరసింహారావు స్వాగతం పలికారు.

10న మద్యం దుకాణాల లాటరీ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లాలో గీత కులాల వారికి కేటాయించిన 12 మద్యం దుకాణాలను ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ సమావేశపు హాలులో లాటరీ తీయనున్నట్టు ఎక్సైజ్ అధికారి భార్గవ్ పేర్కొన్నారు. గౌడ్స్ కులానికి 3, గౌడ కులానికి 8, శెట్టిబలిజ కులానికి 1 షాపు కేటాయించామన్నారు. దరఖాస్తులను లాటరీ తీసి షాపులు కేటాయిస్తామన్నారు. వివరాలకు 99636 04239కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110,119, 130
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

ప్రాంగణ ఎంపికల్లో 10 మందికి ఉద్యోగార్హత

లబ్బీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నలంద కళాశాలలో నివాబూపా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రాంగణ నియామకాలు జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. ఈ ఎంపికలలో 90మంది పాల్గొనగా 10మంది విద్యార్థులు ఉద్యోగార్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను నలంద విద్యాసంస్థల చైర్మన్ ఎ.విజయబాబు అభినందించారు. నివాబుపా హెల్త్ ఇన్సూరెన్స్ జనరల్ మేనేజర్ అనిర్బాన్ మండల్, రీజనల్ సేల్స్ మేనేజర్ బి.వెంకటేశ్వరరావు, అంబటి చిన్నారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.చంద్రగిరి పాల్గొన్నారు.

విద్యార్థినికి గద్దె ఫౌండేషన్ ఆర్థికసాయం

లబ్బీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక జార్జిపేటకు చెందిన విద్యార్థినికి గద్దె ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. గద్దె క్రాంతి కుమార్ శనివారం జార్జీపేటలోని విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫెలోషిప్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఆటోనగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ మెస్సియ ఫెలోషిప్ ఆవరణలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెస్సియ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ సజ్జా రత్నకుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో పలు ప్రముఖ హాస్పిటల్స్ వైద్యబృందం గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, దంత, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పల్మనాలజీ, గ్యాస్ట్రో, చెవి, ముక్కు, నరాలు, బీపీ, షుగర్,ఈసీజీ, అల్ట్రాసౌండ్, ఎకో, బీఎండీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మెస్సియ ఫెలోషిప్ వైస్‌చైర్మన్ సజ్జా జ్యోతి వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.



సిటీ సివిల్ కోర్టులో.. లిఫ్ట్‌తో అగచాట్లు

● నూతన బిల్డింగ్‌లో కక్షిదారులకు తప్పని ఇక్కట్లు ● కోర్టు హాళ్లకు చేరుకునేందుకు న్యాయవాదుల హడావిడి



సిటీ సివిల్ కోర్టు నూతన బిల్డింగ్‌లోని లిఫ్ట్ వద్ద బారులు తీరిన న్యాయవాదులు, కక్షిదారులు

(విజయవాడ లీగల్, ఆంధ్రజ్యోతి) : సిటీ సివిల్ కోర్టులోని కొత్త బిల్డింగ్‌లో ప్రస్తుతం వాడుకలో వున్న రెండు లిఫ్టుల్లో ఒకదానినే న్యాయవాదులు, కక్షిదారులు ఉపయోగించడంతో పడమర వైపు లిఫ్ట్ వద్ద రద్దీ ఎక్కువగా వుంటోంది. తూర్పు వైపు లిఫ్ట్‌ను కొందరు మాత్రమే ఉపయోగించడంతో ఆ భారం పడమర వైపు లిఫ్ట్‌పై పడుతోంది. 8అంతస్థుల నూతన బిల్డింగ్‌లో 4 నుంచి 8 అంతస్థులోని కోర్టుల్లోకి వెళ్లే న్యాయవాదులు, కక్షిదారులు సాధారణంగా లిఫ్ట్‌నే ఆశ్రయిస్తుంటారు. అందరూ ఒకేసారి రావడంతో రద్దీ ఎక్కువగా ఉంటోంది. కొద్దిరోజుల క్రితం ఓ న్యాయవాది 8వ అంతస్థులోని కోర్టు హాలుకు మెట్లమీద పరిగెత్తుకుంటూ వెళ్లి సొమ్మసిల్లి పడిపోవడంతో తోటి న్యాయవాదులు అంబులెన్సులో ఆస్పత్రికి తరలించిన సంఘటనలున్నాయి. దాంతో లిఫ్ట్‌ల వద్ద న్యాయవాదులు, కక్షిదారులకు ఘర్షణలు జరిగి పోలీసు స్టేషన్‌కు వెళ్లిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.

వర్చువల్ విధానం అమలు చేయాలి..

అన్ని న్యాయస్థానాల్లో వర్చువల్ విధానం అమలు చేస్తే న్యాయవాదులు, కక్షిదారులపై ఒత్తిడి తగ్గుతుంది. ఉదయం 10.30 గంటలకల్లా కోర్టు హాలులోకి చేరుకోవాలనే కంగారులో లిఫ్ట్ వద్ద రద్దీతో తోపులాట, ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. కక్షిదారులు లేటుగా వెళ్తే వారెంట్లు, న్యాయవాదులు లేటుగా వెళ్తే వారికి వ్యతిరేకమైన ఉత్తర్వులు వస్తాయన్న కంగారుతో యుద్ధ వాతావరణ దర్శనమిస్తోంది.

ఇలా చేస్తే మేలేమో..

ఈ ఘర్షణలు, ఆందోళనలు నియంత్రించడానికి సమయపాలనతో పాటు సమన్వయం కూడా అవసరం. అందరూ తూర్పు వైపు లిఫ్ట్‌ను కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్న విషయాన్ని కక్షిదారులకు న్యాయవాదులు తెలియజేయాలి.

వర్చువల్‌తో రద్దీని తగ్గించొచ్చు..



అన్నీ న్యాయస్థానాల్లో వర్చువల్ విధానాన్ని అమలుచేస్తే రద్దీని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. వాయిదా అడిగేందుకు వచ్చే న్యాయవాదులు, కక్షిదారులు కోర్టుకు వచ్చే పనిలేకుండానే వర్చువల్ హాజరుతో సరిపోతుంది. దాంతో న్యాయ వాదులు ఆకేసు విచారణ జరిగే సమయానికి (12 గంటల తర్వాత) కోర్టుకు హాజరయ్యే అవగాశం వుంటుంది. కాజ్‌లిస్ట్, డిస్‌ప్లే బోర్డు ఆన్‌లైన్‌లో ఏర్పాటుతో ఉదయం పూట కక్షిదారులు, న్యాయవాదులు రద్దీ తగ్గుతుంది.

- జయప్రకాష్, సీనియర్ న్యాయవాది

లిఫ్ట్‌లన్నీ వాడుకలోకి తేవాలి..



సివిల్ కోర్టులో తూర్పు, పడమర వైపు లిఫ్ట్‌లు వాడుకలో ఉన్నాయి. మధ్యలో ఉన్న లిఫ్ట్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. న్యాయవాదులు, కక్షిదారుల్లో చాలా మంది పడమర లిఫ్ట్‌నే వాడేందుకు వెళ్తుండటంతో రద్దీ వుంటోంది. నిర్మాణంలో లిఫ్ట్‌ను త్వరగా వాడుకలోకి తీసుకువస్తే రద్దీని తగ్గించొచ్చు.

- ఏడుకొండలు, సీనియర్ న్యాయవాది

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

మహిళా శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి కృష్ణా మాజీ పీడీ సుహాసిని



మాట్లాడుతున్న మహిళా శిశు సంక్షేమ శాఖ మాజీ పీడీ సుహాసిని

మొగల్రాజపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): సమాజం, ఇల్లు బాగుండా లంటే ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ పీడీ కె. సుహాసిని తెలిపారు. జనశిక్షణా చైర్‌పర్సన్ డాక్టర్ నాగళ్ల విద్యా ఖన్నా ఆధ్వర్యంలో మొగల్రా జపురం మధుహాలులో ఏర్పాటు చేసిన మహిళా ఉత్సవ్ కార్యక్రమాన్ని ఆమె శనివారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనశిక్షణా సంస్థాన్ మహిళా ఉత్సవ్ ఏర్పాటు చేసి మహిళ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మరో ముఖ్య అతిథి ఇన్నర్ వీల్ క్లబ్ విజయవాడ దివస్ అధ్యక్షురాలు వై. స్వరూపరాణి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి మహిళా ఉపయోగించుకోవాలని చెప్పారు. డైరెక్టర్ ఏ.పూర్ణిమ అధ్యక్షత వహించారు.

ఎంఎస్‌ఎంఈ రుణాలపై అవగాహన కల్పించాలి



కేంద్రమంత్రిని కలిసిన సువర్ణరాజు

ధర్నాచౌక్,ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్‌ఎంఈ ద్వారా లబ్ధి పొందే రుణాల పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని హిందుస్థాన్ అవామ్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు కోరారు. ఈ మేరకు ఢిల్లీలో శనివారం ఎంఎస్‌ఎంఈ కేంద్రమంత్రి జతిన్‌రామ్ మాన్జీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో వేర్వేరుగా జేడీని నియమించాలన్నారు. పాలన సౌలభ్యం కోసం విజయవాడ, తిరుపతిలో అదనంగా అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్, ప్రధానకార్యదర్శి కొలిమి రఫీఖ్, టీడీపీ నేత బోనమల ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



12న పీబీ సిద్ధార్థలో సియెన్షియా



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తదితరులు

మొగల్రాజపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వృక్షాలకు, జంతువులకు సంబంధించి శాస్త్ర విజ్ఞానాన్ని యువతలో వ్యాప్తి చేయడానికి సియెన్షియా పేరుతో జంతు వృక్ష జీవ సాంకేతిక శాస్త్ర విభాగాల మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నామని పీబీ సిద్ధార్థ ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో క్విజ్, పీపీటీ, పోస్టర్ ప్రజంటేషన్, అరుదైన జీవజాల సమాచార ప్రదర్శన ఉంటాయని చెప్పారు. కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల నుంచి డిగ్రీకళాశాల విద్యార్థులు ఈ పోటీలకు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజేష్ జంపాల, సీయెన్షియా కో కన్వీనర్ డాక్టర్ సాంబనాయక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె

భారతీనగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మురుగునీటి సమస్య పరిష్కారానికే పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. శనివారం తూర్పు పరిధిలోని 3వ డివిజన్ కరెన్సీనగర్‌లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించారు. కాలనీలోని వివేకానంద పార్కును, అక్కడ ఏర్పాటు చేసిన జిమ్‌ను పరిశీలించారు. 3వ డివిజన్‌కు చెందిన కేతినేని రత్నాకర్ అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం లక్షరూపాయలను విరాళంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు అందజేశారు. టీడీపీ యాప్ ద్వారా గద్దె రమేష్ లక్షరూపాయలను చెల్లించి టీడీపీ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకున్నారు. రత్నాకర్, గద్దె రమేష్‌లను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఈ డివిజన్‌లో ప్రధానమైన మురుగునీటి సమస్య పరిష్కారానికి 2014-19 లో రూ.500కోట్లు మంజూరు చేయించామన్నారు. రూ.200కోట్లతో పనులు కూడా చేపట్టామని, కొన్ని ప్రాంతాల్లో పనులు జరిగాయని అన్నారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను నిలుపుదల చేసిందన్నారు. సీఆర్‌డీఏ నుంచి ప్రత్యేకంగా రూ.100కోట్లు కేటాయించి సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చెప్పారని ఎమ్మెల్యే గద్దె అన్నారు. కరెన్సీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగల కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు మురళీ కృష్ణ, తూమాటి ప్రేమనాథ్, తాడి బాబూరావు, కేతినేని రత్నాకర్‌రావు, గొల్లపల్లి నారాయణరావు, బాయినబాబ్జీ, తిరుమల విశ్వేశ్వరరావు, బండి కోమలి, కోలవరపు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం

మీ సమీపంలోని స్థానిక సమస్యలను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?
అయితే ఆ సమస్యను ఒక ఫొటో తీసి చిన్న క్యాప్షన్‌తో మాకు పంపండి. దానిని పరిష్కరించేలా ఆంధ్రజ్యోతి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.
మీరు పంపే సమస్య వ్యక్తిగతమైనది కాకూడదు.
పది మందికి, మీ ప్రాంత వాసులందరి సమస్య అయి ఉండాలి.
మీరు పంపాల్సిన వాట్సప్ నెంబరు
9985411602
సమయం : ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పంపాలి



● 3వ డివిజన్ నాగార్జుననగర్ కాలనీ మెయిన్ రోడ్డులోని మయూరి గ్రానైట్ సమీపంలో అంతర్గత తొమ్మిదో రోడ్లో చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇవి రోజులు తరబడి నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుర్వాసన వస్తుంది: సుబ్బయ్య, స్థానికుడు

నాగార్జున నగర్ కాలనీ తొమ్మిదో రోడ్డులో గత కొద్ది రోజుల నుంచి చెత్త పేరుకుపోయింది. దానిని తొలిగించకపోవడంతో నిల్వ ఉండి దుర్వాసన వస్తుంది. సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం.

సిబ్బందిని పంపి తొలగిస్తాం

నాగార్జున నగర్, మెయిన్, 9వ రోడ్లో పేరుకుపోయిన చెత్తను, వెంటనే సిబ్బందిని పంపించి తొలిగిస్తాం.

ఆంటోని, శానిటరీ ఇన్‌స్పెక్టర్

అందుబాటులోకి శాంపిల్ బిల్డింగ్



వంటలు వండుకునే ప్రాంతం

(రాణిగారితోట, ఆంధ్రజ్యోతి)

రాణిగారితోట 17వ డివిజన్‌లో ఉన్న శాంపిల్ బిల్డింగ్ అభివృద్ధి పనులను అధికారులు పూర్తి చేశారు. రాణిగారితోట 17వ డివిజన్‌లో ఉన్న శాంపిల్ బిల్డింగ్ స్థానికులకు శుభాకార్యాలు నిర్వహించుకోవడానికి ఎంతో అనువుగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోవడంతో పాటు అరకొరగా ఉండడంతో స్థానిక డివిజన్ అధ్యక్షురాలు రాయి రంగమ్మ సమస్యను 'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో శాంపిల్ బిల్డింగ్ లో పనులను అధికారులు పూర్తిచేశారు.

అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



రాయి రంగమ్మ (డివిజన్ అధ్యక్షురాలు)

శాంపిల్ బిల్డింగ్‌లో పనులు పూర్తి కావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు. ఇంకా ఇక్కడ ప్రహరిపై రక్షణ కంచె, సీసీ కెమెరాలు, బయట షెడ్డులో లైట్లు, ఫ్యాన్లు, మోటారు మరమ్మతులు, వాష్ బెసిన్‌లు, గ్రీనరీ అవసరత ఉంది. వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరతాం.

రంగమ్మ వల్లే పనులు పూర్తి

మహేష్ (డివిజన్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు)

డివిజన్ అధ్యక్షురాలు శాంపిల్ బిల్డింగ్ విషయాన్ని ఆంధ్రజ్యోతితో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. స్థానికులకు ఈ భవనం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

విజయవాడ, ఎనికేపాడు నేషనల్ హైవే దగ్గరలో జ్ఞానశ్రీ రెసిడెన్సీ నందు, ఫస్ట్ ఫ్లోర్, సింగిల్ బెడ్ రూమ్, పడమర ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర. సెల్ నెం : 97051 01139
AJB - 225729

New 3 BHK, 1800 sq.ft, ready to occupy, deluxe flats with full wood work and aminities near to mahanadu road HT line road. & 94405 28023
AJB- 462

PLOT FOR SALE

విజయవాడ, చుట్టుగుంట, ఏలూరు రోడ్, రామ్‌కార్ షోరూం వెనుక పడమర ఫేస్ 40 అడుగుల రోడ్‌లో 800 చ.గ.లు అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్:92464 74697
AJB- 225622

LAND FOR SALE

కానూరులో 750 చ.గజాలు, కృష్ణలంకలో కమర్షియల్ స్థలం 900 చ.గజాలు, సిద్దార్థ కాలేజి దగ్గర 266 చ.గజాల స్థలాలు అమ్మకానికి కలవు. & 92464 77699
AJB- 225786

HOUSE FOR SALE

ప్రసాదంపాడులో 56 చ.గ. స్థలములో G+2 బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు, 28000/- అద్దె వచ్చు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. రేటు : 55 లక్షలు. సెల్ : 76720 94576
AJB - 119

VEHICLES FOR SALE

TATA MOTORS FINANCE USED VEHICLES YARD AUCTION AT VIVEK STOCK YARD, PRASADAMPADU, VIJAYAWADA ON 10/02/2025. VEHICLES DETAILS: TATA ACE/ EICHER/ INTRA V30/ V50/ LORRY'S FOR DETAILS: 91336 04568, 98858 43173. Bidkaro.net Team.
AJB- 161

PROPERTY TO RENT

H G+3 Commercial hospital (11000 sft) building for rent near old bus stand ELURU 9848112379, 81067 99778
AJH›1510

TOURS AND TRAVELS

H మహాకుంభమేళా 18/02 (ట్రైన్) 6 రో. 15,500 & ప్రయాగ్‌రాజ్, అయోధ్య కాశి నేపాల్ 24/02 స్లీపర్ బస్సు 14 రో, 39000/- టిఫిన్ + భోజనం + వసతితో హ టూర్స్: 6304230161 / 9493652100
AJH›003018

TO-LET COMMERCIAL

విజయవాడ, అరండల్‌పేటలో మసీదు లైన్, ఏలూరు రోడ్డు, మసీదు ఎదురు ఇల్లు. 2 రూమ్స్ + 200 Sft. కమర్షియల్ రెంట్ 7000/- (ఏడు వేల రూపాయలు) అద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. సెల్ నెం. : 91212 61589
AJB - 225960

పాతనోట్లు మార్చబడును

చినిగిన నోట్లు, మాసిన నోట్లు మార్చబడును. కొత్తపేట, కుమ్మరవీధి, నెహ్రూచౌక్, గణపతిరావు రోడ్డు, విజయవాడ-1. సంప్రదించండి : & 630 333 2014
AJB- 225785

LOANS

అన్ని వర్గాల వారికి అన్ని రకాల Loans తక్కువ వడ్డీకి ఇప్పించబడును. Banking / NBFC / Pvt Finance కలదు. No income proof & 89852 60485
AJB- 225959

ఫర్నిచర్స్ అమ్మకం

సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. & 99661 09136
AJB - 225698

REAL ESTATE

VJA, బందరురోడ్డు, RERA, CRDA, LP. No. 21/2024, రామవరప్పాడు 62/24, నున్న 70/23, గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ & హౌసెస్, విల్లాలు బ్యాంక్ లోన్ & స్పాట్ రి.జి. : 94405 83810, 97054 33765
AJB - 225728

2 గుంటూరు సిటీ గోరంట్ల, అంజలి, కల్పతరువు, GPR, చలపతి, జనచైతన్య మా ప్రత్యేకత, లాం, వెనిగండ్ల, అగతవరపాడు, రెడ్డిపాలెం, పెదకాకాని, ఫ్లాట్స్ అ॥, కొ॥, సంప్ర॥ 9951067888.
AJG-210267

2 కాజలో CRDA & RERA అప్రూవల్ కలిగిన వెంచర్‌లో ఓపెన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు Bank Loan కలదు. Cell No: 9949113998.
AJG-210357

అద్దెకు

2 గుంటూరు, R.T.C. బస్టాండ్ మెయిన్ గేటు ఎదురు అన్ని వసతులతో రన్నింగ్ చేసుకొనుటకు అనువైన హోటల్ సరోవర్ రెస్టారెంట్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 98485 85469.
AJG-204373

REPAIRS

LED, LCD TV లు LG, Samasung, Sony, MI మొదలగు అన్ని కంపెనీలు ఓరిజినల్ స్పేర్ పార్ట్స్‌తో మీఇంటి వద్దనే రిపేరు చేయబడును. & 95055 57781
AJB- 225781

కృత్రిమ అవయవములు

నవయుగ ట్రస్ట్ కృత్రిమ అవయవములు అమర్చబడును. మోకాలి క్రింద - 6000/-, మోకాలి పైన - 20,000/- ది. 01-02-2025 నుండి రిజిస్ట్రేషన్ చేయబడును. సంప్రదించండి. డాక్టర్ జి. వెంకట్రావు, 2వ లైన్, సుబ్బారావు కాలనీ, భారతీనగర్, విజయవాడ-520008. సెల్ : 76800 24648
AJB - 225776

WANTED

Axis Max సంస్థలో P/F టైమ్‌గా పనిచేయుటకు రిటైర్డ్, VRS రియల్ ఎస్టేట్, బిజినెస్ మెన్, CA's & హౌస్ వైఫ్స్ కావలెను. వ: 35-65 సం.లు Q. ఇంటర్ + & 98850 48306, 63048 75113
AJB- 492

ప్రముఖ సంస్థ నందు 12 గంటల డ్యూటీకి అనుభవం గల స్త్రీ, పురుషులు సెక్యూరిటీ గార్డ్స్‌గా కావలెను. మంచి జీతం. సంప్ర: 63002 05484, 95052 01569
AJB- 830

శ్రీ సాయి వీల్ టైర్స్ MRF షోరూమ్, విజయవాడ నందు పనిచేయుటకు Tally లో అనుభవం గల అకౌంటెంట్ మరియు సేల్స్ మేనేజర్లు కావలెను. సంప్రదించండి: 93920 22222
AJN - 193145

H జ్యూవలరీ టెక్స్‌టైల్ షోరూమ్ మార్కెటింగ్ సేల్ చేయడానికి M/F కావలెను. ఇంటర్ వారికి 13,000/- డిగ్రీ వారికి 18,000/-జీతం. PH: 6301943220.
AJH›15431

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
GST 5% Extra
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ. 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
& 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
& సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

నేటి నుంచి గుణదల మేరీమాత తిరునాళ్ల

నిష్కళంకమాతకు వందనం





దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుణదల మేరీమాత తిరునాళ్లు అంగరంగ వైభవంగా ప్రారంభం కాబోతున్నాయి. దేశంలోనే వేళంగిణిమాత ప్రార్థనా మందిరం తర్వాత గుణదల మరియ మాత ప్రార్థనా మందిరం రెండోదిగా కీర్తి పొందుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే క్రైస్తవులు గుణదల మేరీమాతను దర్శించుకుంటారు. ఆదివారం నుంచి గుణదల మేరీమాత తిరునాళ్ల వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో గురువులు సమష్టి దివ్యబలిపూజ, భక్తుల ప్రార్థనలు, మొక్కుబడుల స్తుతి, ధూపం వంటివి జరుగుతుంటాయి. - ఆంధ్రజ్యోతి, గుణదల

- దక్షిణ భారతదేశంలోనే రెండో అతి పెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రం
- 1924లో స్వయం సిద్ధిగా వెలిసిన మరియ మాత
- 3 రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు

క్రైస్తవ ఆధ్యాత్మిక శిఖరం గుణదల పుణ్యక్షేత్రం మేరీమాత శతాబ్ది మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. గుణదల కొండ మధ్యలోని గుహలో మరియ మాత 1924లో స్వయం సిద్ధంగా వెలిసింది. ప్రకృతి సౌందర్యంతో శోభాయమానంగా విలసిల్లుతుంది. కొండమధ్యలో మరియమాత, శిఖరాగ్రాన పరిశుద్ధ శిలువను ప్రతిష్ఠించినప్పటి నుంచి ఈ కొండ మత పరంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. పరిశుద్ధ శిలువ భగవంతుడి పరిపూర్ణతను జ్ఞప్తికి తేగా మార్గమధ్యలో ఉన్న మరియమాత గుహ మరియ ద్వారా యేసుని చేరగలమను సత్యమును ప్రస్ఫుటంగా ప్రకటిస్తోంది. కొండ చుట్టూ కతోలిక గ్రామాలైన లూర్దునగర్, బెత్లహామ్‌నగర్, క్రీస్తురాజపురం, అరుణ్‌నగర్ అభివృద్ధి చెందుతున్నాయి. రాత్రి సమయంలో గుహ వద్ద ఒక దీపం దివ్యంగా కాంతులీనుతోంది. కొండ శిఖరాగ్రాన నిలిచిన శిలువ సుదూర ప్రాంతాల వరకు కన్పిస్తూ క్రైస్తవ విశ్వాస శిఖరాగ్రము అధిరోహించామని అందరినీ ఆహ్వానిస్తున్నట్లు ఉంటుంది. ప్రస్తుతం కొండపైన శిలువ విజయవాడ పట్టణానికి కేంద్రస్థానమని చెప్పాలి. 1933లో రెవరెండ్ ఫాదర్ పి.అర్లాటి స్వాముల వారు కొండ శిఖరాగ్రాన ఒక శిలువను ప్రతిష్ఠించారు. 1925వ సెయింట్ జాసఫ్ ఇనిస్టిట్యూట్ రెక్టర్ అయిన అర్లాటి స్వాములవారు గుణదల కొండపై ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గుహలో మరియమాత స్వరూపాన్ని స్థాపించారు. కొండ కింద అనాథ గృహంలోని బాలురు, స్థానిక కతోలికులు ఫిబ్రవరి 11న మరియమాత ఉత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. కొండ మధ్యలోని గుహ వద్ద ప్రదేశాన్ని విశాలవంతంగా తీర్చిదిద్ది దివ్యబలి పీఠాన్ని నిర్మించారు. దేవ మాత ఉత్సవంలో తెలుగు కతోలికులు ఎక్కువగా పాల్గొనే సౌలభ్యం కలిగింపఎందుకు 1947 నుంచి ఈ ఉత్సవాన్ని ఫిబ్రవరి 11న జరపాలని నిశ్చయించారు. కొండ దిగువభాగం నుంచి గుహ వరకు అలాగే కొండ శిఖరాగ్రాన ఉన్న శిలువ వరకు కొండపైకి వెళ్లే మార్గం వెంబడి జపమాల దేవ రహస్యాలను వర్ణించు చిత్రాలను ఏర్పాటు చేశారు. వీటిని బిషప్ అంబ్రిజియా నగరం వారు బహూకరించారు. 1951లో గుహపై రమణీయమైన ఆర్చ్ నిర్మించి మరియమాత సుందర విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. యేసు క్రీస్తు అనుభవించిన శిక్షను గుర్తు చేసుకుంటూ 14 స్థలాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాలకు సుమారు 15లక్ష లక్షల మంది భక్తులు వస్తున్నారు. ప్రతి ఆదివారం 25వేల మంది భక్తులు పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్నారు.



మేరీమాతను దర్శించుకుంటున్న భక్తులు

ట్రాఫిక్ మళ్లింపు..

మేరీమాత ఉత్సవాల సందర్భంగా నగర ప్రజలకు విజయవాడ మీదుగా ప్రయాణాలు చేసేవారికి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు తెలిపారు. ఈనెల 9 నుంచి 12 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం, ఆటోనగర్ వైపునకు ఏలూరు రోడ్డు మీదుగా వెళ్లే ఆర్టీసీ సిటీ బస్సుల రాకపోకలు మళ్లించడం జరుగుతుందన్నారు. అలాగే గన్నవరం నుంచి ఏలూరు రోడ్డు మీదుగా బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలను కూడా దారి మళ్లించి వేరే మార్గాల గుండా పంపిచనున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ స్పెషల్స్..

బీఆర్‌టీసీ రోడ్డు మాచవరం డౌన్‌వైపు నుంచి రామవరప్పాడు రింగ్ వైపునకు వాహనాలను మళ్లించనున్నట్లు తెలిపారు. పడవల రేవు జంక్షన్ నుంచి గుణదల ఈఎస్‌ఐ జంక్షన్ వరకు వాహనాలకు అనుమతించేది లేదన్నారు. గంగిరెద్దుల దిబ్బ వైపు నుంచి బెత్లహామ్ నగర్ రోడ్డు మీదుగా పడవలరేవు వైపునకు ఇరువైపులా వాహనాలకు అనుమతి లేదన్నారు. ఏలూరు రోడ్డులో ఆటో రిక్షాలను మాచవరం డౌన్ వరకు మాత్రమే అనుమతించడం జరుగుందన్నారు. రామవరప్పాడు రింగ్ నుంచి వచ్చే ఆటో రిక్షాలను ఏలూరు రోడ్డు ఈఎస్‌ఐ బస్టాప్ వరకు మాత్రమే అనుమతించనున్నట్లు చెప్పారు.

పార్కింగ్ ప్రదేశాలు..

- పడవలరేవు వద్ద మధురానగర్ వంతెన వద్ద బీఆర్‌టీఎస్ రోడ్డు మధ్యలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి.
- డ్యూటీలో ఉన్న అధికారులు వారి వాహనాలను సెంట్‌జోసఫ్ హైస్కూల్ ఆవరణలో పార్క్ చేసుకోవాలి
- జియోన్ బైబిల్ కాలేజి ఎదురుగా ఉన్న ప్రైవేటు ఖాళీ స్థలంలో ద్విచక్రవాహనాలు పార్కింగ్, చేయాలి.

లోకమాతకు నీరాజనాలు.. మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్

- ఘనంగా ముగిసిన నవదిన ప్రార్థనలు



మానవాళికి మరియతల్లి దేవుని తల్లియేగాక మనందరి తల్లిగా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులచేత కీర్తించబడుతుందని విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ తెలిపారు. 9 రోజులుగా జరుగుతున్న నవదిన ప్రార్థనలు శనివారం రాత్రితో ఘనంగా ముగిశాయి. చివరిరోజు ప్రార్థనలకు మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ కరుణామయుడైన క్రీస్తు ప్రేమ, దయ, జాలి ఆయన తల్లి మరియమాతలో స్పష్టంగా చూడగలుగుతామన్నారు. పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6.30 గంటలకు విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు గుణదల లూర్దుమాత 101వ మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. తొలుత గురువులు ద్విసత్ర్పసాదంతో కొండపైకి చేరుకున్నారు. అనంతరం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ తదితర గురువులు సమష్టి దివ్యపూజాబలి సమర్పించారు.

రామవరప్పాడు స్టేషన్‌లో రైళ్ల నిలుపుదల

రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మేరీమాత ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రామవరప్పాడు రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లను నిమిషం పాటు నిలుపుదల (హాల్ట్) చేస్తున్నట్లు విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లకు అనుమతిచ్చింది. ఈనెల 9 నుంచి 11 అమలు చేస్తారు. 17479 పూరీ - తిరుపతి ఈనెల 9, 10తేదీల్లో మధ్యాహ్నం 1.15కు వచ్చి 1.16 గంటలకు బయలుదేరుతుంది. 17480 తిరుపతి - పూరీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 10, 11 తేదీల్లో సాయంత్రం 6.25కు వచ్చి 6.26 గంటలకు బయలుదేరుతుంది. 17482 తిరుపతి - బిలాస్‌పూర్ ఈనెల 9న సాయంత్రం 6.25కు వచ్చి 6.26 గంటలకు బయలుదేరుతుంది. 67257 విజయవాడ - నరసాపూర్ 10, 11 తేదీల్లో రాత్రి 8.38కు వచ్చి 8.39 గంటలకు బయలుదేరుతుంది. 67258 మచిలీపట్నం - విజయవాడ ఈనెల 9, 10, 11తేదీల్లో ఉదయం 5.34కు వచ్చి 5.35 గంటలకు బయలుదేరుతుంది.

ఉద్యోగదర్శిని సేవలు వినియోగించుకోవాలి

- మంత్రి సత్యకుమార్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్, చైర్మన్ విజయ్‌కుమార్

వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విజన్ ఫౌండేషన్ ఉద్యోగదర్శిని పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. ఆయన తన కార్యాలయంలో విజన్ ఫౌండేషన్ ముద్రించిన ఉద్యోగదర్శిని పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్లుగా విజన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ జి.విజయకుమార్ మాట్లాడుతూ తమ సంస్థ పేద, మధ్య తరగతి విద్యార్థులకు బ్యాంకు పరీక్షలు, ఎస్ఎస్‌సీ, ఆర్బీ, ఆర్ఆర్‌బీ, ఎల్ఐసీ, పోలీసు, వీఆర్వో, సచివాలయ ఉద్యోగాల తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు మాసాల తరగతులను విజయవంతంగా ముగించుకున్న వారికి కొనసాగింపుగా ఆన్‌లైన్ పరీక్షలు, డౌట్ క్లారిఫికేషన్ సెషన్లు ఉంటాయన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, తదితరులు ఉన్నారు.

పాల ప్రాసెసింగ్ ఉత్పత్తుల్లో ప్రథమ స్థానం

- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని



గొల్లమందలలో రైతులను సన్మానిస్తున్న చలసాని

ఎ.కొండూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పాల పదార్థాల ప్రాసెసింగ్ ఉత్పతుల్లో కృష్ణా మిల్క్ యూనియన్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్టు జిల్లా మిల్క్ యూనియన్ ప్రాజెక్టు చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని గొల్లమందల గ్రామంలో యూనియన్ వజ్రోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మెరుగైన యాజమాన్య పద్ధతులు, పశుపోషణ, పాడిరైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. 1965లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 250 లీటర్లతో ప్రారంభించి మిల్క్ యూనియన్ నేడు రూ. 12కోట్ల లీటర్లకు చేరిందన్నారు. రైతులకు బోనస్‌లు, పశువులకు వైద్యం, ఎక్కువ ధరలు కల్పిస్తోందన్నారు. అనంతరం పాడి రైతులను సన్మానించారు. తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి.సాంబమూర్తి, సూపర్‌వైజర్ ప్రసాద్, రామచంద్రరావు, వాణిశ్రీ, సత్యనారాయణ, సుశీలమ్మ, సూరయ్య, వనజ, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

రూ. 15వేల కోసం భవిష్యత్తుపై

గంజాయి మరక

- విద్యాసంవత్సరాన్ని కోల్పోయిన డిగ్రీ విద్యార్థి
- విజయవాడ నుంచి హైదరాబాద్ స్నేహితులకు సరఫరా
- గంజాయితో ఆరుగురి అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అన్నయ్య స్నేహితుడు ఆఫర్ ఇచ్చాడని వెనుకా ముందు ఆలోచించలేదు. వెంట వెళ్లి గంజాయి తీసుకొచ్చి టాస్క్‌ఫోర్స్‌కు దొరికిపోయాడు. ఫలితంగా విద్యా సంవత్సరాన్ని కోల్పోయాడు. ఒడిసా నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న ఆరుగురిని విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దుర్గాపురానికి చెందిన పెడపొనగంటి ప్రణీత్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు మధ్యలో వదిలేశాడు. గొల్లపూడి సాయిపురం కాలనీకి చెందిన గంధం జస్వంత్ అలియాస్ చందు డిగ్రీ చదువుతున్నాడు. జస్వంత్ అన్నకు ప్రణీత్ స్నేహితుడు. ప్రణీత్‌కు ఒడిసా నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించే అలవాటు ఉంది. ఈ నేపథ్యంలో అతడు తనతోపాటు గంజాయి కొనుగోలుకు వస్తే రూ.15వేలు ఇస్తానని చెప్పాడు. దీనికి జస్వంత్ అంగీకరించాడు. ఇద్దరూ కలిసి కొన్ని రోజుల క్రితం బైక్‌పై ఒడిసా సరిహద్దులకు వెళ్లి గంజాయిని తీసుకొచ్చారు. ఇందులో నుంచి కొంత భాగాన్ని కేదారేశ్వరపేటకు చెందిన కాకర్ల చైతన్య ప్రసాదంపాడు యాదవుల బజార్‌కు చెందిన కొడాలి ఎమరాల్డ్‌కు ఇచ్చాడు. హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన ఎమరాల్డ్ హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఈ గంజాయిని తీసుకుని ఎమరాల్డ్ హైదరాబాద్‌కు వెళ్లాడు. మరికొంత భాగాన్ని బావాజీపేటకు చెందిన గంగ శ్రీను, రామవరప్పాడుకు చెందిన మాయర మహేష్ కొనుగోలు చేశారు. ప్రణీత్‌పై గవర్నరుపేట, ఏఎస్ఆర్ జిల్లా మారేడుపల్లి పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయి. దాంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ ఆరుగురిని అరెస్టు చేసి తొమ్మిది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

9 కేజీల గంజాయి స్వాధీనం... ఇద్దరిపై కేసు నమోదు

అజిత్‌సింగ్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 9 కేజీల గంజాయిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. స్థానిక భరతమాత కాలనీ 2వ లైన్‌లోని ఓ ఇంట్లో గంజాయి ఉన్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. శనివారం మధ్యాహ్నం ఆ ఇంటిపై దాడి చేసిన పోలీసులు 9 కిలోల గంజాయిని గుర్తించారు. ఇంట్లో ఉంటున్న సునీత అనే మహిళను ప్రశ్నించగా స్థానిక స్మైల్ ఆసుపత్రి ఏరియాకి చెందిన నవీన్ అనే యువకుడు తన వద్ద దాచినట్టు చెప్పింది. సునీతతో పాటుగా నవీన్‌ను అదుపులోకి తీసుకున్న అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేశారు.

హెచ్‌ఆర్‌ఏ ఇప్పించండి.. ఔట్ సోర్సింగ్ నేతలు



శివారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సంఘ నేతలు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్ఆర్‌ఏ ఇప్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేతలు శనివారం ఏపీ ఎన్జీవో జేఏసీ చైర్మన్ శివారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎన్జీవో ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ కూడా పాల్గొన్నారు. నేతలను కలిసిన వారిలో నేతలు విజ్జన చినబాబు, పి.మస్తాన్‌రావు, ఎస్.వి.కృష్ణ, ఎస్.ప్రతాప్ కుమార్ ఉన్నారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 19ఏళ్లుగా ఐటీ, మేనేజర్, ఏఈ, ఎంఐసీ, వర్క్ ఇన్స్పెక్టర్, డీఈవో, అటెండర్ పోస్టుల్లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత షీలా బేడీ కమిటీ కేటాయించిన ఖాళీ పోస్టుల్లో తాము పనిచేస్తున్నామన్నారు. నిబంధనల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ ప్రాతిపదికన తాము నియామకమయ్యామన్నారు. సచివాలయ ఉద్యోగాల్లో తమకు వెయిటేజ్ ఇవ్వనందున ఉద్యోగాలకు అర్హత కోల్పోయామన్నారు. కాగా, మెప్మా, సెర్ప్, డ్వామాలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లుగా పనిచేస్తున్న సిబ్బందికి హెచ్ఆర్‌ఏ పాలసీ అమలు చేస్తున్నారని, అలాగే తమకు కూడా వర్తింపజేయాలని కోరారు.

సునిశిత హాస్యంతో ఆహ్లాదం పంచిన నాటికలు



దంత వేదాంతం నాటికలో ఓ సన్నివేశం

విజయవాడ కల్చరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మనసారా హాయిగా నవ్వుకునేలా సందేశాత్మక, సునిశిత హాస్యంతో రూపొందించబడిన నాటికలు ప్రేక్షకులను ఆహ్లాదపరిచింది. శనివారం సాయంత్రం సిద్ధార్థ కళాపీఠం సౌజన్యంతో సుమధుర కళానికేతన్ 51వ వార్షికోత్సవం పురస్కరించుకొని 27వ తెలుగు హాస్యనాటికల పోటీలు మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రదర్శించారు. హాస్య సంభాషణ ఉచ్చారణ నటన ద్వారా ప్రేక్షకులను నవ్వించారు. మొదటి ప్రదర్శనగా ఈవీఎస్ కళాసమితి, విజయవాడ వారిచే దంతవేదాంతం నాటిక ప్రదర్శన జరిగింది. ఈ నాటికకు భమిడిపాటి రాధాకృష్ణ చక్కని సంభాషణలు అందించగా, దర్శకుడు ఈవన రమేష్, బొర్రా నరేన్, కత్తి శ్యాంప్రసాద్, ఎం.నాగరాజు, మల్లేశ్వర పట్నాయక్, భాగ్యరాజ్, జి.సత్యనందిని నటించి హాస్యాన్ని పండించారు. మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్, చిలకలూరిపేట వారు మా ఇంట్లో మహాభారతం రవీంద్రబాబు రచనను, ఎన్.వెంకటేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. నడింపల్లి వెంకటేశ్వరరావు దర్శకత్వం వహించగా, రచయిత మద్దుకూరి రవీంద్రబాబు, ఎస్.జ్యోతిరాణి, డి.శ్రీహరి, పి.పండు, పి.భుజంగరావు, వై.భవానీ నటించారు. చివరిగా భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ, విశాఖపట్నం వారి దొందూ దొందే నాటికను డేవిడ్ రాజు రచన, దర్శకత్వంలో ప్రదర్శించారు. నాగార్జున విద్యాసంస్థ (కొండపల్లి) వ్యవస్థాపకుడు దేవినేని కిషోర్ కుమార్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళలను భావితరాలకు అందించాలని సూచించారు. అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు సామంతపూడి వెంకటేశ్వరరాజు, ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ ఎ.పూర్ణానందం సందేశాలిచ్చారు. సంస్థ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. సభలో ఉన్నత విద్యావంతులు, తమ కళాప్రతిభతో పలువురు మన్ననలు అందుకుంటున్న పి.సాయి శంకర్, బి.రూపాశ్రీలకు శనగల కబీర్ దాస్ స్మారక యువ పురస్కారం అందించి సత్కరించారు.

14 నుంచి డ్యాన్స్ ఐకాన్-2 వైల్డ్‌ఫైర్



మాట్లాడుతున్న ఓంకార్, మానస్, యశ్వంత్, దీపిక

లబ్బీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): డాన్స్ లవర్స్‌ను మైమరపించిన డ్యాన్స్ ఐకాన్ సీజన్-1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్-2 వైల్డ్‌ఫైర్‌ను ఫిబ్రవరి 14 నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అయిందని ప్రముఖ యాంకర్, దర్శకుడు హోస్ట్ ఓంకార్ తెలిపారు. డాన్స్ ఐకాన్ టీం శనివారం నగరంలోని ఒక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైల్డ్‌ఫైర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉందని, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హోస్ట్‌గా చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ తమ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తారన్నారు. ఈ సీజన్‌లో ఎవరు విజేతలో ప్రేక్షకులు ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారన్నారు. ఇది పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ అందించే డ్యాన్స్ షో అని తెలిపారు.

భారత బ్యాడ్మింటన్ జట్టు

మేనేజర్‌గా అంకమ్మ చౌదరి

విజయవాడ స్పోర్ట్స్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): భారత బ్యాడ్మింటన్ జట్టుకు మేనేజర్‌గా డాక్టర్.పి.అంకమ్మ చౌదరి నియమితులయ్యారు. ఫిబ్రవరి 11 నుంచి 16 వరకు చైనాలో జరిగే ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్-2025లో పాల్గొనే ఇండియా జట్టుకు అంకమ్మ చౌదరి మేనేజర్‌గా ది బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నామినేట్ చేసింది. ఈ జట్టులో 14 మంది క్రీడాకారులు, నలుగురు కోచ్‌లు, మరో ఇద్దరు సపోర్టింగ్ స్టాఫ్ ఎంపికయ్యారు. బీఏఐ జనరల్ సెక్రటరీ సంజయ్ మిశ్రా, నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ తదితరులు అంకమ్మ చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గగుడిలో భక్తుల రద్దీ

వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశి, రెండో శనివారం సెలవు కారణంగా దుర్గగుడిలో భక్తుల రద్దీ ఏర్పడింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, దుర్గమ్మ, మల్లేశ్వరస్వామిని దర్శించుకోవటానికి తరలివచ్చారు. వేకువ జామున ఖడ్గమాల్చారనలో 22 మంది పాల్గొనగా, చండీహోమంలో 67 మంది పాల్గొన్నారు. లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని, స్వామివారిని సేవించారు. దుర్గగుడిలో అన్నవితరణకు లబ్బీపేటకు చెందిన కొల్లి వెంకట రమణ రావు, విజయలక్ష్మిలు రూ.1,01,116 విరాళంగా ఇచ్చారు. అమ్మవారి దర్శనానంతరం డిప్యూటీ ఈవో వారికి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందచేశారు.

ఢిల్లీలో చంద్రబాబు ప్రచారం.. బీజేపీ విజయం: బుద్దా ట్వీట్

వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అత్యధిక సీట్లు కైవసం చేసుకుని ఢిల్లీ పీఠం దక్కించుకున్న బీజేపీకి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలలో కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసిన నియోజకవర్గాలలో అత్యధిక మెజార్టీ రావటం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ప్రధాని మోడీ నాయకత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

6 నెలల పాటు ఏలూరులో ఆగనున్న వందేభారత్

వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం 20707, 20708 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఆరు నెలలపాటు ఏలూరు స్టేషన్‌లో అదనపు హాల్ట్ సౌకర్యం కల్పించారు. 20707 సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ విజయవాడకు ఉదయం 9.05కు వచ్చి 9.10 గంటలకు బయలుదేరుతుంది. ఏలూరులో 9.49కు చేరుకుని 9.50 గంటలకు బయలుదేరుతుంది. రాజమండ్రికి 11 గంటలకు చేరుకుని 11.02కు బయలుదేరుతుంది. 20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడకు సాయంత్రం 6.40కు వచ్చి 6.45 గంటలకు బయలుదేరుతుంది. ఏలూరుకు 5.44కు చేరుకుని 5.45 గంటలకు బయలుదేరుతుంది. రాజమండ్రికి సాయంత్రం 4.38కి చేరుకుని 4.40 గంటలకు బయలుదేరుతుంది.

రెండు రోజుల్లో నగరానికి సెల్‌ఫోన్ల దొంగలు

విజయవాడ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో ఇన్‌గ్రామ్ మైక్రో ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన గోడౌన్‌లో రూ.2.52 కోట్ల విలువైన యాపిల్ సెల్‌ఫోన్లను దొంగిలించిన ముఠా కోసం విజయవాడ పోలీసులు బిహార్ వెళ్లారు. ఇప్పటికే ఆరుగురు నిందితులను బిహార్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ సాగిస్తున్నట్టు సమాచారం. నిందితులను అక్కడి కోర్టులోనే ప్రవేశపెట్టి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకువస్తారా, నేరుగా విజయవాడకు తీసుకొచ్చిన తర్వాత కోర్టులో హాజరుపరుస్తారా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. 24 గంటలకు లోపే సెల్‌ఫోన్ల చోరీ కేసును చేధించిన విజయవాడ పోలీసు బృందాన్ని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అభినందించారు.



బంగినపల్లి మామిడి ఎగుమతికి సిద్ధమైన రైతులు

బంగినపల్లి మామిడి ఎగుమతులు ప్రారంభం

విస్సన్నపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మధురఫలం బంగినపల్లి మామిడి విస్సన్నపేట నుంచి గుజరాత్, ముంబాయ్ తదితర రాష్ట్రాలకు శనివారం ఎగుమతి అయ్యింది. విస్సన్నపేట ఎమ్ఎన్ఆర్ మ్యాంగో ట్రేడర్స్ కమీషన్ దుకాణం నుంచి రైతులు ఈ ఎగుమతులు ప్రారంభించారు. క్వాలిటీని బట్టి టన్ను రూ.70 నుంచి రూ.90 వేల వరకు ధర పలుకుతుందని దుకాణం నిర్వాహకుడు మోరంపూడి మల్లికార్జునరావు తెలిపారు. టీడీపీ రాష్ట్ర నేత నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె), రైతులు పాల్గొన్నారు.

'వేవ్స్'లో భాగమైనందుకు ఆనందంగా ఉంది

● ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన చిరంజీవి



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో 'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్(వేవ్స్)'ను నిర్వహించనుంది. ఆర్థిక రంగానికి సంబంధించి దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎలా జరుగుతుందో...వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా 'వేవ్స్'ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో భారత సినీ, పారిశ్రామిక ప్రముఖులతో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఇందులో చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ముఖేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్‌లాల్, రజనీకాంత్, ఆమిర్‌ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ్ కుమార్, రణ్‌బీర్ కపూర్, దీపిక పదుకొణె తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సమావేశం అనంతరం చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ 'ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో నన్ను భాగస్వామిగా చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. గౌరవ సభ్యులతో నా ఆలోచనల్ని పంచుకోగలిగినందుకు ఆనందంగా ఉంది' అని ట్వీట్ చేశారు.


రీ ఎంట్రీతో సంతోషంగా ఉన్నా

అన్షు

'మన్మథుడు' చిత్రంతో కథానాయికగా తెలుగు ప్రేక్షక హృదయాలపై చెరగని ముద్ర వేశారు అన్షు. ఆమె రీ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'మజాకా'. సందీప్ కిషన్, రావు రమేశ్, రీతూ వర్మ ప్రధాన పాత్రలు పోషించారు. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేశ్ దండా, ఉమేశ్ కె.ఆర్.బన్సాల్ నిర్మించారు. ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా అన్షు మీడియాతో ముచ్చటించారు. "మన్మథుడు' సినిమా రీ రిలీజ్ నా జీవితాన్నే మార్చేసింది. నటిగా మళ్లీ కెరీర్ మొదలుపెట్టడానికి కావాల్సిన ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ టైమ్‌లో నేను ఇండియాకు రావడం.. పలు ఇంటర్వ్యూల్లో పాల్గొనడంతో యాక్టింగ్ ట్రయల్స్‌లో ఉన్నానని దర్శకనిర్మాతలకు అర్థమైంది. అలా, ఈ సినిమాలో అవకాశం వచ్చింది. స్క్రిప్టు వింటున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నాను. ఇందులో నా పాత్ర పేరు 'యశోద'. ఇటువంటి వినోదాత్మక చిత్రంతో 23 ఏళ్ల తర్వాత నేను మళ్లీ తెరపై కనిపిస్తున్నందుకు ఆనందంగా ఉంది. అందరినీ అలరించే సినిమా ఇది. ఇందులో నటించిన వారందరికీ గుర్తుండిపోయే పాత్రలు దక్కాయి. దర్శకుడు త్రినాథరావు చాలా ఓపిక గల వ్యక్తి. ఆయనతో పనిచేసినందుకు ఆనందంగా ఉంది. ఓ నటిగా సవాలు విసిరే పాత్రలు పోషించాలని ఉంది" అని చెప్పారు.



అఖండతో ఆది





బోయపాటి శ్రీను తెరకెక్కించిన 'సరైనోడు' చిత్రంలో ఆది పినిశెట్టి విలనిజం ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి బోయపాటి దర్శకత్వంలో శక్తిమంతమైన విలన్ పాత్రలో అలరించేందుకు సిద్ధమయ్యారు ఆది. ఈసారి నందమూరి బాలకృష్ణతో ఆయన తలపడనున్నారు. 'అఖండ 2: తాండవం' చిత్రంలో ఆది పినిశెట్టి భాగమవుతున్నట్లు యూనిట్ శనివారం తెలిపింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. బాలకృష్ణ- ఆది పినిశెట్టి పాల్గొంటున్నారు. ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆది సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్రబృందం తెలిపింది. 'అఖండ'కు కొనసాగింపుగా తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. సంయుక్త కథానాయిక. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదలవనుంది.

లైలా పాత్రలో అదరగొట్టాడు

- సాహు గారపాటి



'మజిలీ', 'ఉగ్రం', 'భగవంత్ కేసరి' వంటి హిట్ చిత్రాలను నిర్మించారు సాహు గారపాటి. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'లైలా'. విష్వక్ సేన్ కథానాయకుడిగా రామ్‌నారాయణ్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది. ఒక హీరో లేడీ పాత్రను చేయడం సవాల్‌తో కూడుకున్న విషయం. విశ్వక్ 'సోనూ'గానే కాకుండా 'లైలా' పాత్రలోనూ అదరగొట్టారు. 'సోనూ' లైలా'గా ఎందుకు మారతాడో ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో ప్రేమ కథతో పాటు హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు ఉంటాయి. ఈ సినిమా యూత్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులనూ అలరిస్తుంది. ప్రేక్షకులను నవ్వించడానికి చేసిన ప్రయత్నమే 'లైలా" అని చెప్పారు.

బాలీవుడ్ బాటలో...

'ఉప్పెన' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కృతి శెట్టి ఆ చిత్రం బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించడంతో వరుస అవకాశాలు చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత ఆమె నటించిన 'బంగార్రాజు', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాలు కూడా విజయవంతమయ్యాయి. ఆ తర్వాత ఈ అమ్మడు నటించిన చిత్రాలు డిజాస్టర్‌గానే మిగిలిపోయాయి. దీంతో కృతికి టాలీవుడ్‌లో అవకాశాలు కరవై పోయాయి.



దీంతో ఆమె కోలీవుడ్ బాట పట్టారు. అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే బాలీవుడ్ ఆఫర్ ఆమె తలుపు తట్టిందనే మాట వినిపిస్తోంది. ఓ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించే భారీ చిత్రంలో కథానాయికగా కృతికి అవకాశం దక్కిందని కొన్నాళ్ల క్రితం ప్రచారం జరిగింది. అయితే బాలీవుడ్‌లో ఆమెకు వచ్చింది హీరోయిన్ అవకాశం కాదు, ఓ స్పెషల్ సాంగ్ కోసమే ఆమెను సంప్రదించారని తాజాగా కోలీవుడ్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వస్తే తప్ప ఇందులో వాస్తవం ఏమిటనేది తెలియదు.

షూట్‌కు సిద్ధం



'బబుల్ గమ్' చిత్రంతో హీరోగా తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాడు రోషన్ కనకాల. ఆయన ప్రస్తుతం 'మోగ్లీ 2025' అనే చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అటవీ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథలో రోషన్ సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.త్వరలో రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుపుతూ మేకర్స్ రోషన్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

ప్రేక్షకులకు గుర్తుండిపోయే చిత్రం

- రాహుల్‌యాదవ్



'మళ్లీరావా', 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', 'మసూద' చిత్రాలతో మంచి అభిరుచి గల నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు రాహుల్‌యాదవ్ నక్కా. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. బ్రహ్మానందం, రాజాగౌతమ్, వెన్నెల కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించారు. నూతన దర్శకుడు ఆర్.వీ.ఎస్.నిఖిల్ తెరకెక్కించారు. ఈ నెల 14న సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు. రాహుల్ యాదవ్. "ఇది తాత, మనవడి మధ్య జరిగే ఓ అందమైన కథ. మంచి వినోదం, సందేశంతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలూ ఉంటాయి. బ్రహ్మానందం లేకుంటే ఈ సినిమా లేదు. ఆయన పాత్రే సినిమాకు ప్రాణం. కథ విన్నాక ఆయనకు నచ్చడంతో ఓ.కే చేసేశారు. ఇంతవరకు మీరు చూడని పాత్రలో ఆయన కనిపిస్తారు. ఈ సినిమాకు అందరూ బ్రహ్మానందం కోసం వస్తారు. కానీ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తూ రాజా గౌతమ్ ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటాడు. మంచి అనుభూతిని ఇచ్చే ఈ సినిమా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది" అని చెప్పారు.











కటక్‌లోనే కొట్టేస్తారా?

సిరీస్ లక్ష్యంగా టీమిండియా

ఒత్తిడిలో ఇంగ్లండ్

నేడు రెండో వన్డే

బరిలో కోహ్లీ



మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

కటక్: ఓవైపు కెప్టెన్ రోహిత్ శర్మ వైఫల్యంతో ఆందోళన నెలకొనగా, మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రాకతో తుది కూర్పు ఎలా? అనే తర్జనభర్జన పడుతోంది టీమిండియా. ఈనేపథ్యంలో సిరీసే లక్ష్యంగా ఆదివారం ఇంగ్లండ్‌తో రెండో వన్డే బరిలోకి దిగబోతోంది. ఇప్పటికే నాగ్‌పూర్‌లో ఘన విజయంతో భారత్ 1-0 ఆధిక్యంలో ఉండడంతో సిరీస్ పట్టేందుకు మన జట్టుకు మరో విజయం చాలు. ఇక, పేలవ ఆట తీరుతో విమర్శలపాలవుతూ తీవ్ర ఒత్తిడిలో ఉన్న బట్లర్ సేనకు ఇది కచ్చితంగా గెలిచి తీరాల్సిన మ్యాచ్. అందుకే ఎలాంటి అలక్ష్యం లేకుండా ఆ జట్టు ఆటగాళ్లంతా సత్తా నిరూపించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఇదిలావుండగా కటక్‌లో ఆడిన 17 వన్డేల్లో భారత్ 13 గెలిచింది. అలాగే 2003 నుంచి ఇక్కడ జరిగిన ఏడు మ్యాచ్‌ల్లోనూ జట్టుకు ఓటమి లేకపోవడం విశేషం.

జైస్వాల్ అవుట్!



మోకాలి గాయంతో తొలి వన్డేకు దూరమైన విరాట్ కోహ్లీ రెండో మ్యాచ్‌లో ఆడడం ఖాయమే. అతను ఫిట్‌గానే ఉన్నాడని టీమిండియా బ్యాటింగ్ కోచ్ కోటక్ కూడా స్పష్టం చేశాడు. అయితే విరాట్ రాకతో జట్టులో చోటు కోల్పోయేదెవరనేది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే.. కోహ్లీ స్థానంలో నాగ్‌పూర్‌లో బరిలోకి దిగిన శ్రేయాస్ అయ్యర్ మెరుపు అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. అసలే ఫామ్‌లో లేని విరాట్ కోసం ఇప్పటికిప్పుడు అయ్యర్‌ను తొలగించలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఇప్పుడందరి చూపు ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌పై పడనుంది. పైగా నాగ్‌పూర్‌లో వన్డే అరంగేట్రం చేసిన అతను 15 పరుగులే చేశాడు. దీంతో విరాట్ కోసం జైస్వాల్ పక్కకు తప్పుకోక తప్పదేమో! అదే జరిగితే రోహిత్‌కు జతగా తిరిగి గిల్ ఓపెనింగ్ చేయనున్నాడు. కానీ కోచ్ గంభీర్ వ్యూహమైన కుడి-ఎడమ కాంబినేషన్ మిస్ అవుతుంది. ఒకవేళ శ్రేయాస్‌నే తప్పిస్తే గిల్ వన్‌డౌన్‌లో, విరాట్ నెంబర్-4లో ఆడతాడు. మరోవైపు విరాట్ వీలైనంత త్వరగా ఫామ్‌ను అందుకోవాల్సి ఉంది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు అతడికి రెండు వన్డేలు మాత్రమే మిగిలాయి. అందుకే కటక్‌లో తానేంటో నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రోహిత్ ఈసారైనా..



ఫార్మాట్ ఏదైనా కెప్టెన్ రోహిత్ మాత్రం విఫలమవుతూనే ఉన్నాడు. తొలి వన్డేలో రెండు పరుగులే చేసి వెనుదిరిగాడు. గతేడాది ఆగస్టు నుంచి ఏ ఫార్మాట్‌లోనూ అతడు కనీసం అర్ధసెంచరీ చేయకపోవడం గమనార్హం. షాట్ల ఎంపికలోనూ ఆత్మవిశ్వాసం లోపిస్తోంది. మిగిలిన రెండు వన్డేల్లోనూ విఫలమైతే అతడి వన్డే భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకున్నట్టే. బౌలింగ్ విభాగం మాత్రం పటిష్టంగా కనిపిస్తోంది. కమ్‌బ్యాక్ పేసర్ షమి అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. తొలి మ్యాచ్‌లో అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా ఆదిలో పరుగులిచ్చుకున్నా ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను గట్టి దెబ్బ తీశాడు. కానీ మ్యాచ్ ప్రాక్టీస్ కోసం అతడి స్థానంలో మరో పేసర్ అర్ష్‌దీప్‌ను ఆడించే అవకాశం ఉంది. స్పిన్నర్లు జడేజా, అక్షర్ ప్రభావం చూపిస్తున్నారు. కుల్దీప్ కూడా మెరుగ్గా రాణిస్తే ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయవచ్చు.

చావోరేవో..




ఇంగ్లండ్‌కు ఈ మ్యాచ్ చావోరేవోలాంటిది. ఇందులోనూ ఓడితే వరుసగా రెండు సిరీస్‌ల ఓటమితో చాంపియన్స్ ట్రోఫీ ముందు జట్టు ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు. ప్రతీ బంతిని బాదే ఉద్దేశంతో కాకుండా ఇంగ్లండ్ ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టు నాణ్యమైన స్పిన్నర్లను వ్యూహాత్మకంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముందు ఎవరో ఒకరు క్రీజులో నిలదొక్కుకుంటే మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లవచ్చు. కానీ కోచ్ మెకల్లమ్ ఆధ్వర్యంలోని ఇంగ్లండ్ బజ్‌బాల్ గేమ్‌నే ఎక్కువగా నమ్ముకుంటోంది. సాల్ట్, డకెట్, బ్రూక్, బట్లర్ రాణిస్తున్నా.. లివింగ్‌స్టోన్, రూట్ బ్యాట్ ఝుళిపించాల్సి ఉంది. పేసర్ సకీబ్ స్థానంలో ఉడ్ ఆడే అవకాశం ఉంది. గెలిచి తీరాల్సిన ఈ మ్యాచ్‌లో భారత్‌కు చెక్ పెట్టేందుకు ఇంగ్లండ్ ఎలాంటి ప్రణాళికలతో ఆడనుందో చూడాలి.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, విరాట్, శ్రేయాస్, రాహుల్, అక్షర్, హార్దిక్, జడేజా, రాణా/అర్ష్‌దీప్, కుల్దీప్, షమి.

ఇంగ్లండ్: సాల్ట్, డకెట్, రూట్, బ్రూక్, బట్లర్ (కెప్టెన్), బెథెల్, లివింగ్‌స్టోన్, కార్స్, రషీద్, ఆర్చర్, సకీబ్/ఉడ్.

పిచ్



ఆరేళ్ల క్రితం ఇక్కడ జరిగిన చివరి వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ 316 పరుగులను ఛేదించింది. ఆ మ్యాచ్‌లో విరాట్, రోహిత్, రాహుల్ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈసారి కూడా పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించనుంది. కానీ మంచు ప్రభావంతో.. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకునే చాన్స్ ఉంది. బౌలింగ్‌లో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారు.

నాకౌట్‌కు గుకేష్

ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ టూర్

వీసెన్‌హాస్ (జర్మనీ): వరల్డ్ చాంపియన్ గుకేష్ ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్ చెస్ టోర్నీ నాకౌట్‌కు చేరాడు. అయితే శనివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్ చివరి, తొమ్మిదో గేమ్‌లో ప్రపంచ నెంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో భారత గ్రాండ్‌మాస్టర్ ఓడిపోయాడు. హోరాహోరీ పోరులో నల్లపావులతో ఆడిన మాగ్నస్ 46 ఎత్తుల్లో గుకేష్‌పై గెలుపొందాడు. ఇక తొమ్మిది రౌండ్లలో..రెండింటిలో ఓడిన గుకేష్ ఏడు గేమ్‌లు డ్రా చేశాడు. క్వాలిఫయింగ్ తొమ్మిది గేమ్‌ల ద్వారా మొత్తం 3.5 పాయింట్లు సాధించిన గుకేష్ నాకౌట్‌కు క్వాలిఫై అయ్యాడు. రౌండ్ రాబిన్‌లో తలపడిన మొత్తం 10 మంది ఆటగాళ్లలో గుకేష్, కార్ల్‌సన్ సహా ఎనిమిదిమంది నాకౌట్‌కు అర్హత సాధించారు.

వాటర్‌స్పోర్ట్స్‌లో ఆంధ్రకు కాంస్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఖాతాలో మరో పతకం చేరింది. వాటర్‌స్పోర్ట్స్‌లో ఆంధ్ర జట్టు కాంస్యం గెలిచింది. డెహ్రాడూన్‌లో శనివారం జరిగిన వాటర్ స్పోర్ట్స్ డౌన్ రివర్ పురుషుల ఈవెంట్‌లో సచిన్, అఖిలేష్, ప్రకాష్, రాజ్ కుమార్, వినీత్ కుమార్‌లతో కూడిన ఏపీ బృందం 33 నిమిషాల 38.975 సెకన్లలో రేసును పూర్తి చేసి తృతీయస్థానంలో నిలిచింది. ఇక, మహిళల 100 మీటర్ల స్ప్రింట్‌లో తెలంగాణకు చెందిన జి. నిత్య ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకుంది. ప్రస్తుతానికి పట్టికలో ఏపీ 10 పతకాలతో 19వ స్థానంలో నిలవగా.. తెలంగాణ 7 పతకాలతో 29వ స్థానంలో కొనసాగుతోంది.

రన్నరప్ సాకేత్ జోడీ



చెన్నై: డిఫెండింగ్ చాంపియన్ సాకేత్ మైనేని/రామ్‌కుమార్ రామనాథన్ జోడీ చెన్నై ఓపెన్ డబుల్స్ టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయింది. శనివారం ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో తెలుగు కుర్రాడు సాకేత్, చెన్నైకి చెందిన రామ్ ద్వయం 4-6, 4-6తో జపాన్ జంట షింటారో మొచిజుకి/క్రైటో యుస్‌యుగి చేతిలో ఓటమిపాలైంది. సింగిల్స్‌లో అన్‌సీడెడ్ ఎలియాస్ మెర్ (స్వీడన్), కిరియాన్ జాక్వెట్ టైటిల్‌ఫైట్‌కు సిద్ధమయ్యారు.

ఇక నుంచి.. జూనియర్లకు నజరానాల్లేవ్!

న్యూఢిల్లీ: దేశంలోని జూనియర్ అథ్లెట్లకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చింది. జూనియర్ స్థాయి క్రీడాకారులు అంతర్జాతీయ పతకాలు సాధించినా, వారికి ఇక నుంచి ఎటువంటి నగదు ప్రోత్సాహకాలు ఇచ్చేది లేదని క్రీడా మంత్రిత్వ శాఖ తేల్చిచెప్పింది. ఆ మేరకు సవరణలు చేసిన పాలసీ ఈనెల 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. క్రీడారంగంలో పెడ ధోరణులుగా మారిన డోపింగ్, వయసుకు సంబంధించిన అవకతవకలకు చెక్ చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్టు ప్రభుత్వం తెలిపింది. గత పాలసీ ప్రకారం జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధిస్తే రూ. 13 లక్షలు, ఆసియా, కామన్వెల్త్ క్రీడల విజేతలుగా నిలిస్తే రూ. 5 లక్షలు నజరానాగా ఇచ్చేవారు. జూనియర్ ఈవెంట్లు అనేవి పతకాల కోసం కాదు.. అథ్లెట్ల వికాసం కోసమేననే ఉద్దేశాన్ని తెలియజెప్పడమే ఈ నిర్ణయం వెనుకనున్న ప్రధాన ఉద్దేశమని ఓ అధికారి చెప్పాడు. 'భారత్‌లో మాత్రమే జూనియర్ అథ్లెట్లకు అనవసరమైన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫలితంగా వారు చిన్న వయసులోనే విపరీతంగా సాధన చేస్తున్నారు. ఎలిట్ స్థాయికి చేరుకొనే సరికి అలసి పోవడమో లేదా వారిలో ఆసక్తి చచ్చిపోవడమో చూస్తున్నామ'ని సదరు అధికారి వివరించాడు.

పాక్‌పై కివీస్ గెలుపు

లాహోర్: ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి వన్డేలో పాకిస్థాన్‌పై 78 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా కివీస్ జట్టు.. గ్లెన్ ఫిలిప్స్ (106 నాటౌట్) అజేయ శతకంతో 50 ఓవర్లలో 330/6 పరుగుల భారీ స్కోరు సాధించింది. మిచెల్ (81), విలియమ్సన్ (58) అర్ధసెంచరీలు సాధించారు. షహీన్ 3 వికెట్లు తీశాడు. ఛేదనలో పాక్ 47.5 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఫఖర్ జమాన్ (84), సల్మాన్ ఆఘా (40) రాణించారు. శాంట్నర్, హెన్రీకి మూడేసి వికెట్లు దక్కాయి.

జింబాబ్వే లక్ష్యం 292

బులవాయో: ఐర్లాండ్‌తో ఏకైక టెస్ట్‌లో 292 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ చేపట్టిన జింబాబ్వే మూడో రోజు ఆఖరికి 38/3 స్కోరుతో కష్టాల్లో పడింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 83/1 స్కోరుతో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఐర్లాండ్ 298 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్ 260, జింబాబ్వే 267 రన్స్ చేశాయి.

స్వల్ప ఆధిక్యంలో లంక

గాలె: ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో ఆతిథ్య శ్రీలంక 54 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. శనివారం మూడో రోజు ఆట ముగిసేసరికి లంక రెండో ఇన్నింగ్స్‌లో 211/8 స్కోరు చేసింది. ఏంజెలో మాథ్యూస్ (76) ఆకట్టుకున్నాడు. క్రీజులో కుశాల్ మెండిస్ (48) ఉన్నాడు. అంతకుముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగులకు ఆలౌటైంది. క్యారీ (156), స్మిత్ (131) భారీ శతకాలు సాధించారు. ప్రభాత్‌కు 5, నిషాన్‌కు 3 వికెట్లు దక్కాయి. లంక తొలి ఇన్నింగ్స్‌లో 257 పరుగులు చేసింది.

నాయకుడే ఆడకపోతే ఎలా..?



న్యూఢిల్లీ: రోహిత్ శర్మ పేలవ ఫామ్ జట్టును తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అన్ని ఫార్మాట్లలోనూ అతడు ఆడిన 10 ఇన్నింగ్స్‌లో ఒక్కదాంట్లో కూడా పట్టుమని 15 పరుగులు చేయలేదు. ఈ నేపథ్యంలో హిట్‌మ్యాన్‌ను ఉద్దేశించి దిగ్గజం కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్ ఫామ్‌లో లేకపోతే జట్టు కూడా సమస్యలు ఎదుర్కొంటుందన్నాడు. 'రోహిత్ గొప్ప ఆటగాడు. త్వరగా ఫామ్ అందుకొంటాడని ఆశిస్తున్నా. ఇటీవలి కాలంలో మనోళ్లు అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నారు. కానీ, అప్పుడప్పుడూ జట్టులో అస్థిరత కనిపిస్తోంది. కెప్టెన్ పేలవ ఫామ్‌లో ఉంటే.. ఆ ప్రభావం జట్టుపై పడుతుంది. జట్టు కుదురుకోవడానికి సమయం పడుతుంది. అయితే, చాంపియన్స్ ట్రోఫీ సమయానికి అంతా సిద్ధమైపోవాలి. దేశమంతా టీమిండియా ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది' అని కపిల్ ఓ యూట్యూబ్ చానెల్‌తో చెప్పాడు.

బిజినెస్ ప్లస్

అనవసర ఖర్చులు వద్దు..!

ఇటీవలి కేంద్ర బడ్జెట్ సామాన్యులకు పెద్దగా న్యాయం చేయలేక పోయినప్పటికీ.. మధ్య తరగతికి ముఖ్యంగా ఉద్యోగులకు మాత్రం పెద్ద మేలే చేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) నుంచి రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న వారు చిల్లి గవ్వ కూడా ఆదాయ పన్ను (ఐటీ) భారం లేకుండా బయటపడొచ్చు.

పన్ను ఆదా సొమ్ముతో సంపద పెంచుకోండి..

దీర్ఘకాలిక పెట్టుబడులే ముద్దు



మిగులు ఎంతంటే..

బడ్జెట్ ప్రతిపాదనలతో రూ.12 లక్షల వరకు వార్షికాదాయం ఉన్న వారికి రూ.83,200, రూ.15 లక్షల వార్షికాదాయం ఉన్నవారికి రూ.32,500 చొప్పున పన్ను భారం తగ్గుతుంది. అదే రూ.24 లక్షల వార్షికాదాయం ఉంటే రూ.1.14 లక్షలు, రూ.కోటి ఆదాయం ఉంటే రూ.1,25,840 చొప్పున, రూ.5 కోట్ల వరకు ఉంటే రూ.1.43 లక్షల వరకు పన్ను భారం తగ్గుతుంది. పన్ను పోటు తగ్గింది కదా అని.. మిగిలిన నాలుగు డబ్బుల్ని విచ్చలవిడిగా ఖర్చు చేయడం మంచిది కాదు. ఈ కొద్ది మొత్తాన్ని కూడా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు వీలుగా మంచి పెట్టుబడి సాధనాల్లో మదుపు చేయడం ఆయా వ్యక్తుల ఆర్థిక భద్రతకు మంచిది.

జర జాగ్రత్త

పైన పేర్కొన్న పన్ను ప్రయోజనాలన్నీ 2020-21లో ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానంలోకి మళ్లిన వారికి మాత్రమే. ఈ కొత్త విధానం ఎంచుకునే వారికి పన్ను ఎగవేత నిరోధక పథకాలు గానీ, పెట్టుబడుల మినహాయింపులుగానీ లభించవు. మధ్య తరగతి ప్రజల్లో చాలామంది ముఖ్యంగా ఉద్యోగులు ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ (ఈఎల్ఎస్ఎస్), పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) వంటి దీర్ఘకాలిక పొదుపు పథకాల్లో మదుపు చేస్తుంటారు. పాత పన్ను విధానంలో కొనసాగే వారికి మాత్రమే ఈ పెట్టుబడులపై ఆదాయ మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాలు దీర్ఘకాలిక కుటుంబ ఆర్థిక లక్ష్యాల సాధనతో పాటు ఆయా వ్యక్తులకు క్రమశిక్షణతో కూడిన పొదుపు విధానాలకు అలవాటు పడేలా చేస్తాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, స్వల్పకాలిక పన్ను లాభాలను పక్కన పెట్టి మధ్య తరగతి ప్రజలు ముఖ్యంగా ఈ పథకాల్లో ఇప్పటికే మదుపు చేస్తున్న వ్యక్తులు పాత పన్ను చెల్లింపు విధానంలో కొనసాగడమే మంచిది.

రిటైర్మెంట్ ప్రణాళికలు

నాలుగు రాళ్లు సంపాదించేటప్పుడే రిటైర్మెంట్ ఖర్చులు ప్లాన్ చేసుకోవాలి. లేకపోతే ఆ జీవితమూ నరకంగా మారుతుంది. ఎన్‌పీఎస్ లేదా పెన్షన్ పథకాలు ఇందుకు అత్యంత అనువైనవి. ఇవేవీ వద్దు, మాకు మార్కెట్‌పై మంచి అవగాహన ఉందనకుంటే, ఈ బడ్జెత్‌తో మిగిలే పన్ను మొత్తాన్ని ఏవైనా బ్లూచిప్ కంపెనీల షేర్లలో మదుపు చేయండి. అయితే ఈ పెట్టుబడిలో రిస్క్ ఎక్కువ. మార్కెట్ కలిసి వస్తేనే ఈ పెట్టుబడుల్లో అధిక రాబడులు వస్తాయని మర్చిపోవద్దు. చేతిలో దండిగా నిధులు ఉన్న పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ రిస్క్ తీసుకోవాలి. సిప్ పద్ధతిలో మదుపు చేస్తే రిస్క్ కూడా తగ్గుతుంది.

దీర్ఘకాలమే బెటర్

అలా అని కొత్త పన్ను చెల్లింపు విధానాన్ని పూర్తిగా పక్కన పెట్టాల్సిన పని లేదు. కొద్దిగా రిస్క్ ఉన్నా మార్కెట్ ఆధారిత రాబడులు కావాలనుకునే మదుపరులు తమ పన్ను పొదుపు మొత్తాలను క్రమానుగత పెట్టుబడుల (సిప్) పద్ధతిలో ఈఎల్ఎస్ఎస్ లేదా మంచి ట్రాక్ రికార్డు ఉన్న ఇతర ఈక్విటీ పథకాల్లో మదుపు చేయడం మంచిది. అయితే ఈఎల్ఎస్ఎస్ పథకాల్లో పెట్టుబడులకు మూడేళ్ల లాక్-ఇన్-పీరియడ్ ఉంటుదనే విషయం మర్చిపోవద్దు.

పీపీఎఫ్- ఎస్ఎస్‌వై పథకాలు

ఏ మాత్రం రిస్క్ తీసుకోలేని దీర్ఘకాలిక మదుపరులు తమ పన్ను ఆదా పెట్టుబడుల కోసం పీపీఎఫ్ లేదా సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలను ఎంచుకోవడం మంచిది. ఈ రెండు పథకాల్లో చెల్లింపులకు ప్రభుత్వ హామీ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ పథకాలపై లభించే వడ్డీ రేటు బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మించి ఉంటుంది. కొత్త పన్ను విధానంలోనూ పీపీఎఫ్‌పై లభించే వడ్డీ ఆదాయానికి పన్ను మినహాయింపు లభిస్తుంది. ఆడపిల్లల తల్లిదండ్రులకైతే ఎస్ఎస్‌వై అనువైన దీర్ఘకాలిక పెట్టుబడి.

ఎమర్జెన్సీ ఫండ్

ఎప్పుడు ఏ ఖర్చులు వస్తాయో తెలియదు. కొన్ని ఖర్చులు చెప్పి రావు. ఉన్న పళంగా ముంచుకొస్తాయి. లేదా కొన్ని సార్లు ఉద్యోగాలు పోయి రోడ్డున పడొచ్చు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి వ్యక్తి లేదా కుటుంబం కొంత ఎమర్జెన్సీ ఫండ్‌ను ఉంచుకోవడం మంచిది. ప్రైవేటు ఉద్యోగులైతే కనీసం ఆరు నెలల జీతానికి సరిపడా మొత్తాన్ని ఎమర్జెన్సీ ఫండ్‌గా ఉంచుకోవాలి. బడ్జెట్ పన్ను కోతలతో మిగిలే మొత్తాన్ని ఇందుకు మళ్లించడం మంచిదని నిపుణుల సూచన.

ఆరోగ్య బీమాను మరవద్దు

ఈ రోజుల్లో ఆరోగ్య బీమా లేకపోతే మధ్య తరగతి ప్రజల ఆర్థిక భద్రతకూ ధీమా లేదు. మందులు, ఆస్పత్రుల ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఏ చిన్న సమస్య వచ్చి హాస్పిటల్‌కు వెళ్లినా జేబులు ఖాళీ అవుతున్నాయి. రోగాల్లాగే ఈ ఖర్చులూ ఏటికేటికి పెరిగి పోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరికి ఆ మాటకొస్తే ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా తప్పనిసరి. లేకపోతే ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఇల్లూ, ఒళ్లూ గుల్లయ్యే ప్రమాదం ఉంది. కాకపోతే క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ ఎక్కువగా ఉన్న కంపెనీ ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవడమే మంచిది. కాబట్టి మిగిలే పన్ను ఆదాలో కొంత మొత్తాన్ని ఆరోగ్య బీమా కవరేజీ పెంచుకునేందుకు ఉపయోగించడం తెలివైన పని.

జీవిత బీమా కూడా ముఖ్యమే

ఎవరి జీవితాలూ శాశ్వతం కావు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అసలే తెలియదు. జరగరానిదేదైనా జరిగితే కుటుంబం ఆర్థిక భద్రత లేక రోడ్డున పడాల్సిందే. జీవిత బీమా ద్వారా ఈ పరిస్థితి నుంచి కొంత వరకు ఉపశమనం లభిస్తుంది. టర్మ్ పాలసీలను ఎంచుకుంటే తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ కవరేజీ లభిస్తుంది. పాత పన్ను విధానంలో ఈ ప్రీమియం చెల్లింపులకు పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. కాబట్టి ప్రతి ఒక్కరు బడ్జెట్‌తో మిగిలే తమ పన్ను ఆదాలో కొంత భాగాన్ని తనకు, తన కుటుంబానికి ఆర్థిక భద్రత చేకూర్చే జీవిత లేదా టర్మ్ పాలసీలవైపు మళ్లించడం మర్చిపోవద్దు. ఈ పెట్టుబడి మనం లేకపోయినా మన కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పిస్తుంది.

నయా ఫండ్స్

బజాజ్ ఫిన్‌సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్

బజాజ్ ఫిన్‌సర్వ్ ఏఎంసీ.. మల్టీ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించింది. ఇది ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌ల్లో ఈ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. నిఫ్టీ 500 మల్టీక్యాప్ 50:25:25 టీఆర్ఐ ఇండెక్స్ బెంచ్‌మార్క్‌గా ఉండనుంది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.500. ముగింపు తేదీ ఈ నెల 20.

ఐటీఐ భారత్ కంజంప్షన్ ఫండ్

ఐటీఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ.. ఐటీఐ భారత్ కంజంప్షన్ ఫండ్‌ను తీసుకువచ్చింది. వినియోగం, ఇతర అనుబంధ రంగాల్లో ఉన్న కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో ఈ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. దీర్ఘకాలంలో మంచి రిటర్నులు అందించే విధంగా ఈ ఫండ్‌ను తీర్చిదిద్దింది. ఈ ఫండ్ ముగింపు తేదీ ఈ నెల 20.

ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్

ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్.. ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ పేరుతో కొత్త ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకాన్ని తీసుకువచ్చింది. వివిధ రంగాల్లో కీలకంగా ఉన్న కంపెనీల్లోని ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత విభాగాల్లో ఈ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. నిఫ్టీ 500 టీఆర్ఐ ఈ ఫండ్‌కు బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. ఈ ఫండ్ ముగింపు తేదీ 20. కనీస పెట్టుబడి రూ.1,000. సిప్ రూపంలో అయితే కనీసం రూ.500 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



9వ తేదీ			
హైదరాబాద్	440	విజయవాడ	475
వరంగల్	442	గోదావరి	450
చిత్తూరు	493	విశాఖపట్నం	460
		డజను గుడ్లు రూ.	72

జీఎస్‌టీకి సంబంధించి బడ్జెట్‌లో చేసిన మార్పులేమిటంటే?

ఇటీ GST



రాంబాబు గొండాల

ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జీఎస్‌టీకి సంబంధించి కొన్ని మార్పులు ప్రతిపాదించారు. ఆ వివరాలు..

ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్‌కు రివర్స్ చార్జ్ మెకానిజంలోకి వచ్చే అంతఃరాష్ట్ర సరఫరాలు పొందినప్పుడు సంబంధిత క్రెడిట్‌ను పంపిణీ చేసే సదుపాయం ఇప్పటి వరకు ఉండేది కాదు. ఇప్పుడు చేసిన మార్పుతో, ఆ క్రెడిట్‌ను కూడా డిస్టింక్ట్ పర్సన్స్ అంటే అదే పాన్ సంఖ్యతో జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ పొందిన ఇతర యూనిట్లకు పంపిణీ చేసే సదుపాయం కల్పించారు.

అలాగే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకోవటానికి వివిధ నిబంధనలు ఉన్న విషయం తెలిసిందే. ఉదాహరణకు నిర్మాణ రంగం ఉపయోగించే సరఫరాల మీద క్రెడిట్ తీసుకోవటానికి ప్రత్యేక పరిమితులు ఉన్నాయి. దీని ప్రకారం అన్ని రకాల సరఫరాల మీద క్రెడిట్ తీసుకోవటం సాధ్యం కాదు. అలాగే దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఉండేవి. అంటే పొందిన సరఫరా అనేది ప్లాంట్ 'లేదా' మెషినరీకి సంబంధించినది అయితే క్రెడిట్ తీసుకోవటానికి ఎలాంటి అభ్యంతరం ఉండేది కాదు. ఇప్పుడు చేసిన సవరణ ప్రకారం తీసుకున్న సరఫరా.. ప్లాంట్ 'మరియు' మెషినరీకి సంబంధించినది అయితేనే క్రెడిట్ తీసుకోవటానికి వీలవుతుంది. అంటే 'లేదా' అనే స్థానంలో 'మరియు' అని పెట్టడం జరిగింది. ఈ మార్పుతో ప్లాంట్, మెషినరీ ఏదో ఒక దాంట్లో కాకుండా రెండింటికి కలిపిన నిర్వచనంలోకి సదరు సరఫరా పడినప్పుడే క్రెడిట్ వస్తుంది. ఈ సవరణ 2017 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చేట్లు (రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్) ప్రతిపాదించటం జరిగింది.

ఇంకా ఎగవేతకు ఆస్కారం ఉన్న ఉత్పత్తులకు సంబంధించి ఇక మీదట సరఫరాదారులు ప్రత్యేక సంఖ్య లేదా కోడ్ ముద్రించాలి. దీనివల్ల ఆయా ఉత్పత్తుల అమ్మకాలు, రవాణా, నిల్వలను ప్రభుత్వం గుర్తించటానికి వీలు ఉంటుంది. తద్వారా ఎగవేతలను నిరోధించవచ్చు. అయితే దీని పరిధిలోకి వచ్చే ఉత్పత్తులు లేదా వ్యక్తులకు సంబంధించి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది.

ఇకపోతే క్రెడిట్ నోట్స్‌కు సంబంధించి కొన్ని మార్పులు చేశారు. చేసిన సరఫరాలో ఏమేని మార్పులు ఉంటే.. అంటే ఇన్వాయిస్‌లో చూపిన విలువకు, సంఖ్యకు లేదా పన్ను కంటే వాస్తవ సరఫరా తక్కువ ఉంటే, ఆ తక్కువ మేరకు ఒక క్రెడిట్ నోట్‌ను సరఫరాదారుడు కొనుగోలుదారునికి జారీ చేస్తాడు. అలాగే ఇన్వాయిస్ విలువను రిటర్న్‌లో చూపించి పన్ను చెల్లించి ఉంటాడు కాబట్టి, క్రెడిట్ నోట్‌లో చూపిన విలువను తదుపరి రిటర్న్‌లో తగ్గించుకునే సౌలభ్యం అతనికి ఉంటుంది. అయితే తాజాగా చేసిన సవరణ ప్రకారం సదరు కొనుగోలుదారుడు క్రెడిట్ నోట్‌కు సంబంధించిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను రివర్స్ చేసినప్పుడు మాత్రమే ఆ సరఫరాదారుడు క్రెడిట్ నోట్ విలువను తగ్గించుకునే అవకాశం ఉంది.

మరొక ముఖ్య మార్పు అప్పీల్‌కు సంబంధించినది. ఏదేనీ ఆర్డర్ మీద అప్పీల్ దాఖలు చేయాలంటే 'పన్ను' విలువలో 10 శాతం 'ప్రీ డిపాజిట్' చేయాల్సి ఉంటుంది. దీని కోసం ఆర్డర్‌లో పన్ను, పెనాల్టీ, వడ్డీ కలిపి ఉన్నా పన్ను విలువను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. ఇప్పుడు ప్రతిపాదించిన మార్పు ప్రకారం ఆర్డర్‌లో ఒకవేళ పన్ను లేకుండా 'పెనాల్టీ' మాత్రమే ఉన్నట్లయితే సదరు పెనాల్టీ మీద 10 శాతం ప్రీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పన్ను, పెనాల్టీ ఇంకా ఇతర అంశాలు కలిపి ఉంటే ఇప్పటి ప్రకారమే పన్ను విలువలో 10 శాతం చెల్లిస్తే సరిపోతుంది.

పైన ప్రతిపాదించిన మార్పుల్లో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్‌కు సంబంధించిన మార్పు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుండగా మిగతా మార్పులు సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేసినప్పటి నుంచి అమల్లోకి వస్తాయి.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	87	విజయవాడ	93
వరంగల్	87	గుంటూరు	100
కరీంనగర్	87	ఒంగోలు	100
మహబూబ్‌నగర్	87	చిత్తూరు	86
కర్నూలు	87	నెల్లూరు	91
విశాఖపట్నం	91	అనంతపురం	91
గోదావరి	93		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	86,670 ▲	79,450 ▲	1,07,000 ▲
విజయవాడ	87,500 ▲	82,500 ▲	1,00,000 ▲
విశాఖపట్నం	84,990 ▲	77,910 ▲	95,610 ▼
రాజమండ్రి	86,670 ▲	79,450 ▲	98,400 ▼
ప్రొద్దుటూరు	86,200 ▲	79,820 ▼	96,300 ▼
ముంబై	84,699 ▲	77,584 ▲	95,391 ▲

ప్రజలకు దూరమైన
సామాన్యుడు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం వరకూ ఎదిగిన అరవింద్ కేజ్రీవాల్ ఒక్కసారిగా నేలకూలారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో ఆయన రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. హరియాణాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ప్రస్థానం అసామాన్యంగా సాగింది. ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడైన కేజ్రీవాల్.. 1992లో ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్(ఐఆర్‌ఎస్)లో చేరారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి చేసిన కృషికి గాను 2006లో రామన్ మెగసెసే అవార్డును అందుకున్నారు. ఆయన స్థాపించిన పరివర్తన్ సంస్థ ఢిల్లీలో నకిలీ రేషన్ కార్డుల స్కాంను వెలుగులోకి తెచ్చింది. 2013లో కేజ్రీవాల్ తొలిసారి ఢిల్లీ సీఎం అయ్యారు. అయితే అసెంబ్లీలో జన్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో ఆయన పార్టీ విఫలం కావడంతో 49 రోజుల తర్వాత తన ప్రభుత్వాన్ని రద్దుచేసి సీఎం పదవికి




రాజీనామా చేశారు. దీంతో అవినీతిపై పోరాటంలో భాగంగా అత్యున్నత పదవిని సైతం వదులుకోవడానికి సిద్ధపడిన సూత్రప్రాయమైన రాజకీయ నాయకుడిగా గుర్తింపు లభించింది. ఇది ఢిల్లీ అసెంబ్లీకి 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ భారీ విజయాలు సాధించింది.

కామన్ మ్యాన్ ఇమేజ్‌కు దెబ్బ

ఢిల్లీ రాజకీయాల్లో కేజ్రీవాల్ ఎదుగుదల 'ఆమ్ ఆద్మీ'గా ఆయన ఇమేజ్‌తో ముడిపడి ఉంది. అవినీతి వ్యతిరేక కార్యకర్త నుంచి ఢిల్లీ సీఎంగా ఎదిగిన ఆయన ప్రయాణం సగటు పౌరుడితో తనకున్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది. కేజ్రీవాల్ తరచుగా సాధారణ దుస్తుల్లో కనిపిస్తుంటారు. పెద్ద సైజు చొక్కా, మెడకు చుట్టుకున్న మఫ్లర్.. ఇవే ఒక ట్రేడ్‌మార్క్‌గా మారి 'మఫ్లర్ మ్యాన్' అని పేరు తెచ్చాయి. అయితే కొద్దికాలంగా ఆయన పఫర్ జాకెట్‌లో కనిపించడాన్ని బీజేపీ ఎన్నికల ప్రచారంలో అస్త్రంగా మార్చుకుంది. కేజ్రీవాల్ ధరించే ఒక్కో జాకెట్ ఖరీదు రూ.25వేలు అని ఆరోపించింది. దీన్ని కేజ్రీవాల్ ఖండించినా 'కామన్ మ్యాన్' ఇమేజ్‌ను దెబ్బతీసింది. అవినీతిని నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ 2012లో ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించారు. అయితే జన్ లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్ ప్రారంభించిన పార్టీ స్వయంగా అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయింది.

హ్యాట్రిక్ కలలు కల్లలు

ఆమ్ ఆద్మీ అపజయానికి అనేక కారణాలు



ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం

అవినీతిపై యుద్ధం ప్రకటించి అదే అవినీతి ఆరోపణల్లో చిక్కి...మద్యం కుంభకోణంతో విలవిల..

ఢిల్లీ కాలుష్యం.. ట్రాఫిక్ కష్టాలు.. కేజ్రీ పాలనపై సామాన్యుడి కన్నెర్ర.. ఫలించని యమునా నది సెంటిమెంట్

(న్యూఢిల్లీ - ఆంధ్రజ్యోతి)

సామాన్యుడి పేరుతో పార్టీ పెట్టారు. అవినీతిని ఊడ్చేస్తాం అంటూ 'చీపురు' గుర్తు ఎంచుకున్నారు. అన్నట్లుగానే... వరుసగా రెండుసార్లు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను 'స్వీప్' చేశారు. ఇప్పుడు.. మాత్రం 'ఆప్'నే ఢిల్లీ ఓటర్లు గెలుపు బరి నుంచి ఊడ్చేశారు. ఢిల్లీలో ముచ్చటగా మూడోసారి కూడా అధికారం దక్కించుకుంటామని, ఎన్ని అవరోధాలు వచ్చినా గెలుపు గుర్రం తమదేనని లెక్కలు కట్టిన సామాన్యుడి పార్టీ.. ఆమ్ ఆద్మీ ఘోర పరాజయం చవిచూసింది. గత ప్రాభవాన్ని కుప్పకూల్చుకుంది. ఈ ఓటమికి కారణాలేంటి? ఎందుకిలా జరిగింది? పార్టీ అధినేత కేజ్రీవాల్ అంచనాలు ఎందుకు తప్పాయి? ఢిల్లీ ప్రజల ఆలోచనా విధానం ఏంటి?

అవినీతిపై పోరాడి...

ఆమ్ ఆద్మీ పార్టీ.. కేవలం రాజకీయాల కోసమే పుట్టిన పార్టీ కాదు. అవినీతికి వ్యతిరేకంగా సామాన్యుల పక్షాన నిలబడి న్యాయం చేసేందుకు జన్మించిన పార్టీ. కానీ, అలాంటి పార్టీ.. రాను రాను అదే అవినీతి ఆరోపణల పరిష్వంగంలో చిక్కి శల్యమవుతూ వచ్చింది. ఈసారి అభ్యర్థుల ఎంపికలో తెలిసి తెలిసి తప్పులు చేసింది. అవినీతి ఆరోపణలు, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న వారికి భారీ సంఖ్యలో టికెట్లు ఇచ్చింది. దీనిని ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. మొత్తం 70 స్థానాల్లో 44 మంది ఆప్ అభ్యర్థులు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారే కావడం గమనార్హం. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి బీజేపీ శిబిరానికి ఈ పరిణామం వజ్రాయుధంగా మారింది.

'కిక్కు'లో చిత్తు...


ఎన్నికల సమయంలోనే ఆప్ ప్రభుత్వ అవినీతికి సంబంధించి కాగ్ సంచలన నివేదిక విడుదల చేసింది. మద్యం విధానం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లిందని గణాంకాలతో సహా వెల్లడించింది. ఇది కూడా బీజేపీ కలిసి వచ్చి.. ఆప్ అవినీతిపై మరింత ప్రచారం చేసింది. ప్రధాని మోదీ సహా అగ్రనేతలు కాగ్ నివేదికను తమ ప్రచారంలో భాగం చేసుకున్నారు.

పూర్వాంచల్ ఫట్!

ఆప్ విజయంలో పూర్వాంచల్ ఓటర్ల పాత్ర అత్యంత కీలకం. అయితే.. ఈ దఫా ఇక్కడి మధ్యతరగతిని బీజేపీ గణనీయంగా ఆకర్షించింది. 2015, 2020 ఎన్నికల్లో ఆప్‌కు బలమైన మద్దతుగా ఉన్న ఇక్కడి ఓటర్లు.. తాజా ఎన్నికల్లో బీజేపీకి మొగ్గు చూపారు. నగర ఓటర్లలో 30 శాతం పూర్వాంచల్‌లోనే ఉన్నారు. వీరిని ఆకట్టుకునేందుకు జేడీయూ, ఎల్‌జేపీలకు బీజేపీ టికెట్‌లు ఇచ్చింది. ఇది కమల నాథులకు కలిసి వచ్చింది. ఈ విషయాన్ని గ్రహించిన కేజ్రీవాల్ యమునా నదిలో విషం కలిపారంటూ.. ప్రచారం చేయడం ద్వారా.. పూర్వాంచల్‌లో పట్టు నిలుపుకొనే ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

మధ్యతరగతి మారింది ఇందుకేనా?

- కేజ్రీవాల్ పార్టీకి వెన్నెముకగా ఉన్న మధ్యతరగతి ప్రజలు దూరం కావడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. అవినీతి ఆరోపణలు సహా ఢిల్లీలో ట్రాఫిక్ కష్టాలు వారిని వేధించాయి.
- ఢిల్లీ నగర పౌరులు వాయు కాలుష్యంలో చిక్కి ఊపిరాడక విలవిలలాడుతున్నా.. కేజ్రీ సర్కారు బలమైన చర్యలు తీసుకోలేకపోయింది. ట్రాఫిక్ నియంత్రణ, వాయు కాలుష్యం తగ్గించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.
- మధ్యతరగతి ప్రజల కష్టాలు తీరుస్తామంటూ.. 2023లో మిడిల్ క్లాస్ మేనిఫెస్టోను తీసుకువచ్చినా.. దీనిని అమలు చేయడంలో ఆప్ విఫలమైంది.
- ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై 2024 మార్చిలో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. భారత్‌లో ఒక సిటింగ్ సీఎంను అరెస్టు చేయడం అదే మొదటిసారి. దాదాపు ఆరు నెలల నిర్బంధం అనంతరం 2024 సెప్టెంబరులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అయితే తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ వివాదం ఆయన చిత్తశుద్ధిపై ప్రజల్లో సందేహాలను లేవనెత్తింది.



ఆప్ ఓటమికి 5 కారణాలు

1 కేంద్రంపై నెపాలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తనను ఏమీ చేయనీయడం లేదంటూ సుదీర్ఘకాలం పాటు ఆప్ అధినేత, అప్పటి సీఎం కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా లెఫ్టినెంట్ గవర్నర్, పోలీసులు తనకు సహకరించడం లేదన్నారు. రహదారులను బాగుచేయడం, నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు ఢిల్లీ కార్పొరేషన్‌లో తనకు బలం లేనందున సాగడం లేదన్నారు. దీంతో 2022లో ప్రజలు కార్పొరేషన్ పగ్గాలను కూడా ఆప్‌కే అప్పగించారు. అయినా అభివృద్ధి సాగలేదు. చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణలోనూ వెనుకబడిపోయారు. ఒకరకంగా చెప్పాలంటే.. ఈ వాతావరణం సామాన్యులకు విసుగు తెప్పించింది. ఢిల్లీ పీఠంపై ఉన్న బీజేపీ దేశాన్ని ఏలుతోంది. అలాంటిది.. ఢిల్లీ రాష్ట్రాన్ని మాత్రం మరొకరికి అప్పగించడం ఎందుకనే ఆలోచన మొదలైంది. తాజా ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఇదో ప్రధాన కారణంగా నిలిచింది.

2 కనిపించని అభివృద్ధి

అధికారంలోకి వస్తే.. ఎన్నెన్నో చేస్తామని హామీలు గుప్పించిన ఆప్.. తీరా పగ్గాలు చేపట్టాక.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయింది. స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, ప్రజారోగ్యం, రవాణా సౌకర్యాలు వంటివాటి లో చాలా వెనుకబడింది. దీనికితోడు యమునా నది కాలుష్యాన్ని కరిగిస్తామన్న హామీ మాటలకే పరిమితమైంది. అభివృద్ధి నత్తనడకన సాగింది. కొన్ని ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లు నిర్మించినా.. ప్రయోజనం దక్కలేదు. మొహల్లా క్లినిక్‌లు మంచి పేరు తెచ్చినా.. తర్వాత నామ మాత్రంగా మారాయి. దీంతో ప్రజలు విసిగెత్తిపోయారు.

3 అవినీతి ఆరోపణలు

ఆప్ రెండో విడత పాలనలో అవినీతి ఆరోపణలు చుట్టుముట్టాయి. కీలక నేతలు కేసుల్లో చిక్కుకున్నారు. సాక్షాత్తూ కేజ్రీవాల్, సహా పలువురు జైలుకు వెళ్లడం.. ఉక్కిరిబిక్కిరికి గురి చేశాయి. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీకి ప్రాణసంకటంగా మారింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని ఆప్ నేతలు చెప్పినా.. ప్రజలు పట్టించుకోలేదు. దీనికి తోడు పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు.. ఆప్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడంతో పాటు కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు సంధించారు. ఇది కూడా ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసింది.

4 హామీలపై పేటెంట్ ఔట్!

ప్రజలకు ఉచితాలు ఇవ్వడంలో పేటెంట్ తమదేనని భావించిన ఆప్‌కు ఈ దఫా బీజేపీ భారీ దెబ్బ కొట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత హామీలు.. తమకు గెలుపును అందిస్తాయని ఆప్ నేతలు అంచనా వేసుకున్నారు. అయితే.. ఇదే బాటలో ఇంతకన్నా వేగంగా దూసుకువచ్చిన బీజేపీ ప్రజలపై వరాల జల్లు కురిపించి.. ఆప్ హామీలను ఓవర్ టేక్ చేసింది. ఆప్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని అమలు చేస్తామని చెప్పడంతోపాటు.. అనేక ఇతర హామీలను కూడా కురిపించింది.

5 కేంద్ర బడ్జెట్‌లో వరాలు..

ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ఢిల్లీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపింది. రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను పరిమితి మధ్యతరగతి జీవులను ఆకర్షించింది. 8వ వేతన సంఘం కూడా ఆకట్టుకుంది. అదే విధంగా కేజ్రీవాల్ 'మోనార్క్' తరహా రాజకీయాలు, నిర్ణయాలు ప్రజలకు నచ్చలేదు. విడతల వారీగా సుదీర్ఘకాలం కొనసాగిన రైతుల ఆందోళనతో ఢిల్లీ ప్రజలు నానా ఇక్కట్లు పడ్డారు. ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన 'ఆప్'పై కోపం పెంచుకున్నారు. వెరసి.. కర్ణుడి చావుకు.. అన్నట్టుగా ఆప్ ఓటమికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

జీతం అడిగితే.. విషం తాగి చావమన్నారు!

- దేవదాయ శాఖ ఫైనాన్స్ విభాగం అధికారులపై కమిషనర్‌కు ఉద్యోగి ఫిర్యాదు

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దేవదాయ శాఖలో ఉద్యోగులు సెలవు పెట్టాలంటే బెంబేలెత్తిపోతున్నారు. వ్యక్తిగత కారణాలతో లేదా అనారోగ్య సమస్యలతో ఎవరైనా సెలవు తీసుకుంటే.. తిరిగి విధుల్లో చేరిన తర్వాత జీతం ఎప్పుడు వస్తుందో.. అసలు జీతం ఇస్తారో లేదో చెప్పలేని పరిస్థితి నెలకొంది. శాఖ ప్రధాన కార్యాలయంలోని ఫైనాన్స్, ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాల్లోని పలువురు అధికారుల తీరు వివాదంగా మారింది. తాజాగా గత కొన్ని నెలలుగా తనకు జీతాన్ని ఎందుకు నిలిపివేశారని అడినందుకు.. 'జీతం ఇవ్వం.. అవసరమైతే విషం తాగి చావు..!' అని ఫైనాన్స్ విభాగం అధికారులు దారుణంగా మాట్లాడిన వ్యవహారం సంచలనంగా మారింది. ప్రస్తుతం తపాలా సెక్షన్‌లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఒకరు పలు కారణాలతో సస్పెండ్ అయ్యారు. గత ఏడాది మేలో మళ్లీ విధుల్లో చేరారు. ఉన్నతాధికారులు ఆయనకు తపాలా సెక్షన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగి అయిన ఆయనకు పోస్టింగ్ ఇచ్చే సమయంలో అతని హాజరును ప్రతి నెలా ఫైనాన్స్ విభాగానికి పంపించాలని పొందుపరిచారు. నిబంధనల ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులకు పోస్టింగ్ అర్డర్‌లో ఇలాంటి రూల్ పెట్టకూడదు. కానీ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలోని ఓ మహిళా ఉద్యోగి పోస్టింగ్ అర్డర్‌లో ఈ నిబంధన పెట్టారు. తపాలా సెక్షన్ అధికారులు ఈ నిబంధన చూసుకోకపోవడంతో ప్రతి నెలా అతని హాజరును ధృవీకరిస్తూ ఫైనాన్స్ విభాగానికి లేఖలు పంపలేదు. దీంతో గత మే నుంచి ఈ ఏడాది జనవరి వరకు సదరు ఉద్యోగికి జీతం నిలిచిపోయింది. అతను వారం క్రితం ఫైనాన్స్ విభాగంలోని కీలక అధికారి వద్దకు వెళ్లి తన జీతం ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు ఉన్న విషయాన్ని చెప్పకుండా.. జీతం ఇవ్వలేమని దురుసుగా సమాధానం చెప్పారు. 'అవసరమైతే వెళ్లి విషం తాగి చచ్చిపో..' అంటూ మాట్లాడారని ఆ ఉద్యోగి కమిషనర్‌కు లేఖ రాశారు.

ప్రవాసాంధ్రులకు రోజూ వంద వీఐపీ బ్రేక్ టికెట్లు

- టీటీడీలో రేపట్నుంచి అమలు

తిరుమల, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్‌ఆర్టీఎస్)కి టీటీడీ ఇకపై రోజూ వంద వీఐపీ బ్రేక్ టికెట్లు జారీ చేయనుంది. ఈ నూతన విధానాన్ని సోమవారం నుంచి టీటీడీ అమల్లోకి తీసుకురానుంది. 2019 ముందు వరకు వారంలో ఐదు రోజుల పాటు రోజూ 50 మంది ప్రవాసాంధ్రులకు ఏపీఎన్‌ఆర్టీఎస్ సిఫార్సుతో వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ కల్పించేది. వారితోపాటు కుటుంబ సభ్యులను అనుమతించేవారు. తర్వాత ఆ కోటాను రోజుకు 12 మందికి పరిమితం చేశారు. కుటుంబ సభ్యులనూ అనుమతించలేదు. ఈ క్రమంలో నుంచి దర్శన కోటాను పెంచాలని తానా విజ్ఞప్తి చేసింది. గతేడాది నవంబరు 7న సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంలోనూ ఏపీఎన్‌ఆర్టీఎస్ దర్శన కోటాను పెంచాలని విన్నవించారు. వారితో పాటు కుటుంబ సభ్యులను, ముఖ్యంగా వయసైన తల్లిదండ్రులను, అత్తమామలను అనుమతించాలని కోరడంతో సీఎం అంగీకరించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి టీటీడీకి ఫిబ్రవరి 6న ఆదేశాలు అందాయి.

> రాయపూడికి చెందిన ఓ రైతు రాజధానికి 60 సెంట్ల పొలం ఇచ్చాడు. ఆయనకు ప్రభుత్వం నుంచి రిటర్నబుల్ ప్లాటు వచ్చింది. వైసీపీ హయాంలో కౌలు రాకపోవడంతో అప్పు చేయాల్సి వచ్చింది. బ్యాంకులు ప్లాటుపై లోను ఇవ్వకపోవడంతో ప్రైవేటుగా అధిక వడ్డీకి అప్పు తీసుకున్నాడు. ఫైనాన్సర్ ప్లాటు తనఖాకు ఒప్పుకోకపోవడంతో సేల్ డీడ్ రూపంలో రిజిస్టర్ చేశాడు. ఆ అప్పు తీర్చలేక ప్లాటు పోగొట్టుకున్నాడు.

> వెలగపూడికి చెందిన ఒక రైతు గత ఐదేళ్లు కౌలు అందక అప్పులపాలయ్యాడు. పొలాలు రాజధానికి ఇవ్వడంతో వ్యవసాయ రుణాలు రాలేదు. రిటర్నబుల్ ప్లాట్లపై బ్యాంకులు అప్పులు ఇవ్వడంలేదు. దీంతో ఆయన కుమార్తె వివాహానికి ప్లాట్లు తనఖా పెట్టి భారీ వడ్డీకి ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పు తీసుకున్నాడు. వడ్డీల భారం పెరిగిపోవడంతో తన ప్లాట్లు అమ్మేసుకుని అప్పు తీర్చాల్సి వచ్చింది.

అమరావతి రైతు రుణ ఘోష..!



- ఎక్కడా రూపాయి అప్పు పుట్టని పరిస్థితి
- గత ప్రభుత్వ వైఖరితో అప్పుల ఊబిలోకి
- ప్రభుత్వం మారినా దక్కని రుణ పరపతి
- ససేమిరా అంటున్న బ్యాంకులు, సొసైటీలు
- ప్రైవేటు ఫైనాన్షియర్ల చేతికి చిక్కి విలవిల
- సేల్‌డీడ్ల రూపంలో ప్లాట్లు కోల్పోతున్న దైన్యం

(గుంటూరు, తుళ్లూరు - ఆంధ్రజ్యోతి)

రాజధానికి భూములివ్వడంతో రైతు తన పరపతిని కోల్పోయాడు. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చేతిలో భూమి లేదని బ్యాంకులు అప్పులివ్వడం లేదు. వ్యవసాయ పరపతి సంఘాలూ రుణాలివ్వడం లేదు. రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులకు దక్కిన ప్రతిఫలం ఇది..! రాజధాని కోసం భూములిచ్చే సమయంలో రైతు ఊహకు కూడా రాని ఈ పరపతి అంశం ఇప్పుడు వారి పాలిట శాపంగా మారింది. రుణ పరపతి కోల్పోవడం ఒక ఎత్తయితే.. ప్రైవేటు ఫైనాన్సర్ల చేతిలో పడి సర్వస్వం కోల్పోవడం మరొక ఎత్తు. రైతుల్లో అనేక మంది ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కూడా కోల్పోయి నిరాశ్రయులుగా మారుతుండడం విషాదకరం.

వైసీపీ ప్రభుత్వ వైఖరితోనే చిక్కులు

గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా రాజధాని నిర్మాణాన్ని ఆపేసింది. రైతులకు కౌలు ఇవ్వకుండా ఆడుకుంది. చేతిలో పనిలేక, కౌలు అందక రాజధాని రైతులు అప్పులపాలయ్యారు. పిల్లల చదువులు, శుభ కార్యాలకు అప్పులు చేయాల్సి వచ్చింది. గతంలో పొలాలపై వ్యవసాయ రుణాలు వచ్చేవి. లేదంటే పొలాలు బ్యాంకుల్లో తనఖా పెట్టి తక్కువ వడ్డీకి రుణాలు తెచ్చుకునేవారు. ఆ అవకాశం లేకపోవడంతో ప్రైవేటు ఫైనాన్సర్లపై ఆధారపడాల్సి వచ్చింది.

సేల్ డీడ్లతో బలైన అన్నదాత

ప్రభుత్వం ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ససేమిరా అనడంతో రైతులు ప్రైవేటు ఫైనాన్సర్లపై ఆధారపడుతున్నారు. అయితే వారు ప్లాట్లను తనఖా పెట్టుకోవడం కాకుండా, రైతులు తమకు ప్లాట్లు అమ్మినట్లు సేల్‌డీడ్లు రాయించుకొని, రిజిస్టర్ చేయించుకున్నారు. అధిక వడ్డీలతో పాటు, ఈ ఖర్చులు కూడా రైతులే భరించాల్సి వచ్చింది. వడ్డీలు, చక్రవడ్డీలతో భారంగా మారిన అప్పులు తీర్చలేక అనేక మంది ప్లాట్లు కోల్పోయారు. ఎవరైనా అప్పు తీర్చినా మళ్లీ తనపేర ప్లాటు రిజిస్టర్ చేయించుకోవడానికి అయ్యే ఖర్చును ఆ రైతే పెట్టుకోవాల్సి వస్తోంది. ఇలా రెండు సార్ల రిజిస్ట్రేషన్ ఖర్చులు రైతులే భరించాల్సి వస్తోంది. రైతుల అప్పులను ఆసరా చేసుకుని ప్లాట్ల రేట్లను కూడా భారీగా తగ్గించి కొంటున్నారు. ప్రస్తుతం గజం రూ.60, 70 వేలు ఉన్న ప్లాట్ల ధరలను రూ.15 నుంచి 20 వేలు తగ్గిస్తున్నారు. ఈ పరిస్థితి నుంచి రైతులను రక్షించాల్సిన బాధ్యత సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

ప్లాట్ల రేట్లు తగ్గించేస్తున్నారు



'రైతుల నుంచి చౌకగా ప్లాట్లు కాజేస్తున్నారు. అప్పులున్నవాళ్లు అమ్ముకోక తప్పదన్న ఉద్దేశంతో గజానికి రూ.15, 20 వేలు తక్కువకు అడుగుతున్నారు. ప్రభుత్వం రుణ పరపతి కల్పిస్తే, బ్యాంకులు రుణాలిస్తే ఈ బాధ ఉండదు.'

- షేక్ సైదులు, తుళ్లూరు

తనఖా పెట్టుకుని రుణాలు ఇవ్వాలి



'గోల్డ్ లోన్ ఇచ్చినట్టుగా ప్లాట్లు మీద కూడా రుణం ఇవ్వమని అడిగాం. బ్యాంకులు కుదరదని చెప్తున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని బ్యాంకర్ల నుంచి రుణాలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.'

- లంకా సుధాకర్, జేఏసీ, వెంకటపాలెం

అప్పులపాలై చనిపోతున్నారు



'వైసీపీ ఐదేళ్ల పాలనలో కౌలు ఇవ్వకపోవడంతో రైతులు అప్పులపాలై, మనోవ్యధతో అనారోగ్యానికి గురై చనిపోతున్నారు. చాలా మంది ఉపాధి లేక వలస పోయారు. ప్లాట్లు పెట్టుకుని రుణాలు ఇవ్వమంటే బ్యాంకర్లు కుదరదని చెబుతున్నారు.'

- కాటా అప్పారావు, అమరావతి రైతు జేఏసీ

ఫైనాన్సర్ల చేతిలో రైతు బలి



'అప్పులు దొరక్క రైతులు ఫైనాన్సర్ల మీద ఆధారపడుతున్నారు. వారి వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, అవి తీర్చలేక ప్లాట్లు కూడా వదిలేసుకుంటున్నారు. అప్పు ఎలాగూ తీర్చలేరన్న ఉద్దేశంతో ఫైనాన్సర్లు ముందుగానే సేల్‌డీడ్ రాయించుకుని సులభంగా రైతుల భూములు కాజేస్తున్నారు. ఇది ఆగాలంటే ప్రభుత్వం గతంలోలా సొసైటీల ద్వారా రుణ పరపతి కల్పించి, తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వాలి.'

- ఇడుపులపాటి సీతారామయ్య, వెలగపూడి

అప్పు పుట్టడం లేదు



'జగన్ ప్రభుత్వంలో కౌలు ఆపేయడంతో అప్పులపాలైపోయాం. పిల్లల చదువులకు, శుభకార్యాలకు కూడా రూపాయి లేక నరకం చూస్తున్నాం. బ్యాంకులు కూడా అప్పులు ఇవ్వకపోవడంతో బయట అప్పులు తెచ్చాం. అవి తీర్చలేక ప్లాట్లు కోల్పోయి నిలువ నీడలేని స్థితికి వస్తున్నాం.'

- కే. గోవిందమ్మ, తుళ్లూరు

---


30 కాదు.. 79 మంది..!

- మహాకుంభమేళా తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్య ఇది..
- స్పష్టం చేస్తున్న ఆస్పత్రుల రికార్డులు
- 'న్యూస్‌లాండ్రీ' పరిశీలనలో వెల్లడి
- '30' తర్వాత మృతుల సంఖ్యపై మళ్లీ ప్రకటన చేయని యూపీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్యపై సంచలన విషయం బయటకు వచ్చింది. ఆ రోజున చనిపోయింది 30 మంది కాదని, 79 మంది అని అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి. తొక్కిసలాటలో 30 మంది మృతిచెందారని యూపీ ప్రభుత్వం గత వారం ప్రకటించగా.. ఆ తర్వాత మృతుల సంఖ్యపై మళ్లీ ప్రకటన చేయలేదు. అయితే ప్రయాగ్‌రాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ మెడికల్ కాలేజ్, స్వరూపరాణి హాస్పిటల్ సహా నాలుగు ఆస్పత్రుల్లో పరిశీలన చేసిన 'న్యూస్‌లాండ్రీ' అనే మీడియా సంస్థ.. జనవరి 29న జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్యను 79గా తేల్చింది. మృతదేహాలను ఒకే ప్రదేశం నుంచి బాధిత కుటుంబాలకు అందజేశామని యూపీ ప్రభుత్వం చెబుతున్న మోతీలాల్ నెహ్రూ మెడికల్ కాలేజ్‌కు న్యూస్‌లాండ్రీ బృందం వెళ్లింది. అక్కడ 69 మందితో కూడిన జాబితాను ఓ అధికారి చూపించారు. వీరంతా మహాకుంభ్ తొక్కిసలాటలో మరణించిన వారేనని, ఆ తర్వాత ఇక్కడకు తీసుకువచ్చినట్లు తెలిసింది. ఫిబ్రవరి 3న 66 మంది మృతదేహాలను బాధిత కుటుంబాలకు అందించగా.. మరో ముగ్గురి గుర్తింపు తెలియలేదని తెలిపారని పేర్కొంది. యూపీ, బిహార్, బెంగాల్, గుజరాత్ తదితర రాష్ట్రాలకు చెందిన ఈ 69 మందిలో 10 మంది పురుషులు కాగా.. మిగతా వారంతా మహిళలే. ఒక మృతదేహానికి కూడా పోస్టుమార్టం చేయలేదని తెలిసింది. వీలైనంత త్వరగా మృతదేహాలను వారికి ఇళ్లకు పంపాలని అధికారులు హడావుడి చేశారని ఓ అధికారి చెప్పారు. అదేవిధంగా స్వరూపరాణి హాస్పిటల్‌కు కూడా న్యూస్‌లాండ్రీ బృందం వెళ్లింది. ఏడుగురు చనిపోయారని, 36 మంది గాయపడ్డారని పేర్కొంటూ అక్కడ ట్రామా సెంటర్‌లోని బులెటిన్ బోర్డులో జాబితాలను అతికించారు. ఈ విషయాన్ని ఆస్పత్రి వైద్య సేవల సూపరింటెండెంట్ ఇన్‌చార్జి అజయ్ సక్సేనా కూడా ధ్రువీకరించారు. 4వ తేదీన అక్కడకు వెళ్లగా.. ఆస్పత్రి గేటు వద్ద స్థానిక పోలీసులు కుంభ్ నుంచి స్వరూపరాణి ఆస్పత్రికి వచ్చిన మృతుల వివరాలను సేకరిస్తున్నారు. వీరి దగ్గర ఆరుగురి మృతికి సంబంధించిన సమాచారం ఉంది. వీరిలో ఇద్దరి పేర్లు ఆస్పత్రి బోర్డులో ఉండడంతో.. మొత్తం 11మంది మృతులను తేల్చారు. ఆస్పత్రి బోర్డులో పేర్కొన్న ఒకరు తొక్కిసలాట ఘటనకు ముందే చనిపోవడంతో.. మరో 10 మృతదేహాల లెక్క తేలింది. దీంతో కుంభమేళా తొక్కిసలాటలో చనిపోయిన వారి సంఖ్య 79గా వెల్లడైందని న్యూస్‌లాండ్రీ పేర్కొంది. దీనిపై వివరణ కోరేందుకు ప్రయాగ్‌రాజ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ అరుణ్‌కుమార్ తివారీని సంప్రదించేందుకు ప్రయత్నించగా.. ఆయన అందుబాటులోకి రాలేదని తెలిపింది. మరోవైపు చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు కూడా బాధిత కుటుంబసభ్యులు ఇబ్బందులు పడుతున్నట్లు పరిశీలనలో వెల్లడైందని పేర్కొంది.



ఢిల్లీ 2025



'మోదీ గ్యారెంటీ' విజయమిది..

అబద్ధాలు, మోసాలు, అవినీతితో కూడిన శీష్ మహల్‌ను నాశనం చేసి ఢిల్లీని 'ఆప్'ద రహితంగా మార్చేందుకు ప్రజలు కృషి చేశారు. ఇది 'మోదీ గ్యారెంటీ' విజయం.. ఢిల్లీ హృదయంలో మోదీ ఉన్నారు. వాగ్దానాలను ఉల్లంఘించే వారికి ఈ తీర్పే గుణపాఠం. పదే పదే తప్పుడు వాగ్దానాలతో మోసం చేయలేరని ప్రజలు తేల్చేశారు.

- కేంద్ర హోంమంత్రి, అమిత్ షా



ప్రజా తీర్పును అంగీకరిస్తున్నాం..

ఢిల్లీ ప్రజల తీర్పును మేం వినయపూర్వకంగా అంగీకరిస్తున్నాం. ఢిల్లీ అభివృద్ధి, స్థానికుల హక్కులు, కాలుష్యం, అధిక ధరలు, అవినీతిపై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.. కాంగ్రెస్ కార్యకర్తలకు, మద్దతిచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు..

- కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ





ఇండియా కూటమి కొనసాగేనా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: జాతీయ స్థాయిలో ఒకలా.. రాష్ట్రాల్లో ఇంకోలా అంటూ.. ఇప్పటికే అంతర్గత విభేదాలతో కొట్టుమిట్టాడుతున్న ఇండియా కూటమి ఉనికి.. ఢిల్లీలో ఆప్ ఓటమితో ప్రశ్నార్థకంగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతృత్వంలో 28 విపక్ష పార్టీలు 'ఇండియా' పేరుతో కూటమిగా ఏర్పడ్డాయి. అప్పుడే అందులోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, ఆప్ మధ్య సీట్ల పంపకంపై విభేదాలు వచ్చాయి. ఎట్టకేలకు ఆ కూటమి.. బీజేపీని సొంతంగా అధికారంలోకి రానివ్వకుండా చేయగలిగింది. కానీ, ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమిలో బీటలు ఎక్కువయ్యాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించే పరిస్థితి లేకుండా పోయింది. హరియాణా, పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్ వేర్వేరుగా పోటీ చేయడంతో రెండు ప్రధాన పార్టీల మధ్య సఖ్యత లేకుండా పోయింది. ఢిల్లీలోనూ అదే పరిస్థితి. ఇండియా కూటమిలో ఉన్నప్పటికీ ఆప్‌పై, కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు, విమర్శలు గుప్పించింది. అలాగని, ఆ పార్టీ కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెల్చుకోలేకపోయింది. మరోవైపు, కూటమిలో కీలకమైన సమాజ్‌వాదీ పార్టీ, టీఎంసీలు ఢిల్లీలో కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు తమ మద్దతు ప్రకటించాయి. ఇండియా కూటమికి ఎవరు నేతృత్వం వహించాలన్నదానిపైనా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇకపై ఇండియా కూటమి కొనసాగుతుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇండియా కూటమిలోనే ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే కూటమి పనితీరుపై బహిరంగంగానే తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీలో ఆప్ ఓటమితో ఇండియా కూటమిలోని పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 8కి పడిపోయింది. కర్ణాటక, జమ్మూకశ్మీర్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్.. ఈ రాష్ట్రాల్లోనే ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్నాయి. ఈ ఏడాది బిహార్, వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్, తర్వాత ఏడాది ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

కొంపముంచిన మద్యం కుంభకోణం

అవినీతిపై పోరాడిన కేజ్రీవాల్‌పైనే అవినీతి ఆరోపణ.. ఏడాదిన్నరపాటు జైలుకు.. పాలనకు దూరం

ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై వచ్చిన ప్రధానమైన అవినీతి ఆరోపణ ఏమిటి!?

మద్యం కుంభకోణం

కేజ్రీవాల్ జైలుకెళ్లడానికి.. ఏడాదిన్నరపాటు పాలనకు దూరం కావడానికి కారణం ఏమిటి!?

మద్యం కుంభకోణం

ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడానికి కారణాల్లో ఒకటి ఏమిటి!?

మద్యం కుంభకోణం



..ఇప్పుడు ఢిల్లీ రాజకీయ వర్గాల్లో ప్రధానంగా జరుగుతున్న చర్చ ఇది! అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించి చివరికి అవినీతి ఆరోపణల్లో కేజ్రీవాల్ కూరుకుపోవడానికి మద్యం కుంభకోణమే కారణమని, బీఆర్ఎస్‌తో అంటకాగి తీహార్ జైలు ఊచలు లెక్కించడమే కాకుండా ఇప్పుడు అధికారాన్ని కూడా కోల్పోయారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. నిజానికి, మద్యం కుంభకోణం తెరపైకి వచ్చే వరకూ కేజ్రీవాల్‌పై పెద్దగా అవినీతి ఆరోపణలు లేవు. కేసీఆర్ తనయ, బీఆర్ఎస్ నాయకురాలు కవిత ఢిల్లీలో మద్యం వ్యాపారానికి పావులు కదిపారు. ఇందులో భాగంగా తమకు అనుకూలంగా నిబంధనలను మార్చుకోవడానికి ప్రలోభాలను ఆశ చూపారు. సరిగ్గా, ఈ అంశాన్నే తమకు అనుకూలంగా మార్చుకున్న బీజేపీ.. సీబీఐ, ఈడీలను రంగంలోకి దింపింది. ఈ కేసులో తొలుత ఢిల్లీ సర్కారులో ఎక్సైజ్ శాఖను చూసిన సిసోడియా జైలు పాలయ్యారు. ఇదే కేసులో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి సత్యేంద్ర జైన్, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి విజయ్ నాయర్, ఎంపీ సంజయ్ సింగ్‌తో పాటు అప్పటి సీఎం కేజ్రీవాల్ కూడా జైలు పాలయ్యారు. వీరంతా ఏడాది నుంచి ఏడాదిన్నరపాటు జైల్లోనే మగ్గారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిన్నర ముందు మాత్రమే ఒకరి తర్వాత మరొకరు బయటకు వచ్చారు. ఇవే ఆరోపణల కారణంగా ఆ తర్వాత కేజ్రీవాల్ సీఎం పదవి నుంచి కూడా దిగిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలన్నీ ఆప్ పాలన, పథకాల అమలుపై తీవ్ర ప్రభావం చూపించాయి. గత రెండు ఎన్నికల్లో (2015, 2020) అవినీతికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆప్ నేతలు ఈసారి ఆ ప్రస్తావనే చేయలేని పరిస్థితి ఎదురైంది. సరికదా.. కేజ్రీవాల్‌పై అవినీతి ఆరోపణలు చేయడానికి బీజేపీకి వజ్రాయుధం దొరికింది. కేజ్రీవాల్, సిసోడియా అరెస్టులతో ఆప్ ఇమేజ్ తీవ్రంగా దెబ్బతింది.



సిసోడియా జైలు నుంచి విడుదలైన సందర్భంగా కేజ్రీవాల్ ఆలింగనం(ఫైల్)

అడుగడుగునా ఎల్జీ అడ్డంకులు

ఢిల్లీలో ఆప్ ఓటమికి ప్రధాన కారణాల్లో మరొకటి కేజ్రీవాల్ పాలనకు లెఫ్టినెంట్ గవర్నర్ అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం. కేజ్రీవాల్ ప్రధాన విమర్శకుడు కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీ నేతల కంటే ఆయనే ఎక్కువ విమర్శలూ చేశారు. ప్రధాన పథకాల అమలు, అధికారులపై పట్టు కోసం ఆప్ సర్కారు, ఎల్జీ మధ్య విమర్శలు, న్యాయ వివాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఎన్నికల ముందు ఆప్ పాలనను ఎల్జీ తూలనాడారు. ఆయన జోక్యం కారణంగానే మంచినీటి సరఫరా, మొహల్లా క్లీనిక్‌లు, విద్యుత్తు సబ్సిడీలు వంటి వాటి అమల్లో జాప్యం జరిగేది. ఎక్సైజ్ పాలసీపై సీబీఐ విచారణకు ఆదేశించింది కూడా ఆయనే. ఇక, పాలనాపరమైన నిర్ణయాలకు సంబంధించి ఎల్జీతో ఢిల్లీ ప్రభుత్వం నిరంతరం పోరాడాల్సి వచ్చింది. సుప్రీం కోర్టులో కేసులూ వేయాల్సి వచ్చింది. సర్వీసు వ్యవహారాల్లో ఎల్జీకి సంపూర్ణ అధికారాలు ఇచ్చే నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (సవరణ) చట్టం, 2021ను పార్లమెంటు ఆమోదించింది. దీనిపైనా ఆప్ సర్కారు సుప్రీంలో పోరాడాల్సి వచ్చింది. ఇలా ప్రతి విషయంలోనూ ఇటు ఎల్జీతో అటు సుప్రీం కోర్టులో నిత్యం పోరాడాల్సి రావడం ఆప్ పాలనపై ప్రభావం చూపిందనే విమర్శలు ఉన్నాయి. -సెంట్రల్ డెస్క్

ఇదో చరిత్రాత్మక తీర్పు..

ఢిల్లీ ప్రజలు అవినీతిని కాదని సమగ్రతను, అబద్ధాన్ని కాదని నిజాన్ని ఎంచుకున్నారు. ఇదో చరిత్రాత్మక తీర్పు.. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వమే బీజేపీ విజయానికి కారణం. ఆయన దార్శనికతపై దేశ రాజధాని ప్రజలు నమ్మకం ఉంచారు. బీజేపీకి ఓటేసి గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు.

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు, జేపీ నడ్డా

ఢిల్లీ ప్రజలు అవకాశమివ్వలేదు..

ఆప్ సర్కారుకు వ్యతిరేకంగా పోరాడటంలో కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ పాలించడానికి ప్రజలు అవకాశమివ్వలేదు. ఏదేమైనా ప్రజాభిప్రాయాన్ని అంగీకరిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఢిల్లీలో కాలుష్య నియంత్రణ, యమునా నదిని శుభ్రపర్చడం, మంచినీరు, విద్యుత్తు, రోడ్లు, అభివృద్ధి కోసం ప్రజలతో కలసి పోరాడుతాం.

- కాంగ్రెస్ అధ్యక్షుడు, మల్లికార్జున ఖర్గే

ఇంకా మీలో మీరు కొట్టుకోండి!

ఇంకా మీలో (కాంగ్రెస్-ఆప్) మీరు కొట్టుకుంటూనే ఉండండి.. ఎవరో ఒకరు నాశనమయ్యే వరకు ఇలాగే చేయండి..

- ఒమర్ అబ్దుల్లా, జమ్మూ కశ్మీర్ సీఎం

మోదీపై నమ్మకానికి నిదర్శనం

ఢిల్లీలో చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్న బీజేపీ నాయకత్వానికి అభినందనలు. ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి విధానానికి ఢిల్లీ ప్రజలు తమ ఓటుతో బాసటగా నిలిచారు. మోదీపై ప్రజల నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనం.

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

బీజేపీ విజయం హర్షణీయం

ఢిల్లీలో బీజేపీ విజయం సాధించడం హర్షణీయం. డబుల్ ఇంజన్ సర్కార్‌తో దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరతాయి.

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఢిల్లీ అసెంబ్లీలో తగ్గిన మహిళలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీ విధాన సభలో మహిళల ప్రాతినిధ్యం తగ్గింది. గత ఎన్నికల్లో 8 మంది మహిళలు అసెంబ్లీకి ఎన్నికవ్వగా.. ఈసారి ఐదుగురే విజయం సాధించారు. గెలిచిన వారిలో బీజేపీ నుంచి రేఖాగుప్తా(షాలిమార్‌బాగ్), పూనమ్ శర్మ(వజీర్‌పూర్), నీలమ్ పహల్వాన్(నజాఫ్‌గఢ్), శిఖారాయ్(గ్రేటర్ కైలాశ్), ఆప్ నుంచి తాజా మాజీ సీఎం అతిశీ మాత్రమే గెలిచారు. కాగా.. ఈ సారి ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికైన వారిలో బీజేపీ అభ్యర్థి కర్నాలీ సింగ్ రూ.259 కోట్ల ఆస్తులతో అత్యంత ధనికుడిగా నిలిచారు. 31 ఏళ్ల ఉమాంగ్ బజాజ్ అత్యంత పిన్నవయస్కుడు కాగా.. 73ఏళ్ల తిలక్‌రామ్ గుప్తా అత్యంత పెద్దవాడిగా ఉన్నారు. అత్యంత కేసులున్న ఎమ్మెల్యేగా ఆప్‌నకు చెందిన అమానతుల్లా ఖాన్(19 కేసులు) ఉన్నారు.

ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు సక్సెస్!

» షహదారాలో బీజేపీ అభ్యర్థి విజయం



ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, పక్కన అభ్యర్థి సంజయ్ గోయెల్(ఫైల్)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మద్దతుగా సీఎం చంద్రబాబు చేసిన ప్రచారం సక్సెస్ అయ్యింది. షహదారా నియోజకవర్గంలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో కలిసి చేసిన ప్రచారం బీజేపీకి లాభించింది. కూటమి అభ్యర్థి సంజయ్ గోయెల్ విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన తన సమీప ప్రత్యర్థి జితేందర్‌సింగ్‌పై 5,178 ఓట్లతో సంజయ్ గోయెల్ విజయం సాధించారు. కాగా, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికలలో షహదారాలో ఆప్ విజయం సాధించింది. ఈసారి మాత్రం చంద్రబాబు ఎన్నికల రంగంలో దిగడంతో ఆ నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న తెలుగు ప్రజలు బీజేపీకే పట్టంకట్టారు. మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారం చేసిన త్రీనగర్‌లో బీజేపీ అభ్యర్థి తిలక్‌రామ్ గుప్తా సుమారు 16 వేల ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థిపై విజయం సాధించారు.

ప్రజల నమ్మకాన్ని కేజ్రీ వమ్ము చేశారు: పెమ్మసాని

ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆయన వమ్ము చేశారని, దాని ఫలితమే ఢిల్లీ తీర్పు అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. 'అవినీతి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు' అని మరో కేంద్ర మంత్రి మరో మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఢిల్లీ బీజేపీ అఖండ విజయం ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ అన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయ ప్రయోగం విఫలం?

కేజ్రీవాల్ సహా ఆప్ దిగ్గజ నేతల ఓటమితో పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం

» అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఆవిర్భవించి అవే ఆరోపణలతో విలవిల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి8: భారత్‌లో రాజకీయ పార్టీల మనుగడ కులం, మతం, ప్రాంతం, భాషలపై ఆధారపడి ఉండటం సాధారణమే. అయితే వీటి అవసరం లేకుండానే ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. 2011లో ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా అవినీతికి వ్యతిరేకంగా లోక్‌జన్‌పాల్ వ్యవస్థ కోసం గాంధేయవాది అన్నాహజారే ఉద్యమించారు. ఆ సమయంలో హజారే వెంట ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించారు. స్వయంగా అన్నా హజారే వద్దని నివారించినా కేజ్రీవాల్ ఆప్‌ను ప్రారంభించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడతామని, సుపరిపాలన అందిస్తామని, సంప్రదాయ రాజకీయ పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా నిలబెడతానని నాడు కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. పార్టీ పేరులోనే ఆమ్ ఆద్మీ ఉండటంతో సామాన్యులకు చేరువయ్యారు. మధ్యతరగతి వర్గానికి కూడా దగ్గరయ్యారు. ఐఆర్ఎస్ అధికారి కావడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడతానని హామీ ఇవ్వడంతో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వెంటే నడిచారు.



2013 నుంచి 2022 దాకా తిరుగులేదు

2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలిసారి ఓడించారు. 28 చోట్ల మాత్రమే గెలిచినా కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. 49 రోజుల్లోనే ప్రభుత్వం కూలిపోయింది. 2015, 2020 సంవత్సరాల్లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆప్‌నకు మళ్లీ పెద్ద ఎత్తున పట్టం కట్టారు. 2022లో పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆప్ చిత్తుగా ఓడించింది. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రత్యామ్నాయం తామేనని కేజ్రీవాల్ ప్రకటించుకున్నారు. ఎమర్జెన్సీ సమయంలో జయప్రకాశ్ నారాయణ్ తరహాలో దేశంలో కేజ్రీవాల్ ప్రధాన ప్రత్యామ్నాయ రాజకీయ నేతగా, ఆశాకిరణంగా కనిపించారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో పోటీ చేసి ఓట్ల శాతాన్ని పెంచుకున్న ఆప్ జాతీయ పార్టీ స్థాయికి ఎదిగింది. అయితే చూస్తుండగానే ఆప్ ప్రభను కోల్పోవడం ప్రారంభమైంది. 2020లో ఢిల్లీలో మూడోసారి అధికారంలోకి వచ్చాక ఆప్‌ను అవినీతి ఆరోపణలు వెంటాడాయి. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించి వచ్చిన పార్టీ చివరకు అవే ఆరోపణలకు చిక్కింది. ఢిల్లీ మద్యం కుంభకోణం, మనీలాండరింగ్ ఆరోపణలు, రూ.33 కోట్ల ప్రజాధనంతో రాజభవనం(శీశ్‌మహల్) లాంటి ఇల్లు కట్టుకోవడం విమర్శలకు తావిచ్చింది. మద్యం కుంభకోణంలో ఆప్ నేతలతో పాటు స్వయంగా కేజ్రీవాల్ కూడా తీహార్ జైలుకెళ్లి రావడంతో సామాన్యుల్లో నమ్మకం సన్నగిల్లింది. కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్రజైన్ లాంటి దిగ్గజ నేతలంతా ఓడిపోవడంతో ఆప్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

హస్తం హ్యాట్రిక్ 'సున్నా'

» మూడోసారీ ఢిల్లీలో ఖాతా తెరవని కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: గతమెంతో ఘనకీర్తి కలిగిన కాంగ్రెస్‌కు ఢిల్లీలో మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారీ ఖాతా తెరవలేక 'సున్నా'ల హ్యాట్రిక్ నమోదు చేసింది. అంతేకాదు.. 2014 నుంచి మూడుసార్లు పార్లమెంటు ఎన్నికల్లోనూ సీట్లు గెలవలేక చతికిలబడింది. దీంతో.. ఒకప్పుడు వరుసగా మూడుసార్లు గెలిచి 15 ఏళ్లపాటు ఢిల్లీని ఏలిన హస్తం పార్టీ ఇంతటి దయనీయ స్థితికి దిగజారడం ఆ పార్టీ నేతలను ఆందోళనకు గురి చేస్తోంది. దేశ రాజధానిలో పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చింది. 1998లో తొలిసారి ఢిల్లీలో గెలుపొందిన కాంగ్రెస్.. ఆ తరువాత వరుసగా 2003, 2008 ఎన్నికల్లో నాటి సీఎం షీలా దీక్షిత్ సారథ్యంలో విజయం సాధించింది. అప్పట్లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉండడం కూడా ఢిల్లీలో కాంగ్రెస్‌కు కలిసివచ్చింది. అయితే 2013లో ప్రభుత్వ వ్యవస్థల్లో వేళ్లూనుకుపోయిన అవినీతిని ప్రశ్నిస్తూ అరవింద్ కేజ్రీవాల్ ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ.. కాంగ్రెస్‌కు సవాలు విసిరింది. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఆప్ దెబ్బకు కాంగ్రెస్ 43 సీట్ల నుంచి 8 సీట్లకు పడిపోయింది. ఓటింగ్ శాతం కూడా 40.31 నుంచి 24.55 శాతానికి దిగజారింది. అనంతరం 2015 ఎన్నికల్లో ఈ పరిస్థితి మరింత దిగజారి ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. 2020 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. ఆప్ వరుసగా మూడోసారి ఢిల్లీ పీఠాన్ని దక్కించుకుంది. తాజా ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విషయంలో ఫలితం మాత్రం మారలేదు.



ఆప్‌ను ముంచిన కాంగ్రెస్!

» బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చిన హస్తం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉండి కూడా.. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ విడివిడిగా పోటీ చేయడం వల్లే బీజేపీ గెలిచిందా? బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చడం ద్వారా ఆప్ అవకాశాలను కాంగ్రెస్ దెబ్బతీసిందా? అంటే.. ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే ఇది నిజమేనన్న అభిప్రాయాలు కలుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో 48 సీట్లతో విజేతగా నిలిచిన బీజేపీకి మొత్తం 45.56 శాతం ఓట్లు రాగా, 22 సీట్లతో సరిపెట్టుకున్న ఆమ్ ఆద్మీ పార్టీకి 43.57 శాతం ఓట్లు వచ్చాయి. ఈ రెండు పార్టీలకు మధ్య వ్యత్యాసం కేవలం 1.99 శాతం మాత్రమే. కాగా, ఒక్క సీటు కూడా గెలుచుకోలేక చతికిలబడ్డ కాంగ్రెస్‌కు 6.34 శాతం ఓట్లు దక్కాయి. అయితే ఆప్, కాంగ్రెస్‌కు కలిపితే 49.91 శాతం ఓట్లు లభించాయి. ఇది బీజేపీ కన్నా 4.35 శాతం ఎక్కువ. అంతేకాదు.. బీజేపీ అభ్యర్థులు విజయం సాధించిన 14 నియోజకవర్గాల్లో వారికి దక్కిన మెజారిటీ కన్నా ఆయా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఈ స్థానాల్లో కాంగ్రెస్ ఓట్లను చీల్చకపోతే మళ్లీ ఆప్ అధికారంలోకి రాగలిగేదని గణాంక వివరాలు చెబుతున్నాయి. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, సోమ్‌నాథ్ భారతి, సౌరవ్ భరద్వాజ్‌తోపాటు పలువురు ఆప్ నేతలు కాంగ్రెస్ ఓట్లు చీల్చడం వల్లే పరాజయం పాలయ్యారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు వచ్చిన 4,568 ఓట్ల వల్లే కేజ్రీవాల్ ఓడిపోయారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్‌సింగ్ వర్మ 4,089 ఓట్ల మెజారిటీ మాత్రమే సాధించారు. కాగా, జంగ్‌పురాలో మనీశ్ సిసోడియా కేవలం 675 ఓట్లతో పరాజయం పాలయ్యారు. ఇక్కడ. కాంగ్రెస్ అభ్యర్థికి 7350 ఓట్లు లభించాయి. సంగం విహార్ నియోజకవర్గంలోనైతే బీజేపీ అభ్యర్థి చందన్‌కుమార్ చౌదరి కేవలం 344 ఓట్లతో ఆప్ అభ్యర్థిపై గెలుపొందగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 15,863 ఓట్లు వచ్చాయి.



ఓట్ల లెక్కింపు సమయంలోనే నిర్మానుష్యంగా ఢిల్లీలోని ఆప్ కార్యాలయం

ఇండియా కూటమిలో అనైక్యత వల్లే..

ఇండియా కూటమిలోని పార్టీల అనైక్యత ఢిల్లీలో బీజేపీ గెలుపునకు కారణమైందని వివిధ పార్టీల నేతలు అన్నారు. విడిపోతే పడిపోతామని తెలిసీ కాంగ్రెస్, ఆప్ పొరపాటు చేశాయని పేర్కొన్నారు. ఢిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. 'ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి' అంటూ రెండు పార్టీలకు చురకలంటించారు. కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేసి ఉంటే బీజేపీ గెలిచే అవకాశమే ఉండేది కాదని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీయే ఎక్కువ బాధ్యత తీసుకోవాల్సిందని సీపీఐ నేత డి.రాజా అభిప్రాయపడ్డారు. అయితే ఆప్ ఓటమికి తమ పార్టీ కారణం కాదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనతే అన్నారు. ఆప్‌ను గెలిపించడం తమ బాధ్యత కాదన్నారు. గతంలో కేజ్రీవాల్ కూడా గోవా, హరియాణా, గుజరాత్, ఉత్తరాఖండ్ ఎన్నికల్లో ఆప్‌ను పోటీలో నిలిపి ప్రచారం చేశారని, ఫలితంగా ఓట్లు చీలిపోయి.. గోవా, ఉత్తరాఖండ్‌లలో తాము అధికారం దక్కించుకునే అవకాశాన్ని కోల్పోయామని పేర్కొన్నారు.

కేజ్రీవాల్‌కు ఆప్‌ద!

క్యాడర్‌ను బీజేపీ లాగేసే ప్రమాదం

ఢిల్లీలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) భవిష్యత్ ఏమిటి? గోవా నుంచి ఢిల్లీ వరకు తమ పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటుందా? ఒకవేళ బీజేపీ 'ఆపరేషన్ కమల్'ను ప్రారంభిస్తే.. తుడిచిపెట్టుకుపోతుందా? ఇప్పుడు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముందు ఉన్న అతిపెద్ద సవాల్ ఇది.! ప్రస్తుతం 92 మంది ఎమ్మెల్యేలతో ఆప్ పంజాబ్‌లో అధికారంలో ఉంది. ఢిల్లీ తాజా ఎన్నికల్లో 22 స్థానాలను నిలబెట్టుకుంది. వీటితోపాటు.. గుజరాత్‌లో ఐదుగురు, గోవాలో ఇద్దరు, జమ్మూకశ్మీర్‌లో ఒకరు చొప్పున ఆప్ ఎమ్మెల్యేలున్నారు. లోక్‌సభలో ఆప్ బలం మూడు మాత్రమే..! మోదీ-షా ద్వయం ఒకవేళ 'ఆపరేషన్ కమల్'ను ప్రకటిస్తే.. వీరిలో ఎంతమంది ఆప్‌ను వీడుతారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న..! ఢిల్లీ ఎన్నికలకు ముందే.. ఎనిమిది మంది ఆప్ సిటింగ్ ఎమ్మెల్యేలు కేజ్రీవాల్‌పై విమర్శలు చేస్తూ.. బీజేపీ పంచన చేరారు. శుక్రవారం పార్టీ అభ్యర్థులతో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "16 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు నాకు సమాచారం ఉంది. ఒక్కొక్కరికీ రూ.15 కోట్లు ఇచ్చి, బీజేపీలో చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నారు" అని వ్యాఖ్యానించారు. అదే జరిగితే.. ఢిల్లీలో ఆప్ పరిస్థితి ఏమిటనేదానికి ప్రస్తుతానికి సమాధానాల్లేవని విశ్లేషకులు చెబుతున్నారు. జాతీయ స్థాయిలో ఇప్పుడు బీజేపీ-కాంగ్రెస్ మాత్రమే తలపడుతున్నాయి. క్రమంగా అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు చెక్ పెట్టేలా బీజేపీ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ ఇప్పటికే ఒడిసాలో బీజేడీ, మహారాష్ట్రలో ఎన్సీపీ-శివసేన కూటమి, అసోంలో ఏజీపీ వంటి పార్టీలకు చెక్‌పెట్టి.. కాంగ్రెస్ కంచుకోటలైన పలు రాష్ట్రాల్లో పాగా వేసింది. ఈ క్రమంలో గోవా, గుజరాత్, జమ్మూకశ్మీర్, ఢిల్లీల్లో ఆప్‌ను అడ్డు తొలగించే దిశలో మోదీ-షా ద్వయం వ్యూహరచన చేస్తే.. కేజ్రీవాల్ తిరిగి కోలుకోవడం కష్టమనే అభిప్రాయాలున్నాయి. - సెంట్రల్ డెస్క్






మద్యం కుంభకోణమే ముంచింది!

అదే కేజ్రీవాల్ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చింది

'లిక్కర్', అక్రమార్జనపైనే ఆప్ నేతల దృష్టి

అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలన్నా వినలేదు

కేజ్రీవాల్ మరో మార్గాన్ని ఎంచుకున్నారు: అన్నా హజారే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పరాజయం స్వయంకృతం అని సామాజిక కార్యకర్త అన్నా హజారే వ్యాఖ్యానించారు. ఆప్ నేతలు మద్యం విధానం, అక్రమార్జనపైనే దృష్టి పెట్టి ఓటమి కొని తెచ్చుకున్నారని విమర్శించారు. మద్యం విధానం కుంభకోణంతో కేజ్రీవాల్ ప్రతిష్ఠపై మచ్చ పడిందని, అందుకే ఆ పార్టీకి తక్కువ ఓట్లు పడ్డాయన్నారు. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాలని కేజ్రీవాల్‌కు తాను చాలా కాలంగా చెబుతూ వచ్చానని, ఆయన వినిపించుకోలేదని పేర్కొన్నారు. కేజ్రీవాల్ నుంచి తాను ఎంతో ఆశించానని, ఆయన మరో మార్గాన్ని ఎంచుకున్నారని, సమాజహితం గురించి కాకుండా రాజకీయపరంగానే కేజ్రీవాల్ ఆలోచించారని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలనే బాధ్యతను గుర్తెరగడంలో కేజ్రీవాల్ విఫలమయ్యారని విమర్శించారు. నీతిమంతమైన రాజకీయాల గురించి మాట్లాడే కేజ్రీవాల్ స్వయంగా మద్యం విధానం కుంభకోణంలో ఇరుక్కోవడాన్ని ప్రజలే చూశారన్నారు.



చీపురునే ఊడ్చేసింది!

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన సంగతి తెలిసిందే. శనివారం ఫలితాలు వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ ఊహించినట్లు.. కౌంటింగ్ ప్రారంభం నుంచే బీజేపీ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఆప్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగినట్లు కనిపించినా.. చివరికి, మ్యాజిక్ మార్కు (36) దాటి 48 సీట్లతో కమలం వికసించింది. ఆప్ అభ్యర్థి మహమ్మద్ ఇక్బాల్ అత్యధికంగా 42,724 ఓట్ల ఆధిక్యం సాధిస్తే.. బీజేపీ అభ్యర్థి చందన్ కుమార్ చౌదరి అత్యల్పంగా 344 ఓట్ల మెజారిటీతో బయటపడ్డారు.

మధ్య తరగతి మ్యాజిక్!


దేశ రాజధానిలో మధ్య తరగతి మరీ ముఖ్యంగా వేతన జీవులే ఎక్కువ. ఈసారి ఇక్కడ ఎలాగైనా గెలవాలని కంకణం కట్టుకున్న బీజేపీ మధ్య తరగతి ఓటర్లపై కన్నేసింది. వారిపై వరాల వర్షం కురిపించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీని ప్రకటించింది. బడ్జెట్లో ఏకంగా రూ.12.75 లక్షల వార్షికాదాయం వరకూ ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చింది. ఫలితంగా.. గత ఎన్నికల్లో ఆప్‌కు మద్దతు ఇచ్చిన వేతన జీవులంతా ఈసారి బీజేపీకి ఓటేశారు. ఇక, తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ఆప్ ధీమాగా ఉంది! ఈసారి మరిన్ని సంక్షేమ పథకాలనూ ప్రకటించింది! కానీ, ఆప్‌ను మించి మ్యానిఫెస్టోలో బీజేపీ హామీలు గుప్పించింది. సంక్షేమ ఓటర్లలో చీలిక తీసుకొచ్చింది! పీఆర్సీ, ఐటీ, హామీల వర్షంతో 58 జనరల్ స్థానాల్లో 44 సీట్లను బీజేపీ గెలుచుకుంటే.. ఆప్ 14 స్థానాలకే పరిమితమైంది. బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించిన మరో వర్గం 'జాట్లు'! హరియాణాలో బీజేపీకి అండగా నిలిచిన జాట్ వర్గం ఢిల్లీలోనూ విజయ తీరాలకు చేర్చింది. కేజ్రీవాల్‌పై ఆ వర్గానికి చెందిన పర్వేష్ వర్మను రంగంలోకి దింపింది. ఫలితంగా జాట్ ప్రాబల్యం ఉన్న పశ్చిమ ఢిల్లీలోని 12 సీట్లలో బీజేపీ ఏకంగా 11 స్థానాల్లో విజయం సాధించింది. ఇక, ముస్లింలు తమకే ఓటు వేస్తారని కాంగ్రెస్ ఆశలు పెట్టుకున్నా.. ఆ వర్గమంతా ఆప్‌నే ఆదరించారు. ఫలితంగా, వారి ప్రాబల్యమున్న 15 నియోజకవర్గాల్లో 12 సీట్లు చీపురు ఖాతాలో పడ్డాయి.

ఓట్ల చీలికతో చెల్లాచెదురు

బీజేపీని ఢీకొట్టాలంటే 15 శాతం ఓట్ల ఆధిక్యం ఇవ్వాలని కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. కానీ, గత ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతమే ఆరు శాతం తగ్గిపోయింది. ఇక్కడే బీజేపీ గెలుపు కొంత ఖాయమైందని విశ్లేషకులు భావించారు. ఇక, ఫలితాల్లో బీజేపీ, ఆప్ మధ్య హోరాహోరీ నెలకొంది. ఆప్ కంటే బీజేపీ కేవలం 1.99 శాతం ఓట్లనే ఎక్కువ సాధించింది. రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా దాదాపు రెండు లక్షలు. కానీ, ఆప్ కంటే బీజేపీ 36 సీట్లను అధికంగా సాధించింది. ఇందుకు ఒక కారణం.. కాంగ్రెస్ చీల్చిన ఓట్లేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల్లో 4.26 శాతం ఓట్లను సాధించిన కాంగ్రెస్.. ఈసారి 6.34 శాతం ఓట్లను సాధించింది. ఆ పార్టీ ఓటు బ్యాంకు 2.18 శాతం పెరిగింది. అదే సమయంలో, ఆప్, బీజేపీ మధ్య ఓట్ల వ్యత్యాసం 1.99 శాతం మాత్రమే. దీనిని బలపరుస్తూ.. ఏకంగా 14 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల మెజారిటీ కంటే కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం. చివరిగా, అధికారంలో ఉన్నప్పుడు అహంకారం ప్రదర్శించిన ముఖ్యమంత్రులు అందరినీ ఓటర్లు ఇంటికి పంపారు! ఇప్పుడు కేజ్రీవాల్ వంతు వచ్చిందంతే! ఢిల్లీలో ఆప్‌ను ఓడించాలంటే మోదీ మరో జన్మ ఎత్తాలంటూ పదే పదే వ్యాఖ్యానించారు. ఓటర్లు ఆ ధీమాకు చెక్ పెట్టారు!!



భూపాల్‌లో ఆప్‌ను ఊడ్చిపారేశామంటూ బీజేపీ కార్యకర్తల వినూత్న సంబరాలు





సీఎం రేసులో పర్వేశ్‌వర్మ?

కేజ్రీవాల్‌పై 4 వేల ఓట్ల మెజారిటీతో విజయం

రేసులో బిధూరీ, మనోజ్ తివారీ, స్మృతి పేర్లూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ పేరు ఢిల్లీ సీఎం రేసులో మొదటగా, ఎక్కువగా వినిపిస్తోంది. ఈయన ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. పర్వేశ్ వర్మ కేజ్రీవాల్‌పై 4వేల ఓట్ల మెజారిటీతో గెలుపొంది జెయింట్ కిల్లర్‌గా మారారు. ఇదే స్థానంలో పోటీ చేసిన ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ కేవలం 4,254 ఓట్లను మాత్రమే సాధించారు. ఇక, బీజేపీ ఢిల్లీ నేతల్లో కీలకమైన రమేశ్ బిధూరీ పేరు కూడా సీఎం రేసులో ఉంది. ఎన్నికల ప్రచారంలో సీఎం అతీశి తండ్రిపై బిధూరీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అతీశి చేతిలో బిధూరీ ఓడిపోయారు. సీఎం రేసులో సుష్మా స్వరాజ్ కూతురు బాన్సురీ స్వరాజ్, స్మృతి ఇరానీ, మనోజ్ తివారీ, వీరేంద్ర సచ్‌దేవ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో పర్వేశ్ వర్మ ఒక్కరే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు.

● **ఎవరీ వర్మ?**

ముండ్కా నియోజకవర్గం నుంచి 2013 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా పర్వేశ్ వర్మ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 2014-2024 మధ్యలో పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఉన్నారు. 2019లో రికార్డు స్థాయిలో 5.78లక్షల మెజారిటీతో గెలుపొందారు. అయితే, వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో 2024లో ఆయనకు బీజేపీ టికెట్ నిరాకరించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌పై పర్వేశ్ వర్మనే రంగంలోకి దించింది.

అత్యధికం	అత్యల్పం
42,724	344
మతియామహల్ నియోజకవర్గం	సంగమ్‌విహార్ నియోజకవర్గం

aap మెజారిటీ

డబుల్ ఇంజన్ సర్కార్!

బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కార్' నినాదం కూడా ఈ ఎన్నికల్లో బాగానే పనిచేసింది. ఆప్ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య విభేదాలతో పాలన సజావుగా సాగడం లేదని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే లెఫ్టినెంట్ గవర్నర్‌తో సఖ్యత ఏర్పడి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని ఓటర్లు భావించారు. కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయడం కూడా బీజేపీకి కలిసివచ్చింది. బలహీనవర్గాలు, మైనార్టీలు, దళితులు.. కాంగ్రెస్, ఆప్ పార్టీలవైపు చీలిపోయారు. కాంగ్రెస్ కూడా 'ఆప్' ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించడం బీజేపీకి కలిసివచ్చింది. తెలుగు మాట్లాడేవారు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు ప్రచారం కమలనాథులకు కలిసివచ్చింది.

మోదీ, షా హవా..!

ఢిల్లీ బీజేపీ విజయంలో ప్రధాని మోదీ గాలి జోరుగా వీచింది. ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగానే ప్రకటించకపోయినా.. మోదీ ప్రజాదరణ ఓట్లు కురిసేలా చేసింది. ఆప్‌ను ఢిల్లీకి ఆప్దా(విపత్తు)గా అభివర్ణించారు. ఎన్నికల ప్రచారం చివరి మూడు రోజులు ఎన్డీయే మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన, జనసేనలను రంగంలోకి దించడం మరింత కలిసి వచ్చింది. కేంద్రమంత్రులు, 300 మంది ఎంపీలను బీజేపీ అధినాయకత్వం రంగంలోకి దింపింది.

హిందూత్వ తోడ్పాటు

ఢిల్లీ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వైపు మొగ్గు చూపడానికి 'హిందూత్వ' అంశం ప్రధానంగా తోడ్పడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పౌరసత్వ చట్టంపై షాహీన్‌బాగ్‌లో నిరసనలు, ఢిల్లీలోని పలు ప్రాంతాలలో అల్లర్లు, జామియామిలియా, జేఎన్‌యూలో విద్యార్థుల ఆందోళన, ఢిల్లీ యూనివర్సిటీలో ఏబీవీపీ ప్రాబల్యం మొదలైనవన్నీ గత ఎన్నికల్లో కేజ్రీవాల్ దాటిని అడ్డుకోలేకపోయాయి. ఈసారి మాత్రం హిందూత్వ పవనాలు ఢిల్లీలో బలంగా వీచినట్లు తెలుస్తోంది.

బీజేపీకి ధనిక, ఆప్‌కు పేద ఓటర్లు జై..!

ఢిల్లీ, ఫిబ్రవరి 8: దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లోని ఆస్తుల విలువ పరంగా పేద, ధనిక, మధ్యస్థాయి అంటూ విభజించి తీసిన లెక్కల్లో.. బీజేపీ ధనిక నియోజకవర్గాల్లో సత్తా చాటగా, ఆప్‌కు పేద నియోజకవర్గాల్లోని ప్రజలు జై కొట్టారు. 2025 ఎన్నికల్లో బీజేపీ ధనిక నియోజకవర్గాల్లో 52.6 శాతం ఓట్లు, పేద నియోజకవర్గాల్లో 42.2 శాతం ఓట్లను సాధించింది. ఇక ఆప్ గత ఎన్నికలతో పోలిస్తే 8.2 శాతం తక్కువగా పేద నియోజకవర్గాల్లో 48.3 శాతం ఓట్లు దక్కించుకోగా, ధనిక నియోజకవర్గాల్లో 12 శాతం తక్కువగా 37.2 శాతం ఓట్లు సాధించింది. ఇక మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీ 47.3 శాతం, ఆప్ 45.3 శాతం, కాంగ్రెస్ 1.3 శాతం ఓట్లు దక్కించుకున్నాయి.



ముస్లింల అడ్డాలో ఆప్ జెండా

7 నియోజకవర్గాల్లో 6 చోట్ల విజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ సీనియర్ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ తదితరులు ఓటమి చవిచూసినా... ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఆ పార్టీ పట్టు నిలబెట్టుకుంది. కాంగ్రెస్ ప్రత్యర్థిగా బరిలో ఉండటంతో ఇతర ప్రాంతాల్లో ఓట్ల చీలిక కమలం పార్టీకి లాభించినా... ముస్లింల ప్రాబల్యం ఉన్న చోట్ల మాత్రం ఆ ప్రభావం పెద్దగా కనిపించలేదు. ముస్లింలు గణనీయ సంఖ్యలో ఉన్న 7 నియోజకవర్గాల్లో 6 చోట్ల ఆప్ అభ్యర్థులు విజయం సాధించారు. ఢిల్లీలో ఎంఐఎం పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ చెరో స్థానం నెగ్గాయి.



ఇక మోదీ పట్టులో ఢిల్లీ

21కి పెరిగిన ఎన్డీయే పాలిత రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి రావడంతో దేశంలో ఎన్డీయే పాలిత రాష్ట్రాల సంఖ్య 21కి పెరిగింది. దీంతో ఢిల్లీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వస్తుందని, ప్రధానమంత్రి కార్యాలయం ఢిల్లీ అభివృద్ధి, పరిపాలనపై కీలక నిర్ణయాలు తీసుకుంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఢిల్లీ ప్రభుత్వం గతంలో మాదిరిగా ప్రతిదానికీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల యంత్రాంగం కూడా కేంద్రం అధీనంలో ఉండడంవల్ల ఢిల్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు అవకాశాలు ఉండవు.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల నిర్మాణం, యమునా నది, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంపై కేంద్రం దృష్టి కేంద్రీకరిస్తోంది. ఇప్పటికే సెంట్రల్ విస్టా, భారతీయ మండపం, సొరంగ మార్గాలు, మెట్రో విస్తరణపై వేగంగా చర్యలు తీసుకున్న మోదీ సర్కారు ఢిల్లీ మొత్తం అభివృద్ధికి నడుంకట్టవచ్చు. దాంతో ఢిల్లీ ఒక అధునాతన అంతర్జాతీయ రాజధానిగా మారే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంమీద ఢిల్లీ మోదీ అధీనంలోకి వస్తుందని, తనకు అనుగుణంగా నడుచుకునే ముఖ్యమంత్రిని నియమించి పరిపాలనను అదుపులోకి తెచ్చుకుంటారని ఆ వర్గాలు అంటున్నాయి.

ఉప ఎన్నికలు

యూపీలో బీజేపీ, తమిళనాడులో డీఎంకే విజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి8: ఉత్తరప్రదేశ్‌లోని మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి చంద్రభాను పాశ్వాన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అజిత్ ప్రసాదను 61 వేల ఓట్ల తేడాతో ఓడించారు. అజిత్ ప్రసాద ఫైజాబాద్ ఎంపీ అవధేశ్ ప్రసాద్ తనయుడు. లోక్‌సభ ఎన్నికల సమయంలో అవధేశ్ ప్రసాద్ మిల్కిపూర్ నుంచి రాజీనామా చేసి ఫైజాబాద్ నుంచి సమాజ్‌వాదీ తరఫున పోటీ చేసి బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించారు. అయోధ్య రామ మందిరం ఫైజాబాద్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఫైజాబాద్‌లో బీజేపీ ఓడిపోవడం అప్పట్లో కలకలం రేపింది. తాజా ఉప ఎన్నికలో ఎస్పీ అభ్యర్థిని ఓడించడం ద్వారా బీజేపీ ప్రతీకారం తీర్చుకున్నట్లైంది. మరోవైపు తమిళనాడులోని ఈరోడ్ ఈస్ట్ ఉప ఎన్నికలో అధికార డీఎంకే విజయం సాధించింది. డీఎంకేకు చెందిన వీసీ చందిరకుమార్ ఎన్‌టీకే పార్టీకి చెందిన ఎంకే సీతాలక్ష్మిపై 91 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు.

అహరహం శ్రమించి.. విజయాన్ని ముద్దాడి!

26 ఏళ్ల తర్వాత..ఢిల్లీలో కమల వికాసం.. ఫలించిన మోదీ, షా వ్యూహాలు

- ఆప్ ప్రజా వ్యతిరేకతను ఒడిసి పట్టుకోవడంలో విజయవంతం
- రంగంలోకి 300 మంది ఎంపీలు
- బీజేపీ గెలుపులో 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' కీలకం
- ఉద్యోగులను ఆకట్టుకున్న.. 8వ పే-కమిషన్, ఐటీ మినహాయింపు



దాదాపు 27 సంవత్సరాల నిరీక్షణ..! కొత్త మిలీనియం వచ్చినా.. కొత్త శతాబ్దిలోకి అడుగు పెట్టినా.. దేశ రాజధాని ఢిల్లీలో అధికారానికి ఆమడ దూరంలో ఉన్న కమలం ఇప్పుడు వికసించడం వెనక భారీ కసరత్తే జరిగింది..! అవిశ్రాంత నిశ్శబ్ద ప్రచారం మొదలు.. కార్యకర్తలు.. నాయకులు, ఎంపీలు, కేంద్ర మంత్రులు, అగ్రనేతలు, మోదీ-షా వరకు అంతా కలిసి అహరహం శ్రమించడంతో బీజేపీ విజయాన్ని ముద్దాడింది.


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఇన్నాళ్లూ ప్రతిపక్షానికి పరిమితమైన కమలం ఇప్పుడు అధికారాన్ని ఏర్పాటు చేస్తోంది. కేంద్రంలో వరుస విజయాలను నమోదు చేస్తున్నా.. ఢిల్లీలోని లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకున్నా.. విధానసభ దక్కకపోవడానికి కారణాలు.. పార్టీకి ఉన్న బలాలు, బలహీనతలు, అవకాశాలు, ప్రమాదాలు.. ఇలా అన్నింటినీ బేరీజు వేసుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగడమే ఆ పార్టీ ఘన విజయానికి ప్రధాన కారణం..! ఈ విజయం కోసం బీజేపీ ఏడాదిన్నరగా కసరత్తు చేసినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మధ్యతరగతి మందహాసం!

ఢిల్లీ జనాభాలో 90.2% మంది ప్రభుత్వ, ప్రైవేటు, అసంఘటిత రంగాల్లో ఉపాధి పొందుతున్నట్లు 2018 నాటి ఎన్‌ఎస్ఎస్‌వో గణాంకాలు చెబుతున్నాయి. ఇవే గణాంకాల ప్రకారం 33% మంది చెప్పుకోదగ్గ స్థాయిలో వేతనాలు పొందుతున్నారు. మొత్తం జనాభాలో 50-60% మధ్యతరగతి జనాభా ఉంది. కేంద్రం రూ.12.75 లక్షల వార్షికాదాయం వరకు ఉన్నవారిని ఆదాయపన్ను(ఐటీ) నుంచి మినహాయించడం ఈ వర్గాలకు భారీ ఊరటనిచ్చింది. ఈ నిర్ణయం బీజేపీవైపు వేతన జీవులు, మధ్యతరగతి కుటుంబాలు మొగ్గినట్లు తెలుస్తోంది. ఇక అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు, పేదల కోసం బీజేపీ ప్రకటించిన ఉచితాలు కలిసివచ్చినట్లు స్పష్టమవుతోంది. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, పేదల కుటుంబాలకు రూ.500కే గ్యాస్‌బండ, హోలీ, దీపావళి పండుగలకు ఉచిత గ్యాస్ సిలిండర్, మాతృ సురక్ష వందన కింద గర్భిణులకు రూ.21 వేలతోపాటు.. 6 పోషకాహార కిట్లు అందిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించడం ఈ వర్గాలను ఆకట్టుకుంది. ఆప్ అమలు చేసిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా, ఉచిత విద్యుత్తును కొనసాగిస్తామని బీజేపీ భరోసా ఇచ్చింది. వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా, నెలవారీ పింఛన్‌ను రూ.2,500 నుంచి రూ.3,000కు పెంచుతామని ప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలందరికీ కేజీ నుంచి పీజీ వరకూ ఉచితంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని వాగ్దానం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తామని పేర్కొంది. ఈ హామీలతో.. సామాన్య ప్రజలు మొదలు.. ఎగువ మధ్య తరగతి ఓటర్ల దాకా బీజేపీ వైపు ఆకర్షితులైనట్లు తాజా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

సుస్థిర ఓటు బ్యాంకు

ముందు నుంచి బీజేపీకి ఢిల్లీలో సుస్థిర ఓటు బ్యాంకు ఉంది. అధికారంలోకి రాకపోయినా 2008లో బీజేపీ 36.34% ఓట్లతో రెండోస్థానంలో నిలిచింది. 2013లో 33% ఓట్లు, 2015లో 3 సీట్లే వచ్చినా.. 32.3%, 2020లో 8 సీట్లే వచ్చినా.. 38.51% ఓట్లు బీజేపీకి వచ్చాయి. తాజా ఎన్నికల్లో 45.56% ఓట్లను సాధించింది. గడిచిన 27 ఏళ్లుగా బీజేపీకి సుస్థిర ఓటుబ్యాంకు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.



ఢిల్లీ అభివృద్ధికి నాది హామీ

ఇది చరిత్రాత్మక విజయం .. ఆప్ నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది

- ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డును నిరూపించుకున్నారని ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయం అభివృద్ధి, దార్శనికత, విశ్వాసానికి (వికాస్, విజన్, విశ్వాస్) దక్కిన విజయమని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ అని ప్రధాని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 'ఇది సాధారణ విజయం కాదు. చరిత్రాత్మక విజయం. ఆప్ నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది. దశాబ్దం పాటు తమను అహంకారంతో పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ రాజకీయాల నుంచి ప్రజలు తరిమికొట్టారు. వారు పాలనను మాత్రమే కోరుకుంటున్నారు, నాటకాలు ఆడటాన్ని కాదు' అని ఆప్‌పై మోదీ మండిపడ్డారు. ఢిల్లీ ప్రజలు తమపై చూపించిన ప్రేమకు అనేక రెట్లు అభివృద్ధి రూపంలో తిరిగి అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ఢిల్లీని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తామని పునరుద్ఘాటించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారుకు పట్టం కట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మోదీ ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పైనా ప్రధాని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఢిల్లీలో జరిగిన ఆరు ఎన్నికల్లో (లోక్‌సభ, అసెంబ్లీ) దేశంలోనే అతి పురాతనమైన పార్టీ ఖాతా తెరవలేకపోయింది. సున్నా సీట్లతో డబుల్ హ్యాట్రిక్ సాధించింది. ఈ ఓటమికి గుర్తుగా వారు తమకు తామే బంగారు పతకం ఇచ్చుకుంటున్నారు.' అని మోదీ ఎద్దేవా చేశారు.



'దయనీయ స్థితిలో ఉన్న బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు వచ్చింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తన ట్రాక్ రికార్డును నిరూపించుకున్నారు. ఎన్డీయే అంటే అభివృద్ధి. సుపరిపాలనకు గ్యారంటీ. పేదలకే కాకుండా మధ్యతరగతి వారికీ ప్రయోజనం చేకూరుస్తుంది' అని ప్రధాని పేర్కొన్నారు.





బీచ్ రోడ్డులోని విజయసాయిరెడ్డి కుమార్తె స్థలంలో సర్వే చేస్తున్న అధికారులు

విశాఖ బీచ్‌రోడ్డులో అక్రమ నిర్మాణాలపై సర్వే

- విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాల పరిశీలన
- హైకోర్టు ఆదేశాలతో కదిలిన అధికారుల బృందం

విశాఖపట్నం/భీమునిపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): విశాఖ నుంచి భీమిలి వరకూ సముద్ర తీరాన్ని ఆనుకొని కోస్తా నియంత్రణ మండలి(సీఆర్‌జెడ్) పరిధిలోని అక్రమ నిర్మాణాల లెక్కలు వారంలో తేల్చాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎట్టకేలకు అధికారగణంలో కదలిక వచ్చింది. భీమిలి బీచ్‌లో వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అక్రమ నిర్మాణం చేపడుతున్నారంటూ జనసేన నాయకుడు పీతల మూర్తియాదవ్ ఇటీవల హైకోర్టులో కేసు వేశారు. అనధికార నిర్మాణాలు కూల్చాలని, ఎంత మేరకు ఆక్రమించారో వివరాలు సమర్పించాలని కోర్టు ఆదేశించినా సర్వే బాధ్యత తమది కాదంటే..తమది కాదంటూ పలు శాఖల అధికారులు తప్పించుకుంటూ వివరాలు సమర్పించకుండా జాప్యం చేస్తున్నారు. దీనిపై ఈ నెల 5వ తేదీన న్యాయస్థానం గట్టిగా హెచ్చరించింది. అన్ని శాఖల్లో బాగా పనిచేసే అధికారులతో బృందాన్ని నియమించి వారితో సర్వే చేయించి వారం రోజుల్లో వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దాంతో భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ డీసీపీ హరిదాస్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సైంటిస్ట్ జవహర్, భీమిలి జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, తహసీల్దార్ పైలా రామారావు తదితర అధికారుల బృందం శనివారం భీమిలి తీరంలో సర్వే నిర్వహించింది. నేహారెడ్డి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతంలో తొలుత సర్వే చేశారు. ఆ తరువాత ప్రభుత్వ సమీకృత వసతిగృహం నుంచి తిమ్మాపురం తీరం వరకూ సర్వే జరిపారు. ఎస్ఓఎస్ జంక్షన్‌లో ఉన్న బి-జాగ్, కొబ్బరితోట పార్క్ పక్కనున్న తీరం రిసార్ట్, ఎర్రమట్టి దిబ్బల దగ్గరున్న మార్లిన్ కే, తొట్లకొండ రోడ్డులోని శాంక్టమ్ రిసార్టులు, రెస్టోబార్‌లు, తిమ్మాపురం జంక్షన్‌లోని విరాగో రెస్టారెంట్, రామానాయుడు స్టూడియో రోడ్డులోని సాల్ట్ వాటర్ రెస్టారెంట్ తీరం వరకూ ఈ సర్వే కొనసాగింది. సీఆర్‌జెడ్ ఉల్లంఘనలు, అనుమతులు లేకుండా చేపట్టిన అనధికారిక నిర్మాణాల వివరాలు నమోదు చేశారు. ఎఫ్ఎంబీ రికార్డుల్లోని వివరాలను రెవెన్యూ, జీవీఎంసీలో రికార్డులతో పోల్చి చూశారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ చెప్పారు.

పోలవరం, ఎత్తిపోతలను పరిశీలించిన గోదావరి రివర్ బోర్డు

పోలవరం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టును, పరిసర ప్రాంతాల మేజర్ ఎత్తిపోతల పథకాలను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు బృందం శనివారం పరిశీలించింది. బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్ నేతృత్వంలో మెంబర్ సెక్రటరీ ఇరిగేషన్ బృందం హైదరాబాద్ నుంచి రాజమహేంద్రం విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకుంది. ఇరిగేషన్ ఈఈ ప్రేమ్‌చంద్, డీఈఈ సత్యదేవ, ఏఈఈ భద్రరావు వారికి స్వాగతం పలికారు. రోడ్డు మార్గాన తూర్పుగోదావరి జిల్లా తాడిపూడి వద్ద ఉన్న చింతలపూడి మేజర్ ఎత్తిపోతల పథకం, తాడిపూడి మేజర్ ఎత్తిపోతల పథకం, పట్టిసీమ మేజర్ ఎత్తిపోతల పథకాలను బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్, ఇతర అధికారులు పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టులో గైడ్ బండ్, డయాఫ్రంవాల్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ బృందం ఆదివారం పోలవరం ప్రాజెక్టులో పవర్ హౌస్, జంట గుహలు, ఇతర ప్రాంతాలను పరిశీలిస్తుందని డీఈఈ తెలిపారు.

ప్రజల ఫిర్యాదుతో పార చేతబట్టి..!

- కాలువలు శుభ్రం చేసిన ఆదోని ఎమ్మెల్యే



ఆదోనిలో పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఆదోనిలో బీజేపీ ఎమ్మెల్యే స్వయంగా పార చేతబట్టి మురుగు కాలువలను శుభ్రం చేసి అందరినీ ఆకర్షించారు. ఆదోని మండలం దిబ్బనకల్లు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పార చేతపట్టి ఇలా కాసేపు పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో చాలా రోజులుగా మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదని, దుర్వాసన వస్తోందని, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఒక్కసారిగా పారిశుధ్య కార్మికుడి అవతారమెత్తారు. పార చేతబట్టి మురుగు కాలువల్లో నిండిపోయిన పూడిక తీశారు. ఎమ్మెల్యేనే పూడిక తీయడంతో స్థానికులు కూడా చేయి కలిపి కాలువలను శుభ్రం చేశారు. గ్రామంలో పనిచేసే కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని పంచాయతీ కార్మికులు తెలపడంతో ఆయన స్పందించారు. తనకు ప్రభుత్వమిచ్చే వేతనంలోంచి మీకు చెల్లిస్తా అని భరోసా ఇచ్చారు. ఇకపై పారిశుధ్య పనులు నిలుపుదల చేయకుండా మురుగు కాలువలను శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేశారు.



గుణదల మేరీమాతను దర్శించుకున్న షర్మిల

గుణదల, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుణదల మేరీమాత ఆలయాన్ని పీసీసీ చీఫ్ షర్మిల శనివారం సందర్శించారు. ఇక్కడ ఆదివారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మేరీమాత పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన షర్మిల.. కొవ్వొత్తులు వెలిగించి, మరియమాతను దర్శించుకున్నారు. షర్మిలకు ఆలయ రెక్టర్ యేలేటి విలియం జయరాజు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ చారిత్రక పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలకు తరలి వచ్చే భక్తులకు మరియమాత ఆశీస్సులు మెండుగా అందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న పీసీసీ చీఫ్ షర్మిల →



నాపైనే కంప్లైంట్ చేస్తారా?!

ఒక్క మీటరు కూడా కొనను.. పోండి!

- నేతన్నలపై మండిపడ్డ అధికారి..
- పొరుగు రాష్ట్రంలో కొనుగోళ్ల గుట్టు రట్టు
- అక్రమాలు మెడకు చుట్టుకోవడంతో ఆగ్రహం

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): 'నాపైనే సీఎస్‌కు కంప్లైంట్ చేస్తారా.. మీ సొసైటీల నుంచి ఒక్క మీటరు కూడా ప్రొక్యూర్ చెయ్యను.. పోండి ఇక్కడి నుంచి..' అంటూ చేనేత సొసైటీల ప్రతినిధులపై మండిపడ్డ అధికారి తీరు నేతన్నల్లో ఆవేదన నింపింది. రెక్కాడితేగానీ డొక్కాడని చేనేత కార్మికులు.. అప్పు చేసి ముడిసరుకు తెచ్చుకుని వస్త్రం నేసి సొసైటీలకు ఇస్తే.. ప్రభుత్వ అవసరాలకు అధికారులు కొనుగోలు చేయడంలేదు. ప్రభుత్వ జీవోలను సైతం లెక్క చేయకుండా.. పొరుగు రాష్ట్రం తెలంగాణలోని మ్యాక్ సొసైటీల నుంచి కార్పెట్లు, వులెన్ బెడ్ షీట్లు, టవళ్ల కొనుగోలుకు ఏపీ అధికారులు ఆర్డరిచ్చారు. ఏకంగా 11 కోట్ల రూపాయల సరుకు కోసం 50 శాతం అడ్వాన్సు ముందుగా చెల్లించారు. మన రాష్ట్రంలోని ఉభయ గోదావరి, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో ఇదే తరహా వస్త్రం అందుబాటులో ఉన్నప్పటికీ ఇక్కడ ఆర్డర్ ఇవ్వలేదు. ఎంత బతిమాలినా అధికారులు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వక పోవడంతో నేతన్నలు రాష్ట్ర ప్రభుత్వం(సీఎస్)తోపాటు విజిలెన్స్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు లిఖితపూర్వకంగా సమస్యను విన్నవించుకున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ ఆరా తీయడంతో తెలంగాణలో టెస్కో నుంచి చున్నీలు మాత్రమే కొనుగోలు చేసిన మన జౌళిశాఖ అధికారులు, అక్కడి మ్యాక్ సొసైటీల నుంచి నిబంధనలకు విరుద్ధంగా కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్ల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చినట్లు తేలింది. లోతుగా కూపీ లాగడంతో వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని మ్యాక్ సొసైటీలకు కోట్లాది రూపాయల వస్త్రాలు సరఫరా చేసే సామర్థ్యం లేదని, లక్షలాది దుప్పట్లు, కార్పెట్లు, టవళ్ల తయారీ కోసం నూలు ఎక్కడ కొనుగోలు చేశారో కూడా చెప్పలేక పోయినట్లు తేలింది. మన రాష్ట్రంలోని అధికారులు కమీషన్ల కోసమే రిటైర్డ్ అయిన ఇద్దరు ఆప్కో మాజీ ఉద్యోగులను దళారీలుగా ఏర్పాటు చేసుకుని ఇక్కడి టెక్నికల్ అధికారి ఎలాంటి కాస్టింగ్ షీట్(ముడిసరుకు, కూలీ ఇతర వివరాలు) చూడకుండా అంతా మేనేజ్ చేసినట్లు ఆధారాలు లభించాయి. దీంతో బాధ్యులైన అధికారుల మెడకు ప్రభుత్వం ఉచ్చు బిగించబోతోంది. ఈ విషయం తెలిసిన చేనేత జౌళిశాఖ అధికారులు తమపై ఫిర్యాదు చేసిన నేతన్నలపై ఆగ్రహంతో పాటు ద్వేషం పెంచుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏరి కోరి తెచ్చుకున్న ఒక అధికారి వద్దకు తాజాగా చేనేత సొసైటీల ప్రతినిధులు వెళ్లి తమ వస్త్రం కొనుగోల చేయాలని వేడుకున్నారు. వెంటనే వారిపై రంకెలేసిన అధికారి 'నా పైనే ఫిర్యాదు చేస్తారా? మీ సొసైటీల నుంచి ఒక్క మీటర్ కూడా కొనే ప్రసక్తే లేదంటూ మండిపడ్డారు. తాము గోడు వెళ్లబోసుకున్నాం తప్ప ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని వివరించినా.. 'మీరు సంతకాలు పెట్టి సీఎస్‌కు లేఖ ఇచ్చారుగా.. నాకు కూడా ప్రభుత్వంలో పెద్దల సపోర్ట్ ఉంది.. ఏమవుతుంది మీరు కంప్లెయింట్ ఇస్తే..' అంటూ బెదిరించడంతో దిక్కుతోచని నేతన్నలు ఉసూరుమంటూ వెళ్లిపోయారు. ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి గోడు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. చేనేత వర్గాలకు అండగా ఉండే టీడీపీ ప్రభుత్వంలోనూ తమకు న్యాయం జరగకపోతే.. ఆత్మహత్యలే శరణ్యమంటూ కన్నీరు పెట్టుకొంటున్నారు.

ప్రవేశ పరీక్షలకు కన్వీనర్ల నియామకం

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు ఉన్నత విద్యామండలి కన్వీనర్లను నియమించింది. పలు యూనివర్సిటీల్లోని ప్రొఫెసర్లను కన్వీనర్లుగా నియమించి సెట్ల బాధ్యతలను ఆయా వర్సిటీలకు అప్పగించింది. ఈఏపీసెట్- జేఎన్‌టీయూ కాకినాడ, లాసెట్- పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఈసెట్- జేఎన్‌టీయూ అనంతపురం, పీజీఈసెట్, ఐసెట్- ఆంధ్రా యూనివర్సిటీ, పీఈసెట్-నాగార్జున యూనివర్సిటీ, ఎడ్‌సెట్- నాగార్జున యూనివర్సిటీ, పీజీసెట్ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలకు అప్పగించింది. త్వరలో ఈఏపీసెట్ తేదీలు ఖరారు చేయనుంది.

ఎన్టీఆర్ ట్రస్టుకు
ఏటా నెల జీతమిస్తా

- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఎంపీగా తనకు వచ్చే ఒక నెల జీతాన్ని ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల సహాయార్థం అందజేస్తానని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఎన్టీఆర్ ట్రస్టు సీఈవో కె.రాజేంద్రకుమార్, సీఎఫ్‌వో గోపీని కలిసి ఈమేరకు హామీ ఇచ్చారు. తలసీమియా బాధితులకు సాయం కోసం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 15న జరిగే సంగీత కార్యక్రమానికి తన గౌరవ వేతనం నుంచి కుటుంబ సభ్యులందరికీ టికెట్లు కొని హాజరవుతానని తెలిపారు.



టేకులగూడలో ఏర్పాటు చేసిన గురుకులంలో మొదలైన తరగతులు

హిడ్మా ఇలాకాలో సీఆర్‌పీఎఫ్ గురుకులం

చింతూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల ప్రభావంతో విద్యకు దూరమైన అడవి బిడ్డలు ఇక బడి బాట పట్టనున్నారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు, తలపై కోటి రూపాయల రివార్డు కలిగి ఉన్న మడవి హిడ్మా కంచుకోటలో పాఠశాల ప్రారంభించారు. హిడ్మా స్వగ్రామం సుక్మా జిల్లా పువర్తికి అతి సమీప గ్రామమైన టేకులగూడలో సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో శనివారం గురుకులం ప్రారంభించారు. త్వరలోనే పువర్తిలో కూడా గురుకులం ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పాఠాలు బోధించనున్నారు. 2019లో టేకులగూడలో 29 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను మావోయిస్టులు మందుపాతర పేల్చి ఆపై కాల్పులు జరిపి చంపారు. అప్పటి నుంచి పువర్తి, టేకులగూడ ప్రాంతాలకు జవాన్లు అడుగు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. అయితే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెలనార్ (మా మంచి గ్రామం) అంటూ ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు మొదలు పెట్టారు. ఈ క్రమంలో పువర్తిలో గత ఏడాది ఫిబ్రవరి 18న సీఆర్‌పీఎఫ్ బలగాలు క్యాంపు ఏర్పాటు చేసి జాతీయజెండా ఎగురవేసి రికార్డు సృష్టించాయి.



ఢిల్లీలో శనివారం జరిగిన పీఎం-ఏజీఏవై సమన్వయ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

పీఎంఏజీవై నిధులను పెంచండి

- సంక్షేమ వసతి గృహాలకు నిధులు విడుదల చేయాలి: డోలా
- ఢిల్లీలో పీఎంఏజేఏవై పథకంపై సమన్వయ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): 'పీఎం ఆదర్శ గ్రామ్ యోజన(పీఎంఏజీవై) కింద కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.20 లక్షలను రూ.50 లక్షలకు పెంచాలి. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన శాఖా సంబంధమైన నిధులు విడుదల చేయాలి' అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన(పీఎం-ఏజీఏవై)కు సంబంధించిన సమన్వయ సమావేశం ఢిల్లీలో శనివారం జరిగింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి డోలా హాజరయ్యారు. సమావేశంలో మంత్రి డోలా మాట్లాడుతూ... 'సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం షెడ్యూల్ వర్గాల ప్రజలకు సంక్షేమం అందించే దిశగా ముందుకు వెళ్తుంది. ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన నిధులు విడుదల చేయాలి' అని కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. మంత్రులు వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలేతో మంత్రి డోలా సమావేశమై నిధుల విడుదలపై చర్చించారు.

20 కోట్ల డీల్‌పై 30 నిమిషాలే విచారణ!

- డాక్టర్ చైతన్య రెడ్డిని అలా పిలిచి.. ఇలా పంపించేశారు
- దస్తగిరిని బెదిరించిన ఘటనపై రెండోరోజు విచారణ తీరు
- జైలర్ ప్రకాశ్‌నూ విచారించిన రాహుల్ శ్రీరామ

కడప, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ మారిన డ్రైవర్ దస్తగిరిని జైలులో బెదిరించిన ఘటనపై వివేకా హత్యకేసు 5వ నిందితుడు దేవిరెడ్డి శివశంకరరెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి విచారణ 30 నిమిషాల్లో ముగియడం చర్చనీయాంశమైంది. 'వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారి మా రాజకీయ జీవితాన్ని నాశనం చేశావు. నీ వల్ల మా నాన్న శివశంకర్ రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి జైలుకెళ్లారు. ఎంపీ అవినాశ్‌రెడ్డి ఇబ్బందిపడుతున్నారు. మర్యాదగా మా మాటలు వింటే బాగుపడతావు. మేం చెప్పినట్లు చేస్తే రూ.20 కోట్లు అడ్వాన్సు ఇస్తాం. మీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం. ఇప్పటికే వివేకా మాజీ పీఏ కృష్ణారెడ్డి సహకరిస్తున్నారు. నీవు అలాగే సహకరించు. లేదంటే నిన్ను నరికేస్తాం' అంటూ కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తనను బెదిరించారని దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ వ్యవహారంపై రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారి రాహుల్ శ్రీరామ కడప సెంట్రల్ జైలులో విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం దస్తగిరిని మూడు గంటల పాటు విచారించిన ఆయన శనివారం డాక్టర్ చైతన్యరెడ్డిని విచారణకు పిలిచారు. అయితే, ఉదయం 11.30 గంటలకు వచ్చిన చైతన్యరెడ్డి కేవలం 30 నిమిషాల్లోనే బయటకు వెళ్లిపోయారు. ఇది తీవ్ర విమర్శలకు దారితీసింది. 20 కోట్ల డీల్‌ను విచారణాధికారులు 30 నిమిషాల్లోనే ముగించారంటూ చర్చ నడుస్తోంది. మరోసారి విచారణకు రమ్మన్నారా? లేక విచారణ పూర్తి చేసి పంపించారా? అన్నది తెలియాల్సి ఉంది. మధ్యాహ్న భోజనం అనంతరం జైలర్ ప్రకాశ్‌ను రాహుల్ శ్రీరామ విచారించారు. దాదాపు మూడేళ్ల పాటు కడప జైలు సూపరింటెండెంట్‌గా ప్రకాశ్ పనిచేశారు. గత ఏడాది ఆగస్టు వరకు ఆయన ఇక్కడే కొనసాగారు. దస్తగిరి ఫిర్యాదు మేరకు ఈ కేసులో ప్రకాశ్‌ను ఏ2గా పేర్కొన్నారు. విచారణాధికారి రాహుల్‌ను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా 'విచారణ ఇంకా పూర్తి కాలేదు. ఎన్నిరోజులు జరుగుతుందో తెలియదు. పూర్తయిన తర్వాత మీడియాకు చెబుతాం' అన్నారు.



ఏపీలో క్లినికల్ సైకాలజీ కోర్సులు

- మార్గదర్శకాలు సిద్ధం చేయాలి: సత్యకుమార్

అమరావతి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తొలిసారిగా క్లినికల్ సైకాలజీ కోర్సుల్ని ప్రారంభిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎక్స్ వేదికగా తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ, చికిత్స అందించడంలో క్లినికల్ సైకాలజిస్టులు కీలక పాత్ర వహిస్తారు. రిహెబిలిటేషన్‌లో కూడా ప్రధాన భూమిక వహిస్తారు. రాష్ట్రంలో ఈ రెండు కోర్సుల్ని వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాల్ని తయారు చేయాలని అధికారుల్ని ఆదేశించా' అని మంత్రి తెలిపారు.



లొద్ద గ్రామంలో గిరిజనుడితో మాట్లాడుతున్న కలెక్టర్

కారులో వెళ్లి.. బైక్ ఎక్కి.. కొండపైకి నడిచి!

- 'మన్యం'లో పర్యటించిన కలెక్టర్

నాలుగు కిలోమీటర్లు కారులో వెళ్లి.. బైక్‌పై ఒక కిలోమీటరు ప్రయాణించి.. మూడు కిలోమీటర్లు నడిచి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శనివారం ఏజెన్సీలో పర్యటించారు. మక్కువ మండలం నంద గ్రామంలో సంతను పరిశీలించి, గిరిజనులతో మాట్లాడారు. వ్యాపారులు విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించారు. అక్కడికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిశిఖర గ్రామం లొద్ద చేరుకున్నారు. గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. వారి పంటలు, అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. గిరిజనుల జీవనశైలిని, జలపాతాలను చూశారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి.. గిరిజనులకు ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- పార్వతీపురం, ఆంధ్రజ్యోతి



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : N.Rahul Kumar, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.